RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :168 బుధవారం , అక్టోబర్ 08, 2025, పేజీలు -20 వెల :5/-



## బీహార్ ఎన్నికలు.. కాంగ్రెస్ కీలక భేటీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముహూర్తం ఖరారైన విషయం తెలిసిందే. నవంబర్ 6,11 తేదీల్లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈక్రమంలో ఆయా పార్టీలు గెలుపు గుర్రాలపై దృష్టి సారించాయి. వివిధ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై మల్లాగుల్లాలు పడుతున్నాయి. బహుముఖ పోటీ ఉన్న స్థానాల్లో ఆయా పార్టీలు.. అభ్యర్థుల సామర్థ్యంపై - మిగతా2లో

'కాళేశ్వరం' రిపోర్టు..

## హైకోర్టులో విచారణ వాయిదా



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాళేశ్వరం కమిషన్ నివేదికపై దాఖలైన పిటిషన్లపై నేడు హైకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దంటూ మాజీ సీఎం హరీశ్ రావు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఇటీవల ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. అయితే కౌంటర్ దాఖలుకు ప్రభుత్వం ఇవాళ 2 వారాల గడువు కోరింది. దీంతో తదుపరి విచారణను వచ్చే నెల 12కి కోర్టు వాయిదా వేసింది.

## కరూర్ తొక్కిసలాట.. అక్టోబర్ 10న సుప్రీంకోర్టులో విచారణ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కరూర్ తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తును నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణకు సుప్రీంకోర్టు అంగీకరించింది. అక్టోబర్ 10న విచారణ చేపడతామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం తెలిపింది. శుక్రవారం జాబితా చేయమని ధర్మాసనం ఆదేశించింది. ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు కోరుతూ - మిగతా2లో

## ప్రాణహిత – చెవెళ్ల ప్రాజెక్టుపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రాణహిత – చెవెళ్ల ప్రాజెక్టుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఉద్ఘాటించారు. తుమ్మడిహట్టి వద్ద రెండు ప్రత్యామ్నాయ మార్గాలపై పరిశీలిస్తున్నట్లు చెప్పుకొచ్చారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు 2027 నాటికి పూర్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నొక్కిచెప్పారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్లా బ్యారేజీల పునరుద్ధరణలో ఐఐటీని భాగస్వామ్యం చేస్తామని వెల్లడించారు. వర్షాకాలం అనంతరం రూపకల్పన చేసి ఒక సంవత్సరంలో వీటిని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అలాగే, కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ – విచారణ పురోగతిపై సమీక్షించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. సమ్మక్క – సారక్క ప్రాజెక్టు, దేవదుల ప్రాజెక్టులపై సమీక్షించారు. భూ సేకరణ పరిహారంగా రూ.33 కోట్లు విడుదల చేయాలని మంత్రి ఆదేశించారు. డిండి ప్రాజెక్టుపై మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. రిజర్వాయర్ల సామర్థ్య పెంపు కోసం కొత్త విధానం సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఐఎస్‌డబ్ల్యూఆర్డ్, సీడీఓ బలోపేతంపై ఈ సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.

## అత్యుత్తమ రీసెర్చ్ యూనివర్సిటీగా సమ్మక్క – సారక్క



ధర్మేంద్ర ప్రధాన్

**తెలంగాణపత్రికప్రతినిధి:** సాంస్కృతిక వారసత్వం, సంచార జాతుల ప్రజలు ఉండే ప్రాంతంలో సమ్మక్క – సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పడుతుందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యానించారు. అత్యుత్తమ రీసెర్చ్ యూనివర్సిటీగా సమ్మక్క – సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ నిలుస్తుందని ఉద్ఘాటించారు. సమ్మక్క – సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లోగోను ఆవిష్కరించారు. యూనివర్సిటీ ద్వారా చాలా విషయాలు వెలుగులోకి తేవచ్చని చెప్పుకొచ్చారు. తెలుగు, హిందీ, మరాఠీతో సహా లోకల్ ట్రైబల్ భాషను మెరుగు - మిగతా2లో




## హైదరాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భాగ్యనగరంలో పోలీసులు మంగళవారం తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో లింగంపల్లిలో భారీగా గంజాయి ని పట్టుకున్నారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 45 కేజీల గంజాయి పట్టుకున్నారు మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు. ట్రైన్‌లో విశాఖపట్నం నుంచి హైదరాబాద్ కి గంజాయిని తరలిస్తోంది ఓ ముఠా.పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు గంజాయిని పట్టుకున్నారు. సుమారు రూ. 24లక్షలు విలువ చేసే 45 కేజీల గంజాయి, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పంగి వెంకట్‌తో పాటు దివ్య రాణి, బుల్కి అనే ఇద్దరు మహిళలను అరెస్ట్ చేశారు పోలీసులు. నిందితులపై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్ కి లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై పార్టీ శ్రేణులతో (మంగళవారం) జూమ్ మీటింగ్ నిర్వహించారు.ఈ సమావేశంలో నవీన్ యాదవ్ వైపు సీఎం రేవంత్ రెడ్డి మొగ్గు చూపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు బొంతు రామ్మోహన్ . జూబ్లీహిల్స్ అభ్యర్థిని కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయిస్తుందని బొంతు రామ్మోహన్ తెలిపారు. - మిగతా2లో

## కొమరం భీం పోరాటం.. ఆత్మగౌరవం కోసమే





**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీం వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై ఆ మహనీయుడు విగ్రహానికి మంత్రి సీతక్క పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొమరం భీం వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని.. దానికి అనుగుణంగా ప్రత్యేక జీవో ఇచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆ మహానాయకుడి - మిగతా2లో

## ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం




కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గతంలో ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం అయ్యాయని.. ఇప్పుడు కూడా దుర్వినియోగం అవుతున్నాయని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడమే కాదని.. రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం నిలవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తమ బాధ్యత నుంచి ఎందుకు తప్పుకుంటుందని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఎంత పత్తి ఉత్పత్తి అయితే అంత కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు స్మార్ట్ ఫోన్స్ లేకుండానే నిధులు వెళ్తున్నాయా అని ప్రశ్నించారు గిరిరాజ్ సింగ్.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013 నుంచి 2014 వరకు రూ.12, 500 కోట్ల పత్తి కొనుగోళ్లు చేస్తే.. ప్రస్తుతం రూ.73,000 కోట్ల పత్తి కొనుగోళ్లు జరిగాయని వెల్లడించారు. రూ. 65 వేల కోట్ల పత్తి కొనుగోళ్లు కేవలం తెలంగాణ నుంచే జరిగాయని వెల్లడించారు. - మిగతా2లో

9న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో

## ఛలో బస్ భవన్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఆర్టీసీ చార్జీల పెంపునకు నిరసనగా ఈ నెల 9వ తేదీన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఛలో బస్ భవన్ కి పిలుపునిచ్చినట్లు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఛలో బస్ భవన్ ధర్నాలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో సహా.. బీఆర్ఎస్ నేతలు పాల్గొంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. నందినగర్ నుంచి కేటీఆర్.. మెహిదీపట్నం నుంచి హరీశ్‌రావు బస్సులో ప్రయాణం చేసి బస్ భవన్‌కి చేరుకుంటారని చెప్పుకొచ్చారు తలసాని శ్రీనివాస్ యాదవ్. పెంచిన - మిగతా2లో

## పార్టీ గుర్తింపుపై హైకోర్టును ఆశ్రయించిన తీన్మార్ మల్లన్న



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పార్టీ గుర్తింపు, గుర్తుపై హైకోర్టులో మల్లన్న పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించాలని పిటిషనర్ నవీన్ కోరారు. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ అభ్యర్థనను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.కాగా.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు, రాజ్యాధికారం లక్ష్యంగా ఇటీవల తెలంగాణ రాజ్యాధికార పార్టీని తీన్మార్ మల్లన్న స్థాపించిన విషయం తెలిసిందే. - మిగతా2లో



రైతులు అధైర్యపడొద్దు...

## మేము అండగా ఉంటాం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పత్తి రైతుల కు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి భరోసా కల్పించారు. అన్నదాతలు తక్కువ ధరకు పత్తిని బయట అమ్మవద్దని.. ఆలస్యమైన సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి పంటని అమ్మాలని సూచించారు. 12 శాతం కంటే తక్కువ తేమ ఉన్న కాటన్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పంటని అమ్మడానికి 122 పత్తి కొనుగోలు కేంద్రాలు ఉంటాయని.. ఎవరైనా రైతులను మోసం చేస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తరపున రైతులకు అండగా ఉంటామని మాటిచ్చారు. పత్తిని చివరి వరకు కేంద్ర ప్రభుత్వం - మిగతా2లో

## ప్రయాణికులకు శుభవార్త..

**దీపావళి, ఛట్ పూజ సందర్భంగా 12000 ప్రత్యేక రైళ్లు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దీపావళి, ఛట్ పూజ సీజన్ సమీపిస్తున్న వేళ దేశవ్యాప్తంగా ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. స్వస్థలాలకు చేరేందుకు, పండుగ సంబరాల్లో పాల్గొనేందుకు ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సంతోషకరమైన సమయంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ ప్రయాణీకులకు అద్భుతమైన శుభవార్త ప్రకటించింది. -2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం
GENERAL NEWS

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్

-మొదటి పేజీ తరువాయి: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తాను పనిచేస్తానని ప్రకటించారు బొంతు రామ్మోహన్.మరోవైపు.. జూమ్ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ సెక్రటరీలు, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై చేసిన సర్వే రిపోర్టులు , అభ్యర్థుల సామాజిక అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. అయితే, రెండు పేర్లతో ఏఐసీసీకి సిఫారసు చేయాలని నేతలు నిర్ణయం తీసుకున్నారు.

## పార్టీ గుర్తింపుపై హైకోర్టును ఆశ్రయించిన తీన్మార్ మల్లన్న

-మొదటి పేజీ తరువాయి: సెప్టెంబర్ 17న తాజ్ కృష్ణ హొటల్‌లో పార్టీని స్థాపించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో రూపొందించారు. జెండా మధ్యలో పిడికిలి బిగించిన చేయితో పాటు కార్మిక చక్రం, వరి కంకులు ఉన్నాయి. జెండాపై భాగంలో ఆత్మగౌరవం, అధికారం, వాటా నినాదాలను రాశారు. పిడికిలి కింది భాగంలో పార్టీ పేరును ముద్రించారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని న్యాయస్థానాన్ని మల్లన్న కోరడం.. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో... మల్లన్నకుఎన్నికల సంఘం ఎలాంటి గుర్తును కేటాయిస్తుందో చూడాలి మరి.

## బీహార్ ఎన్నికలు.. కాంగ్రెస్ కీలక భేటీ

-మొదటి పేజీ తరువాయి: అభ్యర్థుల సామర్థ్యంపై ఇప్పటికే రహస్యంగా సర్వేలు కూడా చేయించాయి. జాతీయ పార్టీలతో పాటు ప్రాంతీయ పార్టీలు కూడ ముందస్తు ప్రచారం చేపట్టిన విషయం తెలిసిందే. ప్రధాన మంత్రి మోడీ అనేక సార్లు బీహార్ రాష్ట్రంలో పర్యటించారు. ఓటర్ అధికార్ యాత్రతో కాంగ్రెస్, రాష్ట్రయ్ జనతా దళ్ పార్టీలు ఆ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాయి. అసెంబ్లీ ఎన్నికలకు ఢంకా మోగడంతో అభ్యర్థుల ఎంపికపై జాతీయ పార్టీలు దృష్టి సారించాయి. తాజాగా కాంగ్రెస్ పార్టీ మల్లిఖార్జున ఖర్గే అధ్యక్షతన పాట్నాలోని పార్టీ కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించింది. ఈ భేటీకి సోనియా గాంధీతో పాటు ఆ పార్టీ లోకల్ లీడర్ల, ఇతర ముఖ్యనాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారు. విదేశీ పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ ఈ సమావేశానికి వీడియా కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడనున్నారు.ఈ భేటీలో పొత్తు స్థానాలతో పాటు ఆయా స్థానాలకు పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రీయ జనతాదళ్ వంటి ఇతర వామపక్ష పార్టీలతో పొత్తు పెట్టుకుంది. ఈ కూటమి ఇతరులతో కూడిన నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌కు పోటీ ఇవ్వనుంది. అయితే ఇరు కూటములు కూడా భాగస్వాములతో ఎటువంటి సీట్ల భాగస్వామ్య ఒప్పందాన్ని ప్రకటించలేదు.

## కరూర్ తొక్కిసలాట..అక్టోబర్ 10న సుప్రీంకోర్టులో విచారణ

-మొదటి పేజీ తరువాయి: ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు కోరుతూ బీజేపీ నేత ఉమా ఆనందన్ దాఖలు చేశారు. కరూర్ జిల్లా వేలుసామిపురంలో టీవీకే అధ్యక్షుడు విజరు బహిరంగ ర్యాలీలో తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 40మంది మరణించారు. వారిలో చాలా మంది మహిళలు, చిన్నారులు ఉన్నారు. ఈ ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటపు చేయాలని మద్రాస్ హైకోర్టు ఆదేశించింది. సిబిఐ దర్యాప్తు కోరుతూ దాఖలైన ప్రత్యేక పిటిషన్‌ను ప్రధాన ధర్మాసనం తోసిపుచ్చింది. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (నార్త్‌జోన్) అస్రాగార్గ్‌ను సిట్‌కు నేతృత్వం వహించాలని పేర్కొంది. కోర్టుకు కాలానుగుణ నివేదికలను సమర్పించాలని ఆదేశించింది.

## జూబ్లీహిల్స్ బైపోల్: రాజకీయ పార్టీలతో సి.సుదర్శన్ రెడ్డి భేటీ

-మొదటి పేజీ తరువాయి: బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు దేశంలోని పలు స్థానాలకు బైపోల్ ఎలక్షన్స్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించిన విషయం తెలిసిందే. వచ్చే నెల నవంబర్ 11న జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నిక జరగనుంది. ఈక్రమంలో తాజాగా ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ పార్టీ, మజ్లిస్ సహా పలు పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. రానున్న ఉప ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన నూతన సంస్కరణలతో నిర్వహించనున్నట్లు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సంస్కరణలు బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో, అలాగే దేశవ్యాప్తంగా జరగనున్న 8 అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికల్లో అమల్లోకి వస్తాయని ఆయన తెలిపారు. అన్ని పార్టీలు సహకరించాలని, మార్గదర్శకాలను పాటించాలని సూచించారు.



## అత్యుత్తమ రీసెర్చ్ యూనివర్సిటీగా.. సమ్మక్క - సారక్క

-మొదటి పేజీ తరువాయి: పరచవచ్చని వెల్లడించారు.యూనివర్సిటీ లోగో వినూత్నంగా ఉందని తెలిపారు. యూనివర్సిటీ లోగోలో ట్రైబల్ భాషలు కోయ, బంజారా, గోండు భాషలు పొందుపరచడంపై అభినందించారు ధర్మేంద్ర ప్రధాన్. త్వరలో సమ్మక్క - సారక్క యూనివర్సిటీని సందర్శిస్తా, కొత్త క్యాంపస్‌కి శంకుస్థాపన చేస్తానని స్పష్టం చేశారు. సమ్మక్క -సారక్క ట్రైబల్ యూనివర్సిటీ విభజన చట్టంలో పొందుపరిచారని గుర్తుచేశారు. తాము విభజన చట్టం చేయకపోయినా యూనివర్సిటీ ఏర్పాటుకు కట్టుబడి సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని ఉద్ఘాటించారు. యూనివర్సిటీ ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని మాటిచ్చారు. ర. 800 కోట్లకు పైగా నిధులు కేటాయించామని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు.

## కొమరం భీం పోరాటం.. ఆత్మగౌరవం కోసమే: మంత్రి సీతక్క

-మొదటి పేజీ తరువాయి: రాష్ట్ర వ్యాప్తంగా ఆ మహానాయకుడి వర్థంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కొమరం భీం పోరాటం.. ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటమని చెప్పుకొచ్చారు. 'మా గుడాల్లో మా రాజ్యం కావాలని మా అడవుల మీద మాకు హక్కు ఉండాలని పోరాటం చేశారు' అని గుర్తు చేశారు. వారి పోరాటాల ఫలితంగానే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, తొలి ప్రధాని నెహ్రూ ఆదివాసి గిరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేక రక్షణలు కల్పించారని తెలిపారు. కొమరం భీం స్ఫూర్తితో గిరిజన మంత్రిత్వ శాఖ ఏర్పాటు అయ్యిందని వెల్లడించారు. రాజ్యాంగంలో ఈశాన్య రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి కల్పించారన్నారు. మైదాన ప్రాంత రాష్ట్రాల్లోని ఆదివాసీల పరిరక్షణ కోసం షెడ్యూల్ 5ను రాజ్యాంగంలో చేర్చారని చెప్పారు. ఐటీడీఏ ఏర్పాటులోనూ కొమరం భీం స్ఫూర్తి ఉందన్నారు. ఆదివాసీల అభివృద్ధితోనే కొమరం భీం ఆశయాలు నెరవేరుతాయని చెప్పుకొచ్చారు. గిరిజన ఆదివాసీల అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అన్నారు. గిరిజన ప్రాంతాల్లో రేవంత్ రెడ్డి ఆదివాసి గిరిజనులకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారన్నారు. సోనియా గాంధీ నాయకత్వంలో ఆదివాసి గిరిజనులకు పోడు హక్కులు కల్పించారని తెలిపారు. ఉద్యోగాల భర్తీలోనూ ఆదివాసి గిరిజనులకు ప్రత్యేక హక్కులు కల్పించామని పేర్కొన్నారు. ఏజెన్సీ ఏరియాలో ఆదివాసి గిరిజనులకు ఉద్యోగాలు కల్పించేందుకు జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. అందరికీ భూములు, ఇండ్లు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే కొమరం భీం ఆశయాలను సాధించిన వాళ్లమవుతామని సీతక్క అన్నారు. తెలంగాణ ఉద్యమ నినాదం కూడా నీళ్లు నిధులు నియామకాలన్నారు. అంతకుముందే జల్ జంగల్ జమీన్ పోరాటాలు చేశారని.. ఆ స్ఫూర్తితోనే తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం సాగిందని గుర్తుచేశారు. కొమరం భీం వర్థంతి అధికారికంగా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, ట్రైబల్ శాఖ మంత్రి లక్ష్మణ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. సమాజం కోసం పాటుపడిన వారి త్యాగాలను కొనియాడాలన్నారు. కేవలం సంబరాలు చేసుకుంటే సరిపోదని.. వారి త్యాగాలను గుర్తు చేసుకొని వారి స్ఫూర్తిని ముందుతరాలకు అందజేయాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం

-మొదటి పేజీ తరువాయి: రూ. 65 వేల కోట్ల పత్తి కొనుగోళ్లు కేవలం తెలంగాణ నుంచే జరిగాయని వెల్లడించారు. ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అన్నదాతల ఆదాయం రెట్టింపు చేసేందుకు చర్యలు చేపట్టామని ఉద్ఘాటించారు. 2014లో క్వింటా పత్తి ధర రూ.3,700లు ఉంటే.. ఇప్పుడు క్వింటా రూ.7,710ల ధర ఉందని నొక్కిచెప్పారు. మరో గ్రేడ్ రకం గతంలో క్వింటా రూ. 4 వేలు ఉంటే.. ప్రస్తుతం క్వింటా రూ. 8,110లుగా ఉందని వివరించారు. ఇవాళ(మంగళవారం) కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడారు గిరిరాజ్ సింగ్. క్వాలిటీ సీడ్స్ ఇవ్వాలి.. తెలంగాణలో 80 శాతం పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. తెలంగాణలో 20 లక్షల మంది పత్తి రైతులు ,18 లక్షల హెక్టార్లలో పత్తి పంట పండిస్తున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు సహకారం ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. పత్తి రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక అప్లికేషన్ ప్రారంభించిదని... రైతులు అందులో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో పత్తి కొనుగోళ్ల కోసం గతేడాది 110 సెంటర్లు ఉన్నాయని.. ఇప్పుడు122 సెంటర్లు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తనను కోరారని చెప్పుకొచ్చారు. గతంలో పత్తిని ఎంత సేకరించామో.. ఈ ఏడాది కూడా అలానే పత్తిని సేకరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు మద్దతుగా నిలవాలని సూచించారు. పత్తిలో తేమ శాతాన్ని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ స్థాయిలో ఓ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం క్వాలిటీ సీడ్స్ ఇవ్వాలని సూచించారు గిరిరాజ్ సింగ్.

## 9న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఛలో బస్ భవన్

-మొదటి పేజీ తరువాయి: పెంచిన బస్సు చార్జీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం అంటూనే.. వాళ్ల కుటుంబ సభ్యులపై భారం వేయడం అన్యాయమని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి కోల్పోయిన వారి సంఖ్యనే ఎక్కువని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఆరోపించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా చెప్పిందని గుర్తుచేశారు తలసాని శ్రీనివాస్ యాదవ్. గౌలిగూడ బస్ డిపోను రూ.400కోట్లకు ప్రైవేట్ వాళ్లకి ఇచ్చారని ఆరోపించారు. మియాపూర్, ఉప్పల్‌తో సహా.. వివిధ డిపోలను ప్రైవేటీకరణ చేయబోతున్నారని విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసి కార్మికులను ముంచాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చూస్తోందని ధ్వజమెత్తారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను స్వాగతిస్తున్నామని.. కానీ ఆర్టీసీ డ్రైవర్లతోనే ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాలు నడపడానికి ఆర్టీసీ ఉద్యోగులకు ట్రైనింగ్ ఇవ్వాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

## రైతులు అధైర్యపడొద్దు.. మేము అండగా ఉంటాం

-మొదటి పేజీ తరువాయి: కేంద్ర ప్రభుత్వం తరపున రైతులకు అండగా ఉంటామని మాటిచ్చారు. పత్తిని చివరి వరకు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు కిషన్‌రెడ్డి. పత్తిలో తేమ 12 శాతం మించొద్దు.. పత్తిలో తేమ 12 శాతం మించకుండా ఉండాలని సూచించారు. కాటన్ కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 122 సెంటర్లలో పత్తి కొనుగోలు జరుగుతోందని తెలిపారు. తేమశాతం కొలిచే మిషన్లు కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయని వెల్లడించారు. రైతులకు అండగా 122 సెంటర్లలోని కమిటీలు ఉండాలని ఆదేశించారు. ఇవాళ(మంగళవారం) కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి చర్చించారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌కి విజ్ఞాపనలు అందజేశారు కిషన్‌రెడ్డి. మౌలిక వసతులు పెంచాలి.. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర జోలి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ని తాను కలిశానని తెలిపారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలను వివరించానని పేర్కొన్నారు. తెలంగాణలో కేవలం పత్తి కొనుగోలు ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.65 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. తెలంగాణలో మౌలిక వసతులు పెంచాలని సూచించారు. కాటన్ ఉత్పత్తి కేంద్రాలు పెంచాలని దిశానిర్దేశం చేశారు. మహారాష్ట్ర కోలలో హై డెన్సిటీ ప్లాంటేషన్ చేస్తున్నారని, తెలంగాణలో ఎందుకు చేయడం లేదని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తనను అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. రైతుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. పత్తిలో తేమశాతం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు కిషన్‌రెడ్డి. ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.. రైతుల్లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన తీసుకురావాలని కోరారు. అందరూ ఒకేసారి పత్తిని జిన్నింగ్ మిల్స్‌కి తీసుకురావడంతో పంట కొనుగోలు చేయడంలో ఇబ్బంది ఏర్పడుతోందని వివరించారు. ఆన్‌లైన్‌లో ముందస్తుగానే పత్తిని ఏరోజు తీసుకువస్తారనేది రిజిస్టర్ చేసుకుంటే సమస్య ఉండదని చెప్పుకొచ్చారు. సీసీఐ నుంచి నేరుగా రైతుల ఖాతాకు డబ్బు వెళ్తుందని స్పష్టం చేశారు. ఇతర దేశాల్లో కాటన్ రేటు తక్కువగా ఉందని తెలిపారు. ఉపాధి హామీ నిధులని పత్తిలో తేమ తగ్గించేందుకు రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేయాలని సూచించారు. మహారాష్ట్ర అకోలాలో హై డెన్సిటీ ప్లాంటేషన్ ద్వారా ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు.

## ప్రయాణికులకు శుభవార్త.. దీపావళి, ఛట్ పూజ సందర్భంగా 12000 ప్రత్యేక రైళ్లు

-మొదటి పేజీ తరువాయి: పండుగ సీజన్‌లో సౌకర్యవంతమైన ప్రయాణం కోసం 12,000 ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించారు. ఈ రైళ్లు దేశంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణీకులు సులభంగా చేరుకునేలా చేస్తుంది. ఈ నిర్ణయం పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా చేస్తూ, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించనుంది. ఆన్‌లైన్లో టికెట్లు ఎలా బుక్ చేసుకోవాలి IRCTC వెబ్‌సైట్ ద్వారా సులభంగా టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు. ముందుగా IRCTC (Indian Railway Catering and Tourism Corporation) అధికారిక వెబ్‌సైట్‌ను (https://www.irctc.co.in/nget/redirect?pnrR2108873329&serviceRPRS_MEAL_BOOKING) ఓపెన్ చేయండి మీకు IRCTC ఖాతా ఉంటే, లాగిన్ చేయండి. ఖాతా లేకపోతే, మీరు సులభంగా ఒక కొత్త ఖాతాను సృష్టించుకోవచ్చు మీ గమ్యస్థానం, ప్రయాణ తేదీలు, తరగతి (శ్రేణి) మొదలైన వివరాలను అందించండి మీరు ఎంచుకున్న వివరాల ఆధారంగా, మీకు అందుబాటులో ఉన్న రైళ్ల జాబితా కనిపిస్తుంది. వాటిలో మీరు ప్రయాణించాల్సిన రైలు ఎంచుకోండి ఎంచుకున్న రైలులో మీరు ప్రయాణించనున్న వ్యక్తుల వివరాలను పూరించండి చివరగా, చెల్లింపును ఆన్‌లైన్‌లో జరిపి, టికెట్‌ను బుక్ చేసుకోండి. చెల్లింపు పూర్తయ్యాక, మీ టికెట్ ధృవీకరణ అవుతుంది ఆఫ్‌లైన్ బుకింగ్ మీకు ఆన్‌లైన్‌లో టికెట్ బుక్ చేయడం కష్టం అయితే మీ సమీప రైల్వే స్టేషన్ కౌంటర్‌ను సందర్శించి టికెట్‌ను ఆఫ్‌లైన్‌లో కూడా బుక్ చేసుకోవచ్చు. అడ్వాన్స్ టిక్కెట్లను ముందే తీసుకోవచ్చు. దీపావళి, ఛట్ పూజ పండుగలు సమీపిస్తున్నందున ముందుగానే టిక్కెట్లు బుక్ చేసుకుంటే ఇబ్బంది లేకుండా ప్రయాణించవచ్చు.

# వడ్డే ఓబన్న త్యాగాలు మరువలేనివి - దండుగుల స్వామి

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి ప్రగతి నగర్‌లో వడ్డే ఓబన్న వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి, ప్రగతి నగర్ వడ్డెర సంఘం అధ్యక్షులు దండుగుల స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా దండుగుల స్వామి మాట్లాడుతూ, "దేశ స్వాతంత్ర్య సమరంలో రేనాటి ప్రాంతం గర్వించదగిన వీరుడు వడ్డే ఓబన్న అని, ఆయన పాత్రను చరిత్ర తగిన స్థాయిలో గుర్తించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆయన త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తినివ్వాలి అని అన్నారు. "వడ్డే ఓబన్న రేనాటి ప్రాంతంలో జన్మించి, నొస్సం పాలెగాడు



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సాయుధ పోరాటంలో సైన్యాధ్యక్షుడిగా అద్భుతమైన ధైర్యం ప్రదర్శించారన్నారు. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో తవర్జీ వివాదాలు చెలరేగినప్పుడు, వడ్డెర్లు, బోయలు, చెంచులు వంటి సంచార జాతుల వీరులను సమన్వయం చేసి, కుంఫనీ సైన్యాన్ని ఎదుర్కొన్న మహా వీరుడు ఓబన్న," అని కొనియాడారు. "భయం అనే పదమే తెలియని వడ్డెర వీరుడు ఓబన్న తన నాయకుడు నరసింహారెడ్డిని, ఆయన కుటుంబాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. కానీ చరిత్రలో ఆయన వీరత్వాన్ని తక్కువ చేసి చూపడం సరికాదన్నారు. కనీసం ఇప్పటికైనా వడ్డే ఓబన్నకు ప్రభుత్వ స్థాయిలో తగినంత గుర్తింపు ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఓబన్న చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్లస్వామి, మధు, అశోక్, సత్యయ్య, రాముడు, రాజు, శివ, చంద్రయ్య, శ్రీనివాస్, రామక్రిష్ణ, శేఖర్, వడ్డెర సంఘ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో రూ.10 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

**రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 07 తెలంగాణ పత్రిక.**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 10 కోట్ల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రాజేంద్రనగర్ సర్కిల్-11 పరిధిలోని డివిజన్లలో సీసీ రోడ్ల పనుల మంజూరుకై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చార్మినార్ జోనల్ కమిషనర్ ను కలిసి లేఖ ద్వారా విజ్ఞప్తి చేయగా కమిషనర్ ఆమోదం తెలిపారు. మైలార్‌దేవపల్లి వార్డ్ 59 రాజేంద్రనగర్ వార్డు -61 డివిజన్లతో సహా పలు ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి పనుల కోసం జీహెచ్ఎంసీ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ జారీ చేసింది. సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, "నియోజకవర్గంలో ప్రజలు



ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో రోడ్ల దుస్థితి ఒకటని ముఖ్యంగా వర్షాకాలంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సీసీ రోడ్లు అత్యవసరమని. ప్రజల తరపున నేను చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని,10 కోట్ల విలువైన పనులకు త్వరితగతిన ఆమోదం తెలిపిన చార్మినార్ జోనల్ కమిషనర్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ నిధులతో రోడ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నానని తెలిపారు. ఈ అభివృద్ధి పనులు టెండర్ ప్రక్రియ ప్రారంభించి ప్రజల ఇబ్బందులను తీర్చాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ అధికారును ఆదేశించారు.

# కాలనీ సమస్యలు పరిష్కరించండి-రాహుల్ గౌడ్

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక అక్టోబర్ 7:-**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని 14వ వార్డులో నెలలుగా కొనసాగుతున్న పలు సమస్యలపై స్థానిక యువకుడు పొన్నం రాహుల్ గౌడ్ శనివారం మున్సిపల్ కమిషనర్‌ను కలసి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. వార్డులో వీధి దీపాలు పనిచేయకపోవడం వల్ల రాత్రివేళ స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అంతర్గత రోడ్లపై పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో ప్రజలు నడవలేని స్థితి ఏర్పడి అవస్థలుపడుతున్నారు. దాంతో పాటు కాలనీలో చెత్తను ఎత్తే సిబ్బంది లేకపోవడం వల్ల రోడ్లన్నీ చెత్తతో కప్పబడిపోయి దుర్గంధం వస్తోందని తెలిపారు. అన్ని ప్రార్థన స్థలాల



వద్ద సైతం పరిశుభ్రత లేకపోవడం కూడా దుర్వాసనకి కారణమవుతుందని దానివల్ల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురవడమే కాకుండా ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు ఓ ప్రైవేట్ వ్యక్తి ఏర్పాటు చేసుకున్న పశువుల తోళ్ళ గోదాం వల్ల వచ్చే దుర్వాసనను పీల్చుకోలేక కాలనీవాసులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారని రాహుల్ గౌడ్ తను అందజేసిన ఫిర్యాదు పత్రంలో పొందుపరిచారు. వెంటనే సంబంధిత అధికారులతో చర్యల చేపట్టి 14వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా చూడాలని కోరుతూ తమరిని ( మున్సిపల్ కమిషనర్) సంప్రదించాల్సి వచ్చిందని అందుకే ఫిర్యాదు పత్రాన్ని సైతం తీసుకువచ్చే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. స్పందించిన కమిషనర్ తగు చర్యలు తీసుకునేలా సహకరిస్తామని, సంబంధిత శాఖ అధికారులకు సమస్య పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేస్తామని సానుకూలంగా స్పందించారని అన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**-పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక అక్టోబర్ 7:-**

మంగళవారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రామాయణాన్ని రచించిన మహానుభావుడు వాల్మీకి మహర్షి అన్నారు. వాల్మీకి రచనల్లోని విలువలను, అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతి అద్భుతమైన మాటను ప్రతి ఒక్కరు అర్థం



చేసుకుని పాటిస్తే శాంతిని కోరుకునే ప్రయత్నంలో ఇదీ కూడా ఒక భాగమవుతుందన్నారు. అలాంటి రోజు వచ్చినప్పుడు వాల్మీకి రచించిన రామాయణానికి సరైన న్యాయం చేసిన వాళ్ళం అవుతామని అందుకు ప్రతి ఒక్కరు రచించిన రామాయణంలోని విలువైన అంశాలను పాటిస్తే ఆయన రచించిన గ్రంథానికి నిజమైన విలువ దక్కుతుందన్నారు. ఈ జయంతి వేడుకలలో ఆర్డీవో రత్నకళ్యాణి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్, డీఆర్డీవో విజయలక్ష్మి, మత్స్యశాఖ ఏడి రాజానర్సయ్య, పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ జెండాలను తొలగిస్తున్న కార్మికులు

**-గ్రామాలను తాకిన ఎన్నికల వేడి..**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక అక్టోబర్ 7:-**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల సమరం గ్రామాలను తాకింది అనడానికి నిదర్శనం తొలగిస్తున్న పలు పార్టీల జెండాలను చూస్తుంటే అర్థమయిపోతుంది. నేడు 42% బిసి రిజర్వేషన్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఎనిమిదవ తేదీన న్యాయ విచారణ జరిపి ముందుకు వెళ్లాలా వద్దా అని తెలిపే రోజు అది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అక్టోబర్ 30వ తేదీ లోపు స్థానిక ఎన్నికలు నిర్వహించాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పిన నేపథ్యంలో నోటిఫికేషన్




విడుదల చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఎంపీటీసీ జెడ్పిటిసి సర్పంచ్ గా బరిలో నిలవబోయే ఆశావాహులు గ్రామాలలో తమ ఉనికిని చాటుకునేందుకు వ్యూహరచన జరుపుతూనే ఉన్నారు. ఒకవైపు హైకోర్టు ఎనిమిదవ తేదీన విచారణ చేపట్టి ప్రభుత్వానికి అనుకూలంగా నిర్ణయం ప్రకటిస్తుందని కొంతమంది అంటుంటే మరి కొంతమంది ఎన్నికల నోటిఫికేషన్ మరోసారి జారీ అయ్యే అవకాశం ఉందంటూ కొట్టిపారేస్తున్నారు. ఏదేమైనాప్పటికీ గ్రామాల్లోనూ అధికారులకు పార్టీలకు సంబంధించిన జెండాలను తీసివేయాలని వచ్చిన ఆంక్షలు నేపథ్యంలో ఇప్పటికే ఎన్నికల నియమావళి ప్రకారం తొలగిస్తున్నందుకు ఆశావాహుల్లో రిజర్వేషన్లు మారే అవకాశం లేకపోవచ్చు అనే అంశం చర్చనీయాంశంగా మారుతోంది.

# డి.ఎస్.డి.ఓ ను సత్కరించిన ట్రస్మా చైర్మన్

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 7 తెలంగాణ పత్రిక:-**

నూతనంగా నిర్మల్ జిల్లా డి.ఎస్.డి.ఓ గా నియమితులైన దయానంద్ ని నిర్మల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా (బి.ఎ.ఎస్) స్కూల్స్ కు రావాల్సిన బకాయిలను విడుదల చేసేందుకు తమ వంతు ప్రయత్నం చేయాలని దాంతోపాటు జిల్లాలోని అన్ని పాఠశాలలకు తమ సహకారం ఉండాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలు సందర్భించి సలహాలు సూచనలు అందిస్తే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయ హైస్కూల్ కరెస్పాండంట్ నాగభూషణ్, రవి హైస్కూల్ ఇంచార్జ్ లెలీనా, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటు చోరీకి ఈసీ తీరుపై రాహుల్ గాంధీ నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 7**

ఈ రోజు ఓటు చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమం కాజిపేట్ చౌరస్తా డివిజన్ నిర్వాహకులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు కడియం కావ్య ఓటు చోరీ ఆపాలని కేంద్రానికి సంతకం చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు ఇంటింటికి తిరిగి సంతకాలని సేకరించాలని పిలుపునిచ్చా ఈ కార్యక్రమంలో టి పి సి సి శ్రీనివాసరావు పీసీసీ వత్తిని శ్రీనివాసరావు పులి అనిల్ వెంకటేశ్వర్లు రవి యాదవ్ రాజాలి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమం



**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 7 తెలంగాణ పత్రిక**

మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా అమీన్పూర్ పురపాలక కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. వాల్మీకి సాహిత్య, ఆధ్యాత్మిక సేవలను స్మరించుకుంటూ ఆయన చూపించిన ధర్మ మార్గంలో నడవాలని పాల్గొన్న అధికారులు అన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**ముధోల్:07అక్టోబర్(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రమైన ముధోల్ లో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వాల్మీకి సామాన్య వ్యక్తిగా జీవించి బోయవాణిగా జీవితం గడిపి సప్తఋషులు బోధనల ద్వారా మహర్షిగా మారి అద్భుతమైన రామాయ ణాన్ని రచించిన గొప్ప వ్యక్తి కొనియాడారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్డెంట్ అనిల్ కుమార్ జాదవ్ చేతుల మీదుగా రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్,మాజీ సర్పంచ్ బోయిడి అనిల్,వీడీసీ అధ్యక్షులు విట్టల్,నాయకులు తాటివార్ రమేష్,జంబుల సాయిప్రసాద్, నారాయణ, ముదిరాజ్ సంఘ నాయకులు కోరి పోతన్న, వరగంటి జీవన్,విష్ణు,భూమేష్, పండరి, సాయి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు

# వెంకట్రావు పేటలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు

**-ఆయన జీవితం భావితరాలకు ఆదర్శం**



**మల్లాపూర్ అక్టోబర్ 7 (తెలంగాణ పత్రిక)**

మల్లాపూర్ మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో వాల్మీకి మహర్షి యొక్క జయంతిని గ్రామంలోని వాల్మీకి మహర్షి గుడి వద్ద కుల సంఘ పెద్దలు మరియు సంఘ సభ్యులు అందరూ కలిసి ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా అన్నప్రసాదాలు వితరణ చేశారు. వాల్మీకి మహర్షి యొక్క ఆశయాలను వారి అడుగుజాడలో నడవాలని మానవాళికి రామాయణాన్ని రచించి ఇచ్చినటువంటి మహర్షి ఎంతో గొప్ప వాడని కొనియాడడం జరిగింది ఈ క కార్యక్రమంలో బోయ వాల్మీకి కుల సంఘాల పెద్దలు,మహిళలు , గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు మరియు గ్రామంలోని స్థానిక నాయకులు,పిల్లలు పాల్గొన్నారు.

# భారత చట్ట వ్యవస్థను కాపాడండి

-సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి(సీజేఐ) దాడిని ఖండిస్తూ



మల్లాపూర్ అక్టోబర్ 07 (తెలంగాణ పత్రిక)

విచారణ సమయంలో జరిగిన దాడి ఘటనపై మల్లాపూర్ మండల అంబేద్కర్ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని అణగారిన వర్గాలు, బలహీన వర్గాలు న్యాయం కోసం ఎదురుచూసే చివరి ఆశ్రయం సుప్రీంకోర్టే అని అన్నారు.అలాంటి పవిత్రమైన న్యాయస్థానంలోనే ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరగడం చాలా బాధాకరమని, ఇది కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదని, భారత చట్టవ్యవస్థలపై,రాజ్యాంగం పై జరిగిన దాడి అని అన్నారు. న్యాయమూర్తుల పట్ల గౌరవం చూపడం అంటే దేశ రాజ్యాంగం పట్ల గౌరవం చూపినట్లని,అందరూ చట్టపరమైన మార్గంలోనే తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలి అని కోరారు.. అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ పులేరి రాము, అకుతోట నర్సయ్య, బండారి రమేష్, మాట్ల బుచయ్య,దళిత రాజు,రంజిత్,ప్రభాకర్, నరేష్ పాల్గొని నిరసన తెలిపారు.

# ఎన్నికల్లో పోటీ చేస్తే అంతే సంగతి..

-బైక్ ను ముక్కలుగా చేసి, పేపర్లో ఏ రాశారంటే?

మల్లాపూర్ అక్టోబర్ 07 (తెలంగాణ పత్రిక)



ఎన్నికల్లో పోటీ చేస్తే ముక్కలైపోతావ్ అంటూ వార్నింగ్ ఇచ్చిన సంఘటన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలో గుండంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఓటు ఉన్న ప్రతి ఒక్కరి ఉంటుంది. ఈ గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ వచ్చింది. ఆశావాహుల్లో పోటీకి ఆసక్తి నెలకొంది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వ్యవసాయ క్షేత్రంలోకి వ్యవసాయ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్లి అక్కడ పార్కు చేసి వ్యవసాయ పనులు చేసుకుంటున్నాడు. ఆ వ్యక్తి ఎన్నికల్లో పోటీ చేస్తే మేం పరాజయం పొందుతామని గుర్తు తెలియని దుండగులు బైక్ ను ముక్కలు ముక్కలుగా చేసి ఎన్నికల్లో పోటీ చేస్తే నీకు కూడా ఇదే గతి పడుతుంది అని అట్టముక్కపై రాసి ఉంచిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బైక్ ను చూసిన బాధితుడు, గ్రామస్తులు షాక్ కు గురయ్యారు. బాధితుడికి రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బస్తీమే బాట..!

## బాసర వరుస దొంగతనాలపై రాత్రి కూడా విధుల్లో పోలీసులు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక అక్టోబర్ 7:-

దక్షిణ భారత పవిత్ర పుణ్యక్షేత్రంగా పిలువబడే బాసరలో వరుస దొంగతనాలు ఆ గ్రామ ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. బాసర గ్రామంలో ఇటీవల దొంగతనాల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామస్తులు రాత్రి పూట కాలనీలో కూర్చొని జాగారం చేయాల్సిన పరిస్థితి రావడంతో. నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు భైంసా ఇంచార్జి ఎస్‌హెచ్‌ఓ, రాత్రి సమయంలో స్వయంగా గ్రామానికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. గ్రామస్తులకు ధైర్యం చెప్పిన భైంసా ఇంచార్జి ఎస్‌హెచ్‌ఓ సాయి కుమార్, పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహించారు. దొంగలను త్వరలోనే పట్టుకొని తగిన చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఇలాంటి పరిస్థితులలో పోలీసులు తప్పకుండా అండగా నిలబడతారని నిర్మల్ జిల్లా ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పోలీసులు ఎప్పటికప్పుడు తమ విధులను నిర్వహిస్తున్నారని అందుకు ప్రజల సహకారం సైతం అవసరం ఉంటుందని జిల్లా ఎస్పీ జానకి షర్మిల కోరారు.

# కలెక్టరేట్ లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

-పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా:- ప్రతినిధిఅక్టోబర్ 7 తెలంగాణ పత్రిక

మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రామాయణాన్ని రచించిన మహానుభావుడు వాల్మీకి మహర్షి అన్నారు. వాల్మీకి రచనల్లోని విలువలను అందరూ పాటించాలని పేర్కొన్నారు.ఈ జయంతి వేడుకలలో ఆర్డీవో రత్నకళ్యాణి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్, డీఆర్డీవో విజయలక్ష్మి, మత్స్యశాఖ ఏడి రాజానర్సయ్య, పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం సోయారైతును నిండా ముంచుతోంది

-సమయపాలన లేని వర్షాల వల్ల నిండా మునుగుతున్న సోయా రైతులు

-తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల విజ్ఞప్తి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక అక్టోబర్ 7:-





ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంతట రైతులు సోయా పంటకి నాణ్యమైన ధర వస్తుందన్న నమ్మకంతో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాన్ని నమ్మి రైతులు పెద్ద ఎత్తున సోయా పంటలు సాగు చేసుకున్నారు. సరిగ్గా పంట చేతికొచ్చి తూర్పారబట్టే సమయానికి అకాల వర్షం పూర్తిగా పంటను నాశనం చేస్తుందని సోయా పంట వేసిన పలువురు రైతులు ఆవేదన చెందుతున్నారు. గత నాలుగు రోజుల నుంచి వర్షపు చుక్క లేకపోవడంతో చాలామంది రైతులు సోయా పంటలు కోసుకొచ్చి కల్లాలలో ఆరబెట్టె ప్రయత్నం చేశారు. కానీ అనుకోని అతిథిలాగా ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సాయంత్రం మొదలైన వర్షం నిర్మల్ జిల్లాలోని భైంసా డివిజన్ ప్రాంతంలో రైతులను ఒక్కసారిగా ఉక్కిరిబిక్కిరి చేసేసింది. సాయంత్రం కాస్త తక్కువగా ఉన్నప్పటికీ అర్ధరాత్రి సమయం గడిచేసరికి వర్షం ఎక్కువగా మారడంతో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కప్పేందుకు టార్పల్లి కవర్లను మరియు ఎలా కాపాడుకోవాలో తెలియక చాలామంది రైతులు నాన అవస్థల పాలుపడ్డారు. తడిసిపోయింది. వేసిన సోయపంట అంతంత మాత్రంగానే చేతికి వచ్చినప్పటికీ పెట్టిన పెట్టుబడి అయినా తీసుకోవచ్చు అనుకున్న సందర్భంలో అకాల వర్షాలు సోయా రైతులను నిండా ముంచుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. భైంసా, బోథ్, తాంసి ఇలా పలు ప్రాంతాల్లో చాలా గ్రామాల్లోని రైతుల పరిస్థితి ఇదే. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి తడిసిన సోయా పంటను కొనుగోలు చేయడమే కాకుండా మిగిలిన పంటను నాణ్యమైన ధరకు తీసుకునేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందని పలువురు రైతులు కోరుతున్నారు. అందుకు ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామారావు పాటేల్ ఆదుకుంటామని రైతులకి ఒక మాట కూడా ఇచ్చారు. చూద్దాం రైతన్నల కన్నీళ్లు ఆగుతాయా లేక ఏదురుచూపులేనా అని.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కడెం పోలీసుల చర్యలు-అభినందించిన ఎస్పీ

-యువత ముందుకొస్తే ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక అక్టోబర్ 7:-





కడెం పోలీస్ స్టేషన్ పరిధిలో ధర్మాజీపేట మూలమలుపు వద్ద ఉన్న రహదారిపై చెట్లు ఏపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక, ఇటీవల ఒక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని వ్యక్తి సైతం ప్రాణం కోల్పోయాడు. ఈ ఘటనను దృష్టిలో ఉంచుకుని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కడెం పోలీసులు గ్రామస్తులకు అవగాహన కల్పించి, గ్రామ ప్రజల సహకారంతో రహదారి పక్కన ఏపుగా పెరిగిన చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మాట్లాడుతూ రోడ్డు భద్రత అందరి బాధ్యత. ప్రజల సహకారంతో ఇలాంటి చర్యలు కొనసాగితే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయన్నారు. కడెం పోలీసులు చేసిన ప్రయత్నం ప్రశంసనీయం అని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల తెలిపారు. పోలీసులు, ప్రజలను రోడ్డు భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలు నివారించేందుకు అందరూ భాగస్వాములవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాల కొరకై అనునిత్యం పనిచేస్తున్న పోలీసులకు సహకారాన్ని అందిస్తూ యువత తమ గ్రామాలను అందంగా ప్రమాద రహిత ప్రాంతంగా మార్చుకునేందుకు ముందుకు వస్తే ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చని తెలిపారు. యువత పాత్ర రానున్న రోజుల్లో కీలకం అవుతున్నందున తమ కుటుంబ రక్షణకై ఎలా నిలబడుతున్నారో తమ గ్రామాన్ని, తమ పట్టణాన్ని కూడా కాపాడుకునేందుకు తమవంతుగా యువకులు ముందుకు రావాలని ఇలాంటి సహాయక కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం వల్ల మరింత ఆరోగ్యకరమైనటువంటి వాతావరణాన్ని తయారు చేసుకునే అవకాశం తమ చేతుల్లోనే ఉందని గుర్తు చేశారు.

# భారతీయ గ్రంథాల్లో రామాయణం ముకుటాయమానం

- జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య

-వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు కలెక్టరేట్‌లో ఘనంగా జరిగాయి.

సంగారెడ్డి అక్టోబర్ 07(తెలంగాణ పత్రిక)





రామాయణ గ్రంథాన్ని రచించి లోకానికి పరిచయం చేసిన మహనీయుడు వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ- వాల్మీకి మహర్షి రచించిన రామాయణం, భారత సాంస్కృతిక వారసత్వానికి ఆధారం అయిందని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి రామాయణంలో సకల సద్గుణాలతో సీతారాముల జీవితాన్ని వర్ణించడం జరిగిందన్నారు. సనాతన భారతీయ గ్రంథాల్లో రామాయణం ముకుటాయమానంగా నిలుస్తుందని, మనిషి నైతిక విలువలతో జీవించడానికి దోహదపడుతుందని కొనియాడారు. ఇంత గొప్ప గ్రంథాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమన్నారు.యువత వాల్మీకి రామాయణంలోని విలువలను ఆచరణలో పెట్టితే సమాజం మరింత అభివృద్ధి దిశగా సాగుతుందని అన్నారు. జిల్లా నలుమూలల వాల్మీకి జయంతిని ప్రజలందరూ నిర్వహించుకోవడంతో పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరెంటెండెంట్ విజయలక్ష్మి , బి సి వెల్ ఫేర్ సహాయ సంక్షేమ అధికారిణి డి ఓ అమరజ్యోతి , వివిధ శాఖల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు .

# తల్లిదండ్రుల కష్టం మౌనిక ప్రతిభ

-తెలంగాణ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7:



తన ప్రతిభతో, కష్టపడి సాధించిన విజయం ద్వారా వడ్డెర సమాజానికి గౌరవం తీసుకువచ్చిన వల్లెపు మౌనికను మంగళవారం ఘనంగా సత్కరించారు. తెలంగాణ వడ్డెర సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు వల్లెపు వెంకటస్వామి (మౌనిక బాబాయ్) ఆహ్వానం మేరకు, ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వడ్డెర సంఘం అధ్యక్షులు పిట్ల మల్లేష్, మౌనికను పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "తల్లిదండ్రుల కష్టాన్ని చూసి పెరిగిన మౌనిక, ఎంతో నిబద్ధతతో కష్టపడి చదువుకొని నేడు డీఎస్పీగా నియామకం పొందడం మన వడ్డెర సమాజానికి గర్వకారణమన్నారు. ఆమె సాధన రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి వడ్డెరకు ప్రేరణగా నిలుస్తుం దన్నారు. మౌనిక సాధించిన విజయం చదువుతోనే సమాజ గౌరవం సాధ్యమని నిరూపిం చిందని ఆయన అభిప్రాయపడ్డారు. వల్లెపు మౌనిక విజయాన్ని "వడ్డెర్ల ఆణిముత్యం"గా కొనియా డుతూ, తెలంగాణ వడ్డెర సంఘం ఆమెకు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో సేవలం దించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు మగని రాజు, యాదద్రి జిల్లా అధ్యక్షులు పల్లపు బాలయ్య, యాదద్రి జిల్లా వైస్ చైర్మన్ బోధస్ మహేష్, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు పల్లపు బాబు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

సంగారెడ్డి అక్టోబర్ 07(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ తో పాటు నల్లంపల్లి,మహ్మదాపూర్,పిప్పడ్ పల్లి,కర్చల్, హస్నాబాద్,కుస్నూర్,ఇటికేపల్లి,జాంబిగి(కె) తదితర గ్రామాలలో పవిత్ర కావ్యం రామాయణాన్ని రచించిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి ని పురస్కరించుకుని మంగళవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేసి మహర్షి వాల్మీకి చిత్రపటాలకు,విగ్రహాలకు పూజాకార్యక్రమాలు నిర్వహించి జయంతి వేడుకలను ఘనంగా చేయడం జరిగింది.





# వడ్డెరల గర్వకారణం వల్లెపు మౌనిక

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7: గ్రూప్%-%1 పరీక్షల ద్వారా డీఎస్పీగా నియమితులైన వడ్డెర సమాజానికి చెందిన వల్లెపు మౌనిక ని ఆమె స్వగ్రామమైన మల్లంపల్లిలో జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సమాజం నాయకులు, రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ మాట్లాడుతూ "తల్లిదండ్రుల కష్టాన్ని చూసి పెరిగిన మౌనిక ఎంతో కష్టపడి, నిబద్ధతతో చదివి డీఎస్పీగా



ఎంపిక కావడం కేవలం ఆమె తల్లిదండ్రులకు మాత్రమే కాదు జాతికి గర్వించదగిన విషయం అన్నారు. చదువు ద్వారా సమాజాన్ని ఎదుగుదలకు నడిపించవచ్చని మౌనిక నిరూపించిందని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు శివకుమార్ మాట్లాడుతూ "ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు చదువు నేర్పించేందుకు ఎంత కష్టమైనా ఓపికతో ఉండాలన్నారు. పిల్లలు కూడా మౌనికను ఆదర్శంగా తీసుకుని, ఉన్నత శిఖరాలు చేరాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్, రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు శివకుమార్, రూపాని లోకనాథం, మహిళా అధ్యక్షురాలు వేముల భవాని, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బోదాస్ రవి, మహిళా అధ్యక్షురాలు మక్కల ధనలక్ష్మి, అలాగే రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు మరియు వడ్డెర బంధువులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ వర్ధంతి అధికారికంగా నిర్వహణపై హర్షం వ్యక్తం

-తుడం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల రవీందర్

కరీంనగర్, అక్టోబర్ 7 (తెలంగాణ పత్రిక): ప్రభుత్వం తొలిసారి ఆదివాసీ యోధుడు కొమరం భీమ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా ఆదివాసీ సమాజాన్ని గుర్తించి, వారి పోరాటాలకు గౌరవం ఇచ్చిన ఈ నిర్ణయం శుభపరిణామమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ఆయన, ఇదే సమయంలో ఆదివాసులకు ఎదురవుతున్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు కూడా తగిన చర్యలు తీసుకోవా లని కోరారు. భూమిలేని ఆదివాసీలకు ఐదు ఎకరాల చొప్పున భూములు ఇవ్వాలి: డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద భూములు కోల్పోయిన ఆదివాసీలకు భూమాత పథకం ద్వారా భూములను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ఆదివాసీ కుటుంబానికి



కనీసం ఐదు ఎకరాల భూమి కల్పించాలని డిమాండ్ చేశారు. లంబాడీ సామాజిక వర్గానికి సంబంధించిన అంశంపై సుప్రీంకోర్టు ఇప్పటికే వివరణ కోరిందని గుర్తుచేశారు. అనధికారికంగా ఎస్టీ జాబితాలో చేర్చబడి ఆదివాసు లకు అన్యాయం చేస్తున్న లంబాడీలపై ప్రభుత్వం స్పష్టమైన నివేదికను కోర్టుకు సమర్పిం చాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ దుర్వినియోగం – ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ లంబాడీలు నాలుగు శాతం రిజర్వేషన్ కల్గిన వర్గం అని, అయితే వారు పూర్తి ఎస్టీ హక్కులను విని యోగించుకుంటూ మౌలిక ఆదివా సులపై అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఇదే ధోరణిలో కొనసాగితే "లంబాడా రాష్ట్రం కావాలం టూ" బ్లాక్‌మెయిల్ రాజకీయాలు ప్రారంభి ంచనున్నట్టు ఆయన విమర్శించారు. కావున వీరిని ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆదివాసీ సమస్యల పరిష్కారమే లక్ష్యం: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా, ఆదివాసీ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, మౌలిక హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని రవీందర్ స్పష్టం చేశారు. "ప్రభుత్వం నిజంగా ఆదివాసుల పక్షాన ఉందని నిరూపించాలంటే, సుప్రీంకోర్టులో స్పష్టమైన నివేదిక సమర్పించి తగిన చర్యలు తీసుకోవాలి" అని ఆయన తెలిపారు.

# సుప్రీంకోర్టుపై 'మనువాద' దాడి: జస్టిస్ గవాయిపై చెప్పు దాడిని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండన

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి, జితేందర్ అక్టోబర్ 07: మంచిర్యాల జిల్లా/జన్నారం: భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై న్యాయవాది రాజేష్ కిషోర్ చెప్పు విసిరి చేసిన దాడిని సిపిఐ(ఎం) జన్నారం మండల కమిటీ అత్యంత తీవ్రంగా ఖండించింది. న్యాయవ్యవస్థపైనే జరిగిన ఈ 'అనాగరిక' దాడిని రాజ్యాంగ వ్యతిరేక చర్యగా, మతోన్మాద ధోరణికి నిదర్శనంగా కమిటీ అభివర్ణించింది. రాజ్యాంగంపై దాడిగా ఆందోళన?సిపిఐ (ఎం) మండల కార్యదర్శి కామ్రేడ్ కొండగుర్ల లింగన్న మాట్లాడుతూ... న్యాయమూర్తుల తీర్పులు రాజ్యాంగ పరిధికి లోబడి మాత్రమే ఉంటాయని, కానీ కొన్ని శక్తులు



మనువాద, మతోన్మాద, ఆధిపత్య ధోరణులకు అనుకూలంగా తీర్పులు ఉండాలని కోరుకోవడం సరికాదని స్పష్టం చేశారు. "సనాతన ధర్మాన్ని కించపరుస్తున్నారనే అజ్ఞానపు ఆలోచనలతో ఈ దాడికి దిగడం అనాగరికం, అవివేకం. ఇది కేవలం ఒక న్యాయమూర్తిపై జరిగిన దాడి కాదు, భారత రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యంపై జరిగిన దాడి" అని ఆయన పేర్కొన్నారు. సుప్రీంకోర్టు హాలులో, అందరి సమక్షంలో ఒక న్యాయవాది బెదిరింపులకు పాల్పడి, బూటును విసరడానికి ప్రయత్నించడం క్షమించరాని నేరం అని కామ్రేడ్ లింగన్న తెలిపారు. సస్పెన్షన్, రక్షణ కల్పించాలని డిమాండ్ ఈ దాడికి పాల్పడిన న్యాయవాది రాజేష్ కిషోర్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, అతడిని కోర్టు నుంచి సస్పెండ్ చేయాలని సిపిఐ(ఎం) కమిటీ డిమాండ్ చేసింది. "దేశంలో ఈ తరహా మత, మనువాద ఉన్మాద చర్యలు పెరిగిపోతున్నాయి. ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, న్యాయవ్యవస్థకు, న్యాయమూర్తులకు తగు రక్షణను కల్పించాలి," అని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఖండన కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల

# భారీ వర్షాలకు తెగిన రాళ్ల చెరువు

- పంట పొలాల్లో చేరిన వరద నీరు
- పంటలకు నష్టపరిహారం అందించాలని రైతుల ఆవేదన

ముధోల్,07అక్టోబర్(తెలంగాణ పత్రిక) ఈ యేడు కురుస్తున్న భారీ వర్షాలకు సంబంధిత అధికారులు చెరువులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని... ఉన్నతాధికారులు సూచిస్తున్నప్పటికీ పర్యవేక్షణ లోపం కారణంగా మండలంలోని విట్టోలి రాళ్లచెరువుకు సోమవారం రాత్రి భారీ గండి పడింది. మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా



గ్రామాల్లో చెరువులు, వాగులు నిండి పోయాయి. గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మండలంలోని విట్టోలి రాళ్ల చెరువుకు భారీ గండి పడి వరద నీరు అధిక మొత్తంలో చేరడంతో ఒకేసారి రాళ్లచెరువుకు గండి పడడంతో పత్తి, వరి పంటలు నీట మునిగాయి. అధిక వర్షాలతో చేతికి వచ్చిన సోయపంట కాస్త వరద నీటికి కొట్టుకుపోయి తీవ్ర నష్టం జరిగింది. సంబంధిత అధికారులు గండి పడిన రాళ్ల చెరువుకు యుద్ధ ప్రతిపాదికగా మరమ్మత్తులను చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.వరద ప్రవాహానికి సంబంధిత అధికారులు పంటలకు సర్వే చేపట్టి నష్టపరిహారం చెల్లించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# దుస్తులను విరాళంగా ఇచ్చి దీపావళిని అర్థవంతంగా చేద్దాం

-వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గీతం స్టూడెంట్ లైఫ్ డైరెక్టరేట్

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 7 తెలంగాణ పత్రిక ఇవ్వడంలోనే అసలైన ఆనందం ఉంది అనే సందేశంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీపావళిని అర్థవంతంగా, స్ఫూర్తిదాయకంగా మార్చే ఉద్దేశంతో వార్డ్ రోబ్ ఫర్ వెల్‌నెస్ అనే ఇతివృత్తంతో దుస్తుల విరాళ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. వస్త్రనోవా, చరైవేతి అనే రెండు ఉత్సాహభరిత విద్యార్థి క్లబ్‌ల సహకారంతో ఈ




కార్యక్రమం అక్టోబర్ 7 నుండి 9 వరకు గీతం క్యాంపస్‌లోని కేఫ్ కనెక్షన్స్‌లో జరుగుతుంది. విద్యార్థులు తమ సున్నితమైన దుస్తులను చొక్కాలు, జాకెట్లు, లేదా మరొకరికి ఓదార్పు, గౌరవాన్ని తీసుకురాగల ఏదైనా వస్త్రాలను విరాళంగా ఇవ్వాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ప్రతి వస్త్రం ఒక కథ చెబుతుందిబీ దానిని పంచుకున్నప్పుడు, అది వేరొకరి జీవితంలో వెచ్చదనాన్ని ఇస్తుంది అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ దీపావళికి దయను ట్రెండ్‌గా మార్చి, ప్రకాశాన్ని వ్యాప్తి చేద్దాం అని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా గీతం విశ్వవిద్యాలయం విద్యార్థుల్లో సానుభూతి, సమాజ సంరక్షణ, స్థిరమైన జీవన సంస్కృతిని పెంపొందించడమే కాక, కరుణామయ చర్యలతో ప్రకాశవంతమైన దీపాలను వెలిగించేలా ప్రేరేపిస్తోంది.

# 'బస్తీ బాట' కార్యక్రమంలో పాల్గొన్న పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



పటాన్చెరు నియోజకవర్గ అక్టోబర్ 7 తెలంగాణ పత్రిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'బస్తీ బాట' కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ GHMC విద్యుత్ అధికారులతో కలిసి ఈ రోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జెపి కాలనీ, అంబేద్కర్ కాలనీ ప్రాంతాలను సందర్శించి, విద్యుత్ లూస్ లైన్లు, రీప్లేస్‌మెంట్ కండక్టర్లు, మిడిల్ పోల్స్ వంటి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. సంబంధిత అధికారులకు వాటిని తక్షణమే సరిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో CGM కామేశ్వర రావు, SE శ్రీనాథ్, DE భాస్కర్ రావు, ADE సంజీవ్, AE జగదీష్, సిబ్బంది, ఫోర్మన్ వెంకట్ రెడ్డి, లైన్ మెన్ ప్రభాకర్, లైన్ మెన్ రాజు, లైన్ మెన్ వెంగయ్య, కాలనీవాసులు జనార్ధన్ రెడ్డి, కంకర్ శ్రీనివాస్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

# నాగపల్లి లక్ష్మి నరసింహ స్వామి గిరి ప్రదక్షణ

-వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. చైర్మన్ నైనాల అజయ్

వెల్గటూర్ అక్టోబర్ 07( తెలంగాణ పత్రిక) వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామ శివారులో ఉన్న శ్రీ నాగపెల్లి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో పౌర్ణమి పురస్కరించుకొని దేవాలయం చుట్టూ గిరి ప్రదక్షణ చేయడం జరిగింది.గతంలో కంటే ఈసారి వివిధ



గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ చైర్మన్ నైనాల అజయ్, తరాళ్ల శివ కుమార్, పుదారి రమేష్, బోలిశెట్టి శ్రీనివాస్, వెంకటేష్,కాశ రాజేందర్, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం చేసిన అనుచిత వాక్యాలను ఖండించిన మండల కాంగ్రెస్ నాయకులు

-మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి




వెల్గటూర్ అక్టోబర్ 07(తెలంగాణ పత్రిక) వెల్గటూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మొన్న జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఇన్‌చార్జి మంత్రులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆలస్యంగా హాజరైన ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలను మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి ఖండిచారు.వెంటనే క్షమాపణ చెప్పాలని తీవ్రంగా కండించారు.ఈ కార్యక్రమంలో మెరుగు మురళి, పుదారి రమేష్,సందీప్ రెడ్డి, మంజుల,మెరుగు నరేష్, శ్రీకాంత్ రావు, బందెల ఉదయ్, రంగు తిరుపతి,గుమ్ముల వెంకటేష్, కుసా లక్ష్మణ్, ఎనగందుల నరేష్, రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధర్నాకు సంపూర్ణ మద్దతు



మల్లాపూర్ అక్టోబర్ 07 (తెలంగాణ పత్రిక) అకాల వర్షాలతో మొక్కజొన్న పంటల రైతులు పూర్తిగా నష్టపోతున్నారని వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మొక్కజొన్న కొనుగోలు చేయాలని లేని యెడల రైతులకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ 10వ తేదీన మెట్పల్లిలో ధర్నా నిర్వహిస్తున్న టు మల్లాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తెలిపారు.

# సంగారెడ్డి జిల్లాలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ గూగుల్ మీటింగ్ లో ఆరోగ్యం పై చర్చించడం జరిగినది



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## హనుమకొండ జిల్లా కాలేజీ వద్ద దిష్టిబొమ్మ చేస్తుండగా అడ్డుకున్న పోలీసులు




తెలంగాణ పత్రిక హన్మకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 7

హనుమకొండలోని కాళోజీ జంక్షన్లో మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై నిరసన చేపట్టారు. బీసీ రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టిబొమ్మ దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, బీసీ సంఘం నాయకుల మధ్య తోపులాట జరిగింది. బీసీ రిజర్వేషన్లకు ఎవరు అడ్డుపడ్డా వారిని వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

## కలెక్టరేట్ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

-పాల్గొన్న జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 7, (తెలంగాణ పత్రిక)



రామాయణం రచించిన ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం, జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కజరిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రింగ్ రోడ్డు పనులను పరిశీలించిన గజ్వేల్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి బారు అరవింద్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ, అక్టోబర్ 07, తెలంగాణ పత్రిక:



గజ్వేల్ లో జరుగుతున్న రింగ్ రోడ్డు పనులను గజ్వేల్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి బారు అరవింద్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ రోడ్డు పనులను పరిశీలించి సరియైన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని వారికి వివరించారు. రింగ్ రోడ్డు త్వరగా పూర్తిచేసి గజ్వేల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, గజ్వేల్ లోకి వచ్చే భారీ వాహనాలు రింగ్ రోడ్డు నుంచి వెళ్తే పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరుతుందని వారు తెలిపారు. ఒక నెల రోజుల్లో రోడ్డు అభివృద్ధి పనులు మొత్తం పూర్తి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వేళ తనిఖీలు నిర్వహించిన సీపీ సాయి చైతన్య

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 07, (తెలంగాణ పత్రిక)



నిజామాబాద్ నగరంలో సోమవారం అర్ధరాత్రి వేళ సీపీ సాయి చైతన్య పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, గాంధీచౌక్, నెహ్రూ పార్క్, శివాజీ నగర్ కంఠేశ్వర్, దేవీ రోడ్డు, ఫ్లై ఓవర్ బ్రిడ్జి తదితర ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు చేసి పోలీసులకు పలు సూచనలు చేశారు. నగరంలో ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈతనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కారణం లేకుండా బయట తిరుగుతున్న వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. మరోసారి ఈవిధంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

గొల్లపల్లి అక్టోబర్ 07తెలంగాణ పత్రిక



గొల్లపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయన యొక్క సహచర మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పైన అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాం. దళిత సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పైన చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ వెనక్కి తీసుకొని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ , వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,కాంగ్రెస్ చిర్ర గంగాధర్, పూరం శెట్టి రామ్మోహన్ రావు, కొండ వెంకటేష్ గౌడ్ , బుర్ర భూమయ్య గౌడ్, పూరం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధనవంత్రి కాలేజ్ ఎదురుగా నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి 100 అడుగుల ప్రభుత్వ డొంకను ఆక్రమించిన వ్యక్తులపై చర్య తీసుకోవాలి

-మాజీ ఆత్మ కమిటీ చైర్మన్, బత్తుల వీరయ్య

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 7 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండల, తాసిల్దార్ కి మెమోరాండం ఇవ్వటం జరిగినది, కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాట్లాడుతూ సింగభూపాలెం ప్రాజెక్టు నిర్మించే క్రమంలో ప్రభుత్వం 100 అడుగుల రోడ్డు ని ఆనాడు తీయడం జరిగింది కొంతమంది వ్యవసాయ భూమిగా మార్చి రోడ్డు లేకుండా చేసినారు అదేవిధంగా సుజాతనగర్ రెవెన్యూ పరిధి గల ధన్వంతరి కాలేజ్ ఎదురుగా నాలుగు ఎకరాల 10 గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమించి గత అనేక సంవత్సరాలుగా అనుభవిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా సుజాతనగర్ మండలంలో అర్హులైన అయినటువంటి పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంచాలని ప్రభుత్వాన్ని స్థానిక తాసిల్దార్ ని కోరడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న, రైతులు కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మల్లెల ప్రసాద్ బాబు,వేములపల్లి వెంకటరావు, వేములపల్లి పని కుమార్, కొండే కృష్ణ,తుంపూరు వీరభద్రం,మామిడాల సాంబశివరావు,చిట్లూరి సుధీర్ కుమార్,ఉప్పనపల్లి వినీల్ కుమార్, ఓర్స్ ఉపేందర్,మొక్కల నరసింహారావు,ఉప్పనపల్లి ప్రసాద్, ప్రసాద్, భూక్య బాలు,తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం పక్కాగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ,అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జీ.

ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్7 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:





జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం ఏటూరు నాగారం రైతు వేదికలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఏటూరు నాగారం,కన్నాయిగూడెం,మంగపేట, వాజేడు, వెంకటాపురం , తాడ్వాయి, గోవిందరావుపేట పరిధిలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ (వానకాలం) ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు 1.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 175 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో 175 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, రైతుల ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ వేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామని, వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే గన్ని బ్యాగుల నాణ్యతను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పరిశీలించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సైతం గన్ని బ్యాగుల నాణ్యత పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, సమస్య ఏదైనా ఏర్పడితే వెంటనే ఎలక్ట్రిషియన్ అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. వానకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎక్కడ, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో వాట్సప్ గ్రూపులు తయారు చేశామని, కొనుగోలు ప్రక్రియలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడ్ క్లీనర్లు పెట్టకపోయినా, వాటిని సరిగా వినియోగించకపోయినా, రైస్ మిల్లుల వద్ద కోత పెట్టినా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటి రోజు నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాం పతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసిపి విష్ణుమూర్తి మరణం బాధాకరం

-కొత్తగూడెం శాసనసభ్యులు, కోనంనేని, సాంబశివరావు, ఎస్కే సాబీర్ పాషా

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 7 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని,ఏసిపి సబ్బతి విష్ణుమూర్తి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు , కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష, జూలూరుపాడు... ఏసిపి సబ్బతి విష్ణుమూర్తి నిన్న హైదరాబాదులో గుండెపోటుతో మరణించడం బాధాకరమని , మంగళవారం ఆయన స్వగృహంలో వారి పార్థివ దేహాన్ని సందర్శించి సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పూలమాలవేసి నివాళు లర్పించారు , జూలూరుపాడు మండలంలో విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్, విద్యార్థి సంఘంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం విష్ణుమూర్తి అనేక పోరాటాలకు నాయకత్వం వహించాడు ఎప్పుడూ నవ్వుతూ, ధైర్యంగా ఉండే విష్ణుమూర్తి మరణం దిగ్భ్రాంతి కి గురిచేసిందన్నారు , వారి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు వారి కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని తెలిపారు నివాళులర్పించిన వారిలో సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా,సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు ఎస్.కె, నాగ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులను పరిశీలించిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 07, (తెలంగాణ పత్రిక)





వర్ని మండలం సిద్ధాపూర్ వద్ద కొనసాగుతున్న రిజర్వాయర్ పనులను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం పరిశీలించారు. నీటి ప్రవాహాలతో కూడిన వాగులు, ఎత్తైన కొండ ప్రదేశాలను కాలి నడకన దాటుతూ, రిజర్వాయర్ బండ్ నిర్మిస్తున్న ప్రాంతాన్ని సందర్శించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్లూయిస్ ల నిర్మాణానికి అవసరమైన స్థలం విషయమై రెవెన్యూ, అటవీ శాఖల మధ్య వివాదం నెలకొని ఉన్న ప్రదేశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. టోపో షీట్, గూగుల్ మ్యాప్ ల ఆధారంగా స్థల నిర్ధారణ కోసం రెవెన్యూ, అటవీ శాఖల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్థల వివాదానికి సంబంధించిన అంశాలపై తన వెంట ఉన్న బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా ఇతర అధికారులతో చర్చించారు. పరస్పర సమన్వయంతో సర్వే పూర్తి చేయాలని ఇరు శాఖల అధికారులను ఆదేశించారు. స్లూయిస్ ల నిర్మాణానికి అటవీ భూమి అవసరం అయిన పక్షంలో భూసేకరణ, అనుమతుల కోసం ప్రభుత్వానికి నివేదిస్తామని అన్నారు. అప్పటి లోగా రిజర్వాయర్ కు సంబంధించిన ఇతర పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఈ.ఈ రాజశేఖర్, ఎఫ్.డీ.ఓ సుధాకర్, తహసీల్దార్ సాయిలు తదితరులు ఉన్నారు.

# ఏజెన్సీలో అగ్రకుల వర్గాలకు కేటాయించిన జెడ్పిటిసి, ఎంపిటిసి రిజర్వేషన్ లను రద్దు చేయాలి

**-ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉమ్మడి కొత్తగూడ మండల అధ్యక్షుడు ఈసం రామస్వామి**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 7. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, 5 షెడ్యూల్ ఏజెన్సీ పీసా చట్టం అమల్లో ఉన్నప్పటికీ, పీసా చట్టం ఏరియాలో ఉమ్మడి కొత్తగూడ మండలం జెడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలను అగ్రకుల వర్గాలకు కేటాయించిన దాన్ని రద్దు చేయాలి. 5 షెడ్యూల్ ప్రాంతంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు గిరిజనేతర బీసీ కులాలకు రిజర్వేషన్ కేటాయించినట్లు ఎలక్షన్ కమిషనర్



29/9/2025 రోజున రిలీజ్ చేశారు. ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతంలో భారత రాజ్యాంగంలో చట్టాలకు విరుద్ధంగా, గిరిజనేతరులకు కేటాయించిన జడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలను రద్దు చేసి, పూర్తిగా షెడ్యూల్ ట్రైబ్స్ ఎస్టి స్థానిక ఆదివాసీలకు మాత్రమే కేటాయించాలని, ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉమ్మడి కొత్తగూడ మండల అధ్యక్షులు ఈసం రామస్వామి ఆధ్వర్యంలో, కొత్తగూడ మండల రెవెన్యూ తహసిల్దార్ కు మెమోరాండాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సిద్ధబోయిన భాస్కర్, గౌరవ అధ్యక్షుడు పెండేకట్ల సమ్మయ్య, సహాయ కార్యదర్శి బంగారి సారంగ పాణి మండల కమిటీ సహాయ కార్యదర్శి బంగారి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఏ.టి.సి. నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్7 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ఏ.టి.సి నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారుమంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం, వాజేడు మండలాలలోని, ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ , ఎ.టి.సి కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లను పరిశీలించి, సిబ్బందితో, శిక్షణార్థులతో మాట్లాడి, శిక్షణా కార్యక్రమాల పురోగతి, సదుపాయాలు,పనుల స్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగాకోసం వచ్చిన మెషినరీ, ఫర్నిచర్, కంప్లీట్ కావలసిన పెండింగ్ పనులు, రిక్రూట్మెంట్ అయిన ట్రైనర్స్ గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులకు అన్నివసతులు అందుబాటులో ఉన్నాయా అని



పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ నాణ్యత, వృత్తి విద్యా సదుపాయాల విస్తరణ, విద్యార్థుల ప్రాక్టికల్ నైపుణ్యా భివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల శిక్షణా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణా విధానాలను నవీకరించాలని అధికారులను ఇన్స్ట్రక్టర్లను సూచించారు. ప్రస్తుత ఏ.టి.సి సెంటర్ ద్వారా అందించే నైపుణ్య శిక్షణ చాలా ప్రాముఖ్యమైందని అన్నారు.తల్లిదండ్రుల



ఆశలను నెరవేర్చే దిశగా పిల్లలు బాగా చదువుకొని మన జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ సందర్శనతో సంస్థలలో సిబ్బంది విద్యార్థుల్లో ఉత్తేజం నెలకొంది.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ప్రిన్సిపాల్ ఎస్.జగన్మోహన్ రెడ్డి, వాజేడు ప్రిన్సిపాల్ శేఖర్, ఎం పి డి ఓ లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, ఇన్స్ట్రక్టర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్లలసత్వం వహిస్తే చర్యలు తప్పవు







**-క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి**
**-ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% సందర్శన**
**-సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి**
**-జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేస్తూ తనకు ఎప్పటికప్పుడు నివేదికను అందజేయాలని విధుల పట్ల అలసత్వం వహిస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని శాఖ పరమైన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ మంత్రి ప్రగడ హనుమంతరావు అధికారులను హెచ్చరించారు. మంగళవారం గుండాల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలను పూర్తిచేయాలని ఆయా దశల్లో నిర్మాణాల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. పెండింగ్ బిల్లులను వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని పెండింగ్ బిల్లుల వివరాలను ఏఈ కావ్య శ్రీ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఎన్ఎం, ఆయాలు సాధారణ ప్రసవాల పై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పిస్తూ ప్రసవాల పెంపునకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఏం చండీరాణి, మండల పంచాయతీ అధికారి సలీం, డా. ప్రవీణ్ కుమార్, హైమావతి, సి హెచ్ ఓ పి వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి మున్నావర్ తదితరులు పాల్గొన్నారు.

# 2025 - 26 ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో,ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండ నిర్వహించాలి

ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్7 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తెలిపారు.మంగళవారం తాడ్వాయి రైతు వేదికలో జిల్లా అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జీ. తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల పరిధిలోని వివిధధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళిక ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులందరూ టార్పాలిన్ కవర్లు ఎక్కువగా ఉంచుకోవాలన్నారు. ఐకెపి, సమ భావన సంఘాల సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, తదితర సంస్థల ద్వారా జిల్లాలో సుమారు 175 కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, అందుకోసం జిల్లా స్థాయి దాన్యం కొనుగోళ్ల కేంద్రాల కమిటీ



ద్వారా ప్రభుత్వం సూచించిన ప్రకారం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ధాన్యం సేకరణ వివరాలను వ్యవసాయ శాఖ ద్వార స్వీకరించి కేంద్రాలకు వచ్చే దాన్యం పూర్తి వివరాలు డాటా ఎంట్రీ లో పొందుపరచాలన్నారు. కొనుగోలు రవాణా, డ్రై మిషన్,ప్యాడి క్లీనర్స్, వేయింగ్ మిషన్స్, మ్యాచ్చర్స్, ఆటోమేటిక్ జాలి మిషన్లు, ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కేంద్రాలలో గన్ని సంచులు, అవసరానికి అనుగుణంగా ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు సెంటర్లో కనీస వసతులైన మంచినీరు, టెంట్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.ప్యాడి సెంటర్లను శు



భ్రంగా ఉండేలా చూడాలన్నారు. ట్యాబ్ ఎంట్రీ ప్రతిరోజు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు పంపే విధంగా ప్రణాళిక ప్రకారం లారీలను, హమాలీలను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లకు సంబంధించి దాన్యం డబ్బుల ను రైతుల ఖాతాలలో వెంటనే జమ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాలలో నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాం పతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జారె

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంప్ ఆఫీస్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ నినాదంతో నిజాం పాలకులకు వ్యతిరేకంగా పోరాడి ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని గుర్తు చేశారు ఆయన పోరాటం అణగారిన వర్గాల స్వయంపాలన స్వాభిమానం కోసం సాగిన చరిత్రాత్మక ఉద్యమమని ఆయన చూపిన ధైర్యం త్యాగం నేటికీ తరానికి స్ఫూర్తి అన్నారు కొమరం భీమ్ వర్ధంతి కేవలం సంస్మరణ దినం కాకుండా గిరిజనుల హక్కుల పరిరక్షణకు పునరంకితం కావాల్సిన రోజుగా నిలపాలని ఆయన పిలుపునిచ్చారు కొమరం భీమ్ ఆశయాల సాధనలో భాగంగా ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



పరకాల నియోజకవర్గం అక్టోబర్ 7 తెలంగాణ పత్రిక

మండల కేంద్రానికి చెందిన కోతి ఎల్లమ్మ అనే మహిళ అనారోగ్యంతో మృతిచెందగా, ఆమె అంత్యక్రియల సహాయార్థం గీసుకొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ మానవత్వంతో స్పందించి రూ5000/- పంపగా, అట్టి నగదును గీసుకొండ సోషల్ సర్వీస్ టీం కన్వీనర్ కర్ణకంటి రాంమూర్తి, మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానికులు పసుల రాజేందర్, సంపత్, నవీన్,కిశోర్, కోతి శివరాజ్ ,సుమన్,నవీన్,సాదు రాజేష్, తుప్పతుర్తి దేవేందర్,పుచ్చ మొగిలి,కంకణాల ఎల్లస్వామి, నర్సింహస్వామి తదితరులు పాల్గొన్నారు .

# రోడ్డు నిర్మించాలని కాలనీ వాసుల ఆందోళన




సదాశివపేట అక్టోబర్ 7,(తెలంగాణ పత్రిక )

రోడ్డు నిర్మించాలని కాలనీవాసులు ఆందోళన చేపట్టారు. సదాశివపేట పట్టణంలో మంగళవారం హనుమాన్ నగర్ కాలనీ రోడ్డు నిర్మించాలని కోరుతూ కాలనీవాసులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి రోడ్డు లేక కాలనీలోకి వెళ్లే మట్టి రోడ్డు గుంతల మయంగా ఏర్పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. రోడ్డుపై వెళ్తూ వాహనాలపై నుండి కింద పడి చేతులు కాళ్లు విరగడం జరిగిందని, వెంటనే అధికారులు రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో పలుమార్లు అధికారులకు, స్థానిక నాయకులకు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. ఆందోళన విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కాలనీ వాసులతో మాట్లాడారు. అనంతరం కాలనీవాసులు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ ఉమేందర్ సింగ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు




తుర్కయంజాల్ మున్సిపాలిటీ అక్టోబర్ 07 (తెలంగాణ పత్రిక):-

తుర్కయంజాల్ మున్సిపాలిటీలో వాల్మీకి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ మహర్షి వాల్మీకి ఆదికవి,ఆయన రచించిన రామాయణం నిత్యనూతన గ్రంథం ఆయన చూపిన సత్యం,ధర్మం,న్యాయం మార్గం ప్రతి మనిషి జీవనానికి మార్గదర్శకం అని పేర్కొన్నారు.వాల్మీకి బోధనలను నవ సమాజం అనుసరిస్తూ ముందుకెళ్తే ఆదర్శవంతమైన జీవితాన్ని పొందుతారని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ బీఫామ్ కొరకు వినతి

ఊరుకొండ అక్టోబర్ 07(తెలంగాణ పత్రిక)



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ను మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల జడ్పీటీసీ బిఫాం కొరకు నాగర్ కర్నూలు జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాగులు దాస్ నిరంజన్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి బిజెపి పార్టీ సిద్ధాంతాలను నమ్ముకొని పాటిస్తూ పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు కష్టపడ్డామని ఊరుకొండ జడ్పిటిసి స్థానం బిసిలకు కేటాయించడం వల్ల తనకు ఈ అవకాశం కల్పించాలని కొరామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కరణ్ జీ బీజేపీ తెలంగాణ యువ నాయకులు బోల్గాం దివాకర్ గౌడ్ బీజేవైఎం, టీ అరవింద్ గౌడ్. మండల సీనియర్ నాయకులు తాడేం చిన్న,శివ కుమార్. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి విరాళం



**ఆత్మకూర్ అక్టోబర్ 07, (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు మండల కేంద్రంలో గౌడ సంఘం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి మంగళవారం ఆలయ ట్రస్ట్ కమిటీ కి వంగాల సీతారాం రెడ్డి, వంగాల భగవాన్ రెడ్డిలు 20 వేల రూపాయిలు విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు మండల కేంద్రం లో ఆధ్యాత్మికత పెంపొందించే విధంగా ఆలయాలు నిర్మించడం శుభ పరిమాణం అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కమిటీ పొగాకుల కొమురయ్య ,పొగాకుల రమేష్ , బైగాన్ రమేష్ ,గుర్రం ప్రభాకర్, ఏరుకొండ పైడి తదితరులు ఉన్నారు.

## చీఫ్ జస్టిస్ పై దాడి రాజ్యాంగం పై దాడి

-దాడికి యత్నించిన న్యాయవాదిపై జీవితకాల నిషేధం విధించాలి

-బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం



**వేములవాడ, అక్టోబర్, 07, తెలంగాణ పత్రిక.**

సుప్రీంకోర్టులో కేసు విచారణ సమయంలో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై సోమవారం ఓ లాయర్ దయాస్ వద్దకు వెళ్లి షూ తీసి ఆయనపై విసిరేందుకు ప్రయత్నించడం రాజ్యాంగంపై దాడి అని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. మంగళవారం దాడికి ప్రయత్నించడాన్ని నిరసిస్తూ కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులతో నిరసన తెలిపి కోర్టు విధులను బహిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజే పై దాడికి యత్నించిన లాయర్ పై జీవితకాల నిషేధం విధించాలని, భారత రాజ్యాంగ రక్షకుడైన చీఫ్ జస్టిస్ పై దాడిపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కట్కం జనార్దన్, క్రీడల కార్యదర్శి మనోహర్,నాగుల సత్యనారాయణ ,విద్యాసాగర్ రావు,దేవేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

-బోయ సంఘం ఆధ్వర్యంలో



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 7**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని మంగళవారం రోజున వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా మహాకవి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ,మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని పేర్కొన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని మహాకవి వాల్మీకి రచించిన రామాయణం కారణంగానే మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని తెలిపారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుధైక కుటుంబం అనే భావన రామాయణంతో ముడిబడి ఉందని వారు అన్నారు మహాకావ్యం రామాయణాన్ని రచించిన మహాకవి వాల్మీకి జయంతిని పండగగా జరుపుకోవడం సంతోషకరమని వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోయ సంఘం అధ్యక్షులు చీకోటి బాలయ్య ఉపాధ్యక్షులు మండ్ల రాములు కోశాధికారిగా మండ్ల భరత్ మండ్ల లక్ష్మణ్ మనోజ్ కుమార్ గుడ్ల స్వామి రవి సంజీవ్ రవి దున్నపు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేది ఎన్నికల ఎత్తుగడే తప్ప ప్రజల మీద ప్రేమ కాదు : ఎం.యుగంధర్ రెడ్డి

**కూకట్‌పల్లి అక్టోబర్ 7 (తెలంగాణ పత్రిక)**

ఫిరోజ్ గూడ కమాన్ నిర్మాణంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కావాలనే నిర్లక్ష్యం చేసి పథకం ప్రకారమే ఎన్నికల ఎత్తుగడలో బాగంగా కమాన్ నిర్మాణం పూర్తి చేశాడని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. బాలానగర్ లో మంగళవారం ఆయన మాట్లాడుతూ, ఇది కేవలం త్వరలో జరగబోయే కార్పొరేటర్ ఎన్నికలకు సంబంధించిన ఎత్తుగడలే తప్ప ప్రజల మీద ఆయనకు నిజమైన ప్రేమ లేదన్నారు. ప్రభుత్వ నిధులు వెచ్చించి నిర్మించినట్లయితే నిధులు రావడంలో ఆలస్యం జరుగుతుంది, కానీ ఎమ్మెల్యే



తన జేబులో నుండి సొంతంగా డబ్బు ఖర్చుచేసి నిర్మాణం చేపట్టడంలో ఆలస్యం ఎందుకు జరిగిందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే తలచుకుంటే కమాన్ నిర్మాణం వ్యయానికి సంబంధించి సదరు నిర్మాణదారుడికి ఒకే సారి డబ్బు చెల్లించగల సత్తా ఉందన్నారు. కానీ అలా చేయకుండా నిర్మాణంలో ఆలస్యం చేస్తే ప్రజలు సార్..కమాన్ నిర్మాణం ఏమైంది.. జర..చూడండి సార్.. అని బ్రతిములాడుకునే పరిస్థితికి తీసుకెళ్లాడని తెలిపారు. స్థానిక ఫిరోజ్ గూడా నివాసితులు అందరికీ ఈ విషయం తెలుసునని అన్నారు. ఇది నిజమా కాదా, ఎమ్మెల్యే చెప్పాలి అని ప్రశ్నించారు. స్థానిక ప్రజలు గానీ, లేక ఇంకా వేరే ఏ ప్రజలైనా సరే ఒక్కసారి ఆలోచించండి.. ఎమ్మెల్యే దగ్గర డబ్బులు లేవా? ఉన్నాయా? డబ్బులు లేక పోతే మరి ఎందుకు సొంత నిధులతో నిర్మిస్తానని మాట ఇచ్చావు, డబ్బులు ఉంటే మరి ఒకేసారి పేమెంట్ చేస్తే సరిపాయె, చకచకా పనులు పూర్తి అయి ఒక మూడు నెలల లోపాలనే కమాన్ నిర్మాణం పూర్తి అయి ఉండేది, ఇప్పుడు ఏకంగా రెండు సంవత్సరాలు పట్టింది. ఇదంతా ప్రజలు గమనించరు అనుకుంటున్నారా?

## కీసరి బిక్షపతి కి, బాధిత కుటుంబాలకు పరామర్శ

మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ ఆధ్వర్యంలో

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 7. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**

మహబూబాబాద్ జిల్లా, మంగళవారం రోజున గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని శివాలయం వీధి నివాసి కీసరి బిక్షపతి, బంజర బోయిన సులోచన లు అనారోగ్యంతో, ప్రమాదవశాత్తు గాయాలైన దోమ ఎల్లమ్మ ను, ప్రమాదవశాత్తు చేయి విరిగిన బందెల కేతమ్మ ల స్వగృహాలకు వెళ్లి, పరామర్శించి,



వారిరువురి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చి, ఆర్థిక సహాయాన్ని అందజేసిన, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. వారితో పాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, మండల నాయకులు ఓర్సు బిక్షం, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండి. రసూల్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి సరికాదు - మాజీ ఎంపీ నామ

-సుప్రీం కోర్టు సీజేఐ పై దాడి పట్ల మాజీ ఎంపీ నామ ఖండన

**(తెలంగాణ పత్రిక అక్టోబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

ఖమ్మం/హైదరాబాద్, అక్టోబర్ 7 : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి సంఘటనను బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. న్యాయవ్యవస్థపై దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చ తెస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలు సరికాదన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వంటి ఉన్నత హోదాలో ఉన్న వ్యక్తిపై దాడి ప్రయత్నం జరగడం ఆందోళనకరమని నామ అన్నారు. ప్రజల



న్యాయహక్కులను కాపాడే న్యాయమూర్తులపై దాడి ప్రయత్నం దేశ ప్రజాస్వామ్య గౌరవాన్ని దెబ్బతీసిన చర్యగా అభివర్ణించారు. దాడి యత్నం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. న్యాయమూర్తుల భద్రతను మరింత పటిష్టపరిచి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం నిలబెట్టడంలో ప్రభుత్వం, న్యాయవర్గాలు, ప్రజాసంఘాలు సమన్వయంతో ముందుకు రావాలని నామ పేర్కొన్నారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడిని రాజ్యాంగం పైన దాడి

-కామారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరణ

**కామారెడ్డి, అక్టోబర్ 07 ( తెలంగాణ పత్రిక)**

సీజేఐ బిఆర్ గవయ్ పై దాడి యత్నన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఇది ముమ్మాటికి రాజ్యాంగంపై దాడియే అని నంద రమేష్ అధ్యక్షులు అన్నారు.బార్ అసోసియేషన్ కామారెడ్డి సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై న్యాయవాది ముసుగు ఒక సనాతన వాది కోర్ట్ హాల్ లో న్యాయవాదులందరూ చూస్తుండగా దాడికి యత్నించడం అత్యంత హేయమైన దుర్మార్గమైన చర్య దీన్ని కామారెడ్డి జిల్లా బార్ అపోసియేషన్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఆ దాడి స్వతంత్ర్య న్యాయ వ్యవస్థ మీద దాడి మాత్రమే కాదు.భారత రాజ్యాంగపై దాడి అని ఈ సందర్భంగా తెలియజేస్తూన్నాం అని అన్నారు. నంద రమేష్




అధ్యక్షులు బార్ అసోసియేషన్ కామారెడ్డి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై న్యాయవాది ముసుగు వేసుకున్న ఒక సనాతన వాది కోర్టు హాల్లో న్యాయమూర్తులు అందరూ చూస్తుండగా దాడికి యత్నించ్చాడు అత్యంత హేయమైన దుర్మార్గమైన చర్య దీన్ని కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తూ విధులు బహిష్కరించడం జరిగింది. ఆ దాడి స్వతంత్ర న్యాయ వ్యవస్థ మీద దాడి మాత్రమే కాదు భారత రాజ్యాంగం పై దాడి అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు. రాజ్యాంగం కొనసాగిస్తున్న కొన్ని పార్టీలు సంస్థలు భారత రాజ్యాంగాన్ని గౌరవించడం అమలు చేయడం వారికి ఇష్టం లేనట్టుగా ఈ చర్య మరోసారి రుజువు చేసింది. కావున సనాతనవద దుష్టశక్తులను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఎదుర్కొని ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని ప్రజలందరికీ ఈ సందర్భంగా కోరుతున్నాము ఈ రోజు జిల్లాలోని కోర్టు విధులను బహిష్కరిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్ సీనియర్ నాయకులు జగన్నాథం , శంకర్ రెడ్డి , వెంకట్రామిరెడ్డి , క్యాతం సిద్ధిరాములు , ఆజాద్ , మురళి , సురేందర్ రెడ్డి , గోవిందరావు , వేణుగోపాల్ వేణుప్రసాద్ , అన్సర్ అలీ , బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజాం ప్రభుత్వంతో పోరాడి అసువులు బాసిన పోరాట వీరుడు అమరజీవి కొమరం భీమ్

-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

**కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 7 (తెలంగాణ పత్రిక)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం:- మంగళవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో అమరవీరుడు కొమరం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజన ఉద్యమ నాయకుడు కొమరం భీమ్ గిరిజన గోండితెగకు చెందిన కొమరం చిన్ను, సోంబాయి దంపతులకు 1901 అక్టోబర్ 22న ఆసిఫాబాద్ తాలూకా, సంకెపల్లి గ్రామంలో జన్మించాడని, కొమరం భీమ్ జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడారని, అడవిని జీవనోపాధిగా చేసుకొని, అన్ని రకాల నిజాం అధికారాలను అనగా న్యాయస్థానాలు, చట్టాలు తోసిపొచ్చాడని, నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడని, పశువుల కాపరులపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా, తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్, భూమి అడవి నీరు మాదే అనే నినాదంతో ఉద్యమించాడని, ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ విరోచితంగా పోరాడి ప్రాణాలు అర్పించిన కొమరం భీం జల్ జంగల్ జమీన్ నినాదానికి ప్రతికగా



నిలిచిపోయాడని అన్నారు. కొండ కోనల్లో, ప్రకృతితో సహజీవనం సాగించే ఆదివాసి ప్రజలకు అడవి పై హక్కు సామాజిక న్యాయములో భాగం అని నినాదిస్తూ, 1928 నుంచి 1940 వరకు రణభేరి మోగించిన కొమరం భీమ్ నిజాం సర్కారు గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడని, 15 ఏళ్ల వయసులో అటవీక శాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా, కొమరం భీమ్ కుటుంబం కెరమెరి ప్రాంతంలోని సుర్దాపూర్ కు వలస వెళ్లిందని, సాగు చేసుకుంటున్న భూమిని సిద్ధికి అనే జమీందారు ఆక్రమించుకోవడంతో ఆవేశం పట్టలేని భీమ్ అతని హతమార్చి అస్సాం వెళ్లిపోయాడని, ఐదేళ్లపాటు కాఫీ, తేయాకు తోటల్లో పనిచేస్తూ గడిపిన భీమ్ తిరిగి కెరమెరి గ్రామానికి చేరుకున్నాడని, నిజము నవాబు పశువుల కాపరులపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా గిరిజనులను ఒక్క తాటిపై నడిపించి ఉద్యమం సాగించాడని, భీమ్ కు కుడి భుజంగా కొమరం సూరు కూడా ఉద్యమంలో పాల్గొన్నాడని, వెడ్మా రాము కూడా బిమ్ కు సహచరుడిగా ఉన్నాడని, నిజాం సైన్యం మీద, అటవీ సిబ్బంది పైన కొమరం భీమ్ కొదమ సింహంలా గర్జించాడని, కుర్దు పటేల్ అనే నమ్మకద్రోహి ఇచ్చిన సమాచారంతో, అర్ధరాత్రి కొమరం భీమ్ స్థావరాలను సైన్యం చుట్టూముట్టగా జోడేఘాట్ అడవుల్లో 1940, అక్టోబర్ 27న అంటే ఆదివాసీలు పవిత్రంగా భావించే ఆశ్వీయూజ శుద్ధ పౌర్ణమి రోజున కొమరం భీం వీరమరణం పొందాడని ఆయన అన్నారు. గిరిజనుల హక్కుల కోసం పోరాడిన కొమరం భీముని స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా ఐటిడిఏ కార్యాలయానికి వచ్చే గిరిజనులకు మన వంతు సహకారం అందించి వారికి చెందవలసిన సంక్షేమ పథకాలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్సిఓ గురుకులం అరుణ కుమారి, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఎస్ ఓ భాస్కర్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, పివిటిజి అధికారి రాజారావు, ఏసీఎంవో రమేష్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, రిటైర్డ్ ఏసిఎంఓ రమణయ్య, కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చైల్డ్ హెల్ప్ లైన్ అవగాహన సదస్సు

గొల్లపల్లి అక్టోబర్ 07 తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన క సదస్సు నిర్వహించారు ఇందులో భాగంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారి సామల రాజేశం మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ అనేది ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 1098 సున్నా నుండి 18 సంవత్సరాలలోపు బాల బాలికల సమస్యలపై పనిచేస్తుందని అలాగే బాల్య వివాహ నిరోధక చట్టం 2006, ఫోక్సొ చట్టం 2012 బాల కార్మికుల నిషేధ చట్టం 1986 చట్టాలపై అవగాహన చైల్డ్ హెల్ప్లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్



జాతీయస్థాయిలో 24 గంటలు అందుబాటులో ఉండి పిల్లల రక్షణ మరియు సంరక్షణ కొరకు పని చేయడం జరుగుతుందని అలాగే అమ్మాయిలకు 18 సంవత్సరాలు పైబడిన తర్వాత అబ్బాయిలకు 21 సంవత్సరం నిండిన తర్వాత పెళ్లి చేయాలని సూచించారు ఒకవేళ తక్కువ వయసు ఉన్నటువంటి పిల్లలకి పెళ్లి చేసినట్లయితే శారీరక సమస్యలు మానసిక సమస్యలు వస్తాయని బాల్య వివాహాలు చేయరాదని పిల్లలను చట్ట ప్రకారం దత్తాత తీసుకోవాలని తెలిపారు బాల్య వివాహ నిర్మూలనకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు ఈకార్యక్రమంలో డాక్టర్ వై, శ్రీకాంత్, సూపర్వైజర్లు నరేందర్,శారద, సత్యనారాయణ, స్టాఫ్ నర్స్ జ్యోతి రాణి,పోచమ్మ, ఎన్, లత,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యాయమూర్తి గవాయి పై దాడి హేయమైన చర్య







-దాడి చేసిన లాయర్ పై దేశద్రోహి కేసు నమోదు చేయాలి

-న్యాయమూర్తి గవాయి పై దాడి పట్ల జర్నలిస్టులు తీవ్రంగా ఖండిస్తున్నాం

-తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కొప్పుల రమేష్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 7 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని, పోస్ట్ ఆఫీస్ ఏరియాలో గల అంబేద్కర్ విగ్రహం నందు, దళిత సంఘాల ఆధ్వర్యంలో, నిరసన కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కొప్పుల రమేష్ పాల్గొని మాట్లాడుతూ, సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం, న్యాయవ్యవస్థ గౌరవం కోసం ప్రజలు సామాజిక ఉద్యమ కారులు, ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చినారు, భారత సుప్రీంకోర్టు దళిత ప్రధాన న్యాయమూర్తి, గవాయిపై జరిగిన అమానుష దానిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం ఇది ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాదు మొత్తం న్యాయ వ్యవస్థ పై మరియు రాజ్యాంగ విలువలపై జరిగిన ఘోరమైన దాడి అని మేము ఖచ్చితంగా అభివర్ణిస్తున్నాము, ఇలాంటి దాడులు పునరా వ్రతం కాకుండా, దాడి చేసిన లాయర్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని, లాయర్ వృత్తి నుంచే తొలగించాలని, నాయ వ్యవస్థకు రక్షణ లేకుండా పోయిందని, ఇలాంటి దాడులు , భారతదేశంలో గాని, ఆయా రాష్ట్రాల్లో గాని, చట్టాన్ని సవరణ చేయాలని, ఈ సందర్భంగా, జర్నలిస్టులు ముక్త కంఠంతో ఖండిస్తున్నాము, ఈ యొక్క కార్యక్రమంలో బొమ్మెర శ్రీనివాస్ మాదిగ, మందిని లక్ష్మి, వానపాకుల రాంబాబు, ఎర్ర కామేష్, పూసపాటి శ్రీను, అంతోటి నాగేశ్వరరావు, అంతోటి పౌలు, పూల రవీందర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

-స్థానిక సంస్థ ఎన్నికలలో బిసి రిజర్వేషన్లలో ఎ.బి.సి.డి వర్గీకరణ చేయాలి

-వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్

తుర్కయంజాల్ మునిసిపాలిటీ అక్టోబర్ 07 తెలంగాణ పత్రిక):-

వడ్డెరులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి అని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ అన్నారు .మంగళవారం రంగారెడ్డి జిల్లా, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో రాగన్నగూడలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ హాజరై మాట్లాడుతూ



స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ లలో ఎ.బి.సి.డి వర్గీకరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వడ్డెర వృత్తిదారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని,ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరారు.వడ్డెర వృత్తిదారులకు లోన్లు,ప్రమాద భీమా కల్పించాలని డిమాండ్ చేశారు.50 సంవత్సరాలు దాటిన వడ్డెర వృత్తిదారులకు ఫింఛన్లు మంజూరు చేయాలని అన్నారు.వడ్డెర వృత్తిదారులకు 5కోట్ల వరకు ఎలాంటి ఇఎండి లేకుండా కాంటాక్ట్ పనులలో 30 శాతం పనులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.క్వార్రీలపై,గుట్టలపై పూర్తిహక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ,సోషల్ మిడియా రాష్ట్ర కన్వీనర్ దేరంగుల రామకృష్ణ,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇరుగదిండ్ల కురుమయ్య,నాయకులు దేరంగుల బాలకృష్ణ,యాదగిరి,తన్నీరు సైమన్,ముద్దంగుల చిన్నయ్య,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## చదువు తప్ప ఈలోకంలో విలువైంది ఏదీ లేదు-వారంలో 2 సార్లు రాగిజావ విద్యార్థులకి అందివ్వండి-డి.ఈ.ఓ

-పదవ తరగతి విద్యార్థులు లక్ష్యాలను అధిగమించేలా కష్టపడి చదవాలి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 7 తెలంగాణా పత్రిక:-

చదువు తప్ప ఏది ఈ ప్రపంచంలో విలువైనది కాదు అంటూ 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి తగు సలహాలు, సూచనలు చేసారు. విద్యార్థులందరూ ఉన్నత లక్ష్యాలను చేరుకునే లాగా కష్టపడి ఇష్టంగా చదవాలని డి.ఇ.ఓ దర్శనం భోజన్న వారిని ఉద్దేశించి మాట్లాడారు. నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న లక్ష్మణచాంద మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. తను మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి వారం స్లిప్ టెస్టులు నిర్వహించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులందరితో సమావేశం ఏర్పాటు చేసి అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం తరగతులు



నిర్వహించాలని, పీటీఎమ్ మీటింగ్ ను విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించి విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం మంచిదన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలును సక్రమంగా నిర్వహించాలని రాగి జావా అందుబాటులో ఉన్నందున వారంలో రెండు రోజులపాటు ప్రత్యేకంగా కేటాయించి అమలు చేయాలన్నారు. దాంతో విద్యార్థులందరూ పౌష్టిక ఆహారం అందడంతో పాటు ఆరోగ్యంగా ఎదిగేందుకు రాగి జావ దోహదపడుతున్నారు. అనంతరం పాఠశాలకు



సంబంధించిన పలు రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు, ఫార్మేటివ్ 1మరియు 2 స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లో నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆర్. అశోక్ వర్మ, మండల తహసిల్దార్ శ్రీలత, మండల అభివృద్ధి అధికారి రాధ, సెక్రెటరీ రాజు వర్మ, పంచాయతీ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు, సి ఆర్ పి సుధాకర్ పాల్గోన్నారు.

# శివంపేట మండలం లో వివిధ పాఠశాలలు పర్యటించి

-జిల్లా విద్య అధికారి రాధాకృష్ణ

-మండల విద్యాధికారి బుచ్చయ్య నాయక్

శివంపేట/తెలంగాణ పత్రిక 07

శివంపేట మండలం లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచే కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాధికారి రాధా కిషన్ మరియు అకాడమిక్ మానిటర్ అధికారి సుదర్శన్ మూర్తి , నవీన్ , రాజు సి ఎస్ ఎఫ్ ఫౌండేషన్ సభ్యులు సిరి ఆదిత్య ,మండల విద్యాధికారి బుచ్చానాయక్ తో కలిసి వివిధ పాఠశాలలో పర్యటించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు తెలుసుకున్నారు. అందులో భాగంగా ప్రాథమిక పాఠశాల దొంతి, హనుమాన్ నగర్ ,చెంది, పిల్లుట్ల, కొంతనపల్లి, దంతానపల్లి ఉన్నత



పాఠశాలలను సందర్శించారు. విద్యార్థుల విద్య తెలుసుకొనుటకై విద్యార్థులకు డిక్టేషన్ చెప్పడం మరియు వారి చేత రాయించడం పిల్లలకు చదివించడం గణితంలో చతుర్విధ ప్రక్రియలుపరిశీలించారు.చదువులో వెనుకబడిన విద్యార్థుల పైన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయిని పెంచాలని లేనిపక్షంలో ఉపాధ్యాయుల పైన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మండల విద్యాధికారి బుచ్చ నాయక్ మాట్లాడుతూ మధ్యాహ్నం మూడు గంటల తర్వాత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేశారు.విద్యా ప్రమాణాల అవశ్యకతను జిల్లా విద్యాధికారి రాధాకృష్ణన్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి




సంగారెడ్డి అక్టోబర్ 07 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

వాల్మీకి జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి అశోక్ పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ మాట్లాడుతూ, వాల్మీకి రచించిన రామాయణం సత్యం, అహింసను బోధిస్తుందని, ఆయన మార్గంలో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రఘునందన్ రావు పాల్గొన్నారు.ు

## రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు భారీ ఏర్పాట్లు

-అక్టోబర్ 16, 17, 18 తేదీలలో వాలీబాల్, కబడ్డీ పోటీలు

-మూడు రోజులపాటు పటాన్చెరులో క్రీడా సంబరాలు



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 7 తెలంగాణ పత్రిక

పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో అక్టోబర్ 16, 17, 18 తేదీలలో జరగబోయే 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడల కోసం భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మేరకు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం మైత్రి స్పోర్ట్స్ క్లబ్ భవనంలో వివిధ శాఖల అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ నిర్వహణకు పటాన్చెరును కేంద్రంగా ఎంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా, ప్రభుత్వం సమ్మతించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అండర్-17 బాలుర వాలీబాల్, అండర్-14 బాలురు, బాలికల కబడ్డీ పోటీలు మైత్రి మైదానంలో మూడు రోజులపాటు జరుగనున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి సుమారు 420 మంది క్రీడాకారులు, 200 మంది వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొనబోతున్నారని వివరించారు. వీరందరికీ మూడు రోజులపాటు వసతి, భోజన సదుపాయాలు, బహుమతులు సొంత నిధులతో అందిస్తున్నట్లు తెలిపారు.అదే విధంగా రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లను జాతీయ స్థాయి పోటీలకు కూడా సొంత నిధులతో పంపనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. పటాన్చెరును రాష్ట్ర, జాతీయ క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు.క్రీడల నిర్వహణ కోసం పోలీస్, మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్య, విద్యుత్ శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మూడు రోజులపాటు జరగబోయే రాష్ట్ర స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని అందరినీ కోరారు.

## పాఠశాలలను అకస్మిక తనిఖీ చేసిన డీఈఓ రమేష్ కుమార్

తెలంగాణ పత్రిక



చారకొండ మండలాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అల్లాపూర్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జూపల్లి పాఠశాలలను నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న తరగతి గదులను, పాఠశాల పరిసరాలు, వంట గదులను తనిఖీ చేశారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం ను కూడా పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును పరిశీలించి ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించేందుకు కృషి చేయాలని సూచించారు.విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచేలా ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అలాగే తరగతి గదిలో విద్యార్థులకు గణిత సబ్జెక్టులపై బోధన చేసి విద్యార్థులకు గణితంలో మేలుకోలను నేర్పించారు. గణితం పై ఆసక్తిని పెంచేలా ఉపాధ్యాయులు ప్రయోగాత్మకంగా బోధనా పద్ధతులు చేపట్టాలని సూచించారు. డిఇఓ రమేష్ కుమార్ వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు ఉన్నారు.

# గులాబీ జెండా ఎగరడం ఖాయం



కొడకండ్ల అక్టోబర్ 7(తెలంగాణ పత్రిక):

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో కొడకండ్ల మండలంలో గులాబీ జెండా ఎగురడం ఖాయమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు సింధె రామోజీ అన్నారు. మండలంలోని పలుగ్రామాల్లో స్థానిక నాయకులు,కార్యకర్తలతో ఆయన అధ్యక్షతన మంగళవారం సన్నాహక సమావేశాలు నిర్వహించారు. మండలంలోని లక్ష్మక్కపెల్లి,పెద్దబాయి తండ, రామన్నగూడెం, బోడోనికుంట తండ, చెరువు ముందు తండ,నీలిబండ తండ, మొండ్రాయి, గిర్నీతండ, మైదం చెరువుతండ, రామవరం, రామేశ్వరం గ్రామాల్లో బీఆర్ఎస్ గ్రామపార్టీ ఆధ్వర్యంలో ఎంపీటీసీ క్లస్టర్ గ్రామాల్లో జడ్పీటీసీ,ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింధె రామోజీ మాట్లాడుతూ స్థానికసంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు.అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికీ తిరుగుతూ కార్డులను పంచి ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను చూపించి ఈ హామీలు ఏమైయ్యాయి అని నిలదీయాలని దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జిలు పేరం రాము, ధీకొండ వెంకటేశ్వర్రావు, దికొండ రమేష్, దారావత్ జ్యోతి, కాటూరి కృష్ణమూర్తి, మేటి సోమరాములు,కే సత్య నారాయణ, జక్కుల ప్రభాకర్, చెంచు రాజిరెడ్డి,దేశగాని సతీష్, బీఆర్ఎస్ ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, లాలు, సోమ్లా, సేవియా, కనకయ్య, వెంకన్న, యాకుబ్, కిషన్ నాయిక్, మాజీ సర్పంచ్ లు పుస్కూరి శోభ సంపత్ రావు, సునీత రమేష్, సోమాని, రమాదేవి సోమాని, మహేష్, రాజ్ కుమార్, స్థానిక నాయకులు యూత్ సోషల్ మీడియా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రబింద్ర ప్లే స్కూల్ వాల్మీకి జయంతి



ముధోల్,07అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని రబింద్ర ప్లే స్కూల్ లో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్లే స్కూల్లో వాల్మీకి మహర్షి చిత్ర పటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ... వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించారని అన్నారు. విద్యార్థులకు ఆయన జీవిత చరిత్రను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెరుల అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

– రాష్ట్ర వడ్డెర సంఘం సీనియర్ ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం

యాచారం అక్టోబర్ 07 (తెలంగాణ పత్రిక):-



స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెరుల అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి అని రాష్ట్ర వడ్డెర సంఘం సీనియర్ ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం అన్నారు. మంగళవారం తెలంగాణ వడ్డెర సంఘం, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దండగుల వెంకటరమణ అధ్యక్షతన యాచారం మండల కేంద్రంలో డిఎస్ఆర్ గార్డెన్ లో రౌండ్ టేబుల్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం మాట్లాడుతూ రాష్ట్రంలో జడ్పిటిసి, ఎంపిటిసి,సర్పంచ్,వార్డు సభ్యులుగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. జిల్లా అధ్యక్షులు దండుగుల వెంకటరమణ మాట్లాడుతూ యాచారం మండలంలో 4 వేల వడ్డెరుల ఓట్లు ఉన్నాయని అన్నారు. 5 పెద్ద గ్రామ పంచాయతీలలో వార్డు సభ్యులు, ఎంపీటీసీ, సర్పంచిగా ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో వడ్డెరులు ఎక్కడ పోటీ చేసిన సరే రంగారెడ్డి జిల్లా తరపున వారికి పూర్తిగా మద్దతు తెలియజేస్తాం అన్నారు. అనంతరం వికలాంగుల మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్ మాట్లాడుతూ యాచారం మండలం జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున, మండలంలో ఉన్న వడ్డెరులందరూ తన గెలుపునకు కృషిచేసి మద్దతు తెలుపాలనికోరారు. ఈ యొక్క కార్యక్రమంలో దేరంగుల సత్యం,మాజీ ఎంపీటీసీ శంకర్,వరికుప్పల సుధాకర్, మాజీ సర్పంచ్ మల్లేష్, దేరంగుల పాండు, గణేష్, రాఘవేందర్, వెంకటేష్,కృష్ణ,స్వామి,హరికృష్ణ,శ్రీశైలం,మల్లేష్,అంజయ్య,శ్రీశైలం,నరసింహ, శ్రీనివాస్,ఈశ్వర్,పాండుతదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ విస్తరణ పనులు పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ ఎం. హరిత
-వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష
-భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనుల పరిశీలన

వేములవాడ, అక్టోబర్,07, తెలంగాణ పత్రిక.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు.ముందుగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కలెక్టర్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు కలెక్టర్ కు ఆశీర్వచనం చేశారు. వారికి ఆలయ ఈఓ రమాదేవి ప్రసాదం అందజేశారు. ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న కట్టడాల కూల్చివేత పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధిపై ఆలయ అతిథి గృహంలో వీటీఏడీఏ, ఆలయ అధికారులు, అర్చకులు, ఆర్ – బీ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ విస్తరణ, అభివృద్ధిపై రూపొందించిన నమూనాను కలెక్టర్ కు క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి విపులంగా వివరించారు. ప్రస్తుతం ఉన్న భవనాల కూల్చివేత పనులు, ప్రణాళిక ప్రకారం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. హరిత మాట్లాడారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు వీటీఏడీఏ ఆద్వర్యంలో శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆలయ విస్తరణకు పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రోజూ వారీగా చేపట్టే పనుల వివరాలు ఇవ్వాలని సూచించారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతి రోజూ ముఖ్యమేనని, ఒక్కరోజు కూడా వృథా చేయకుండా పనులు కొనసాగించాలని తెలిపారు.వచ్చే మేడారం సమ్మక్క – సారలమ్మ జాతరకు ముందు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలలో శృంగేరి పీఠాధిపతులు రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. భీమేశ్వర ఆలయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన. భీమేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అభిషేకం, అన్న పూజ, కోడె క్యూలైన్లో, కౌంటర్స్, ప్రసాదం తయారీ విభాగం ,నిత్య కళ్యాణము, సత్యనారాయణ వ్రతం మండపంతోపాటు పలు ప్రదేశాలను ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. సమావేశంలో ఆర్%డ%బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఆలయ ఈఓ ఎల్.రమాదేవి, క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, ఆర్–బీ ఈఈ నరసింహ చారి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, ఆలయ అర్చకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం 24 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం

-మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూడెల్లి ప్రవీణ్ కుమార్ మాదిగ
-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అవమానంపై ఫైర్
-24 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 7




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై మాదిగ వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. సహచర మంత్రి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలు దళిత వర్గాల గౌరవాన్ని అవమానించడమేనని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూడెల్లి ప్రవీణ్ కుమార్ మాదిగ మండిపడ్డారు. హైదరాబాద్ లో జరిగిన మీడియా సమావేశంలో "మనకు టైమ్ అంటే తెలుసు... జీవితమంటే తెలుసు... వారికేం తెలుసు ఆ దున్నపోతు గానికి" అంటూ పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. "మా జాతి బిడ్డ, మాదిగ సమాజానికి గౌరవప్రదంగా నిలిచిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యల భావిస్తున్నాం పొన్నం ప్రభాకర్ స్వయంగా మాదిగ వర్గానికి చెందిన సహచర మంత్రిని పక్కన కూర్చోవడానికే ఇబ్బంది పడటం బాధాకరం, దురదృష్టకరం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంతెన స్వామి హెచ్చరిస్తూ "పొన్నం ప్రభాకర్ గెలుపులో మాదిగ వర్గం కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు అదే వర్గాన్ని అవమానించడం అంగీకారయోగ్యం కాదు.వెంటనే పత్రికా సమావేశం పెట్టి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలి లేనిచ ో కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపడతాం అని తెలిపారు. మాదిగ హక్కుల దండోరా కార్యకర్తలు పొన్నం ప్రభాకర్ తీవ్ర నినాదాలు చేశారు. "మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను అవమానించడం కాదు. మొత్తం మాదిగ జాతినే అవమానించడం జరిగింది. మాదిగలకు డబ్బులు, పదవులు ముఖ్యం కాదనీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తన సహచర మంత్రిని ఇలా దూషించడాన్ని పక్కనే ఉన్న రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ చూస్తూ ఉండడం విడ్డూరమని ఎద్దేవా చేశారు.మంత్రి వివేక్ మాట్లాడితే చూస్తూ ఊరుకుంటారని ప్రశ్నించారు.

# నాలుగు కేజీల గంజాయిని రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన ఎస్సై యుగంధర్ రెడ్డి

-చట్టం నిద్రపోదు, క్రమం తప్పినవారిని ఎప్పటికైనా అందుకుంటుంది
-న్యాయానికి దొంగ దారి లేదు – నేరం చేసినవాడు ఎప్పటికైనా పడతాడు
-వనపర్తి జిల్లా డీస్పీ వెంకటేశ్వర్ రావు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 07 పెబ్బేరు



భారీ మొత్తంలో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పెబ్బేర్ బస్టాండ్ లో పట్టుపడ్డాడు మల్లేష్ ప్రభు. పెబ్బేర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి రవాణా మార్గం ద్వారా సప్లై చేస్తున్న వ్యక్తి పెబ్బేర్ రూట్లో వెళ్తున్నాడిని సమాచారం అందిన వెంటనే పెబ్బేర్, రవాణా కూడలిలో బస్టాండ్లలో సోదాలు నిర్వహించగా సుమారు సాయంత్రం 5 గంటలకి అనుమానిత వ్యక్తిని పెబ్బేర్ బస్టాండ్ లో పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 4%న్స్ర% ల గంజాయిని స్వాదిన చేసుకోవడం జరిగింది. ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లా డిఎస్పి వెంకటేశ్వర్ రావు ప్రెస్ మీట్ లో తెలిపిన వివరాల ప్రకారం మల్లేష్ ప్రభు అనే వక్తి బెంగళూరులో ఒక ట్రావెల్స్ బస్సు డ్రైవర్ పని చేస్తున్నాడు అక్కడే అతనికి ఒక సహ డ్రైవర్ దిలీప్ కాలే అనే వక్తి పరిచయమయ్యాడు దిలీప్ కరాలే గత రెండు సంవత్సరాలుగా మోహన్, అర్జున్ రాష్టం ఒడిశా, వద్ద నుండి గంజా కొనుగోలు చేసి, చిన్న చిన్న ప్యాకెట్లుగా అమ్మి లాభాలు పొందుతున్నాడని తెలిపాడు. దిలీప్ కాలే ఈ వ్యాపారం చేయమని మల్లేష్ ప్రభుకు సూచించగా, అప్పులలో ఉన్న మల్లేష్ ప్రభు అంగీకరించాడు. ఆ తరువాత ఇద్దరూ కలిసి ఒడిశా నుండి గంజా కొనుగోలు చేసి, బెంగళూరులో అవసరం ఉన్న వారికి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి అమ్ముతూ సులబంగా డబ్బులు సంపాదించడం మొదలు పెట్టారు . అదే క్రమంలో తేదీ 05.10. 2025 రోజు మల్లేష్ ప్రభు, దిలీప్ కాలే ఇద్దరూ కలిసి ఒడిశాకు వెళ్లి అక్కడ నాగలూరు గ్రామం, కలిమెల, మాల్కంగిరి జిల్లాలో మోహన్, అర్జున్ వద్ద నుండి 4 కేజీల గంజాని కొనుగోలు చేశారు. దిలీప్ కాలేకు పని ఉందని చెప్పి ఆ గంజా ప్యాకెట్లను బెంగళూర్ కి తీసుకెళ్ళమని మల్లేష్ ప్రభు కు చెప్పడంతో నిన్న తేదీ 06.10. 2025 మల్లేష్ ప్రభు ఆ గంజా ప్యాకెట్లను తన బ్యాగ్ లో వేసుకొని ఎవరికి అనుమానం రాకుండ ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తు ఒకే బస్సులో వెళితే అనుమానం వస్తుందని బస్సులు మారుతూ హైదరాబాద్ నుంచి ఒక బస్సులో పెబ్బేరు, వచ్చి బస్ స్టాండ్ లో దిగి, కర్నూల్ వరకు ఇంకో బస్సు ఎక్కడానికి ఎదురు చూస్తుండగా ఎస్సై యుగంధర్ రెడ్డి టీం వెళ్ళి అతన్ని అదుపులోకి తీసుకున్నారు అన్ని జిల్లా డీస్పీ వెంకటేశ్వర్ రావు వివరణ ఇచ్చారు. ఎస్పీ రావుల గిరిధర్, సూచనలతో, డీస్పీ వెంకటేశ్వర్ రావు పర్యవేక్షణలో కొత్తకోట సిఐ ఎం.రాంబాబు ఆద్వర్యంలో దర్యాప్తులో భాగంగా నేరస్తున్ని అరెస్టు చేసి కోర్ట్ లో హాజరు పరచడం జరుగుతుంది, పెబ్బేర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ యుగేందర్ రెడ్డి తెలిపారు.

# ఖమ్మం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా

-గుత్తా వెంకటేశ్వర్లు నియామకం

అక్టోబర్ 7 రఘునాధపాలెం మండలం (తెలంగాణ పత్రిక)



ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం చిమ్మపుడి గ్రామ వాస్తవ్యులు గ్రామ మాజీ ఉప సర్పంచ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుత్తా వెంకటేశ్వర్లు ఖమ్మం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా నియామకం ఈ కార్యక్రమంలో గుత్తా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని నాకు ఇచ్చిన ఈ బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తానని బిజెపి అధిష్టానం నా సేవలను గుర్తించి నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడానికి సిద్ధంగా ఉన్నారని నా సొంత గ్రామంలో పేద ప్రజల కోసం కులాలకు మతాలకు అతీతంగా ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ సమాజ సేవలో ఒక పౌరుడిగా గ్రామ అవసరాలు గ్రామ ప్రజలకు సేవ చేసే భాగ్యం నాకు దొరికినందుకు నా గమ్యం సేవే మార్గం సేవే నా దైవం నా లక్ష్యం అని నా సేవలకు అధిష్టానం నన్ను గుర్తించి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు బిజెపి జిల్లా అధిష్టానానికి నా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ రాబోయే రోజుల్లో బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని గుత్తా వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు.

# పెబ్బేరు సంత స్థలానికి శాశ్వత పరిష్కారం చూపాలి

- 30 పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరితగతిన ప్రారంభించాలి
- రోడ్ల విస్తరణ పనులు పూర్తి చేయాలి
- వనపర్తి గడ్డపై జడ్పీ ఛైర్మన్ పీఠం మాదే
- బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 07:

పెబ్బేరు పట్టణం గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన తరువాత చాలా సమస్యలతో సతమతమవుతుందని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పెబ్బేరు పట్టణంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పెబ్బేరు సంత ద్వారా వారానికి రూ. 6.36 లక్షల మేర వచ్చే ఆదాయం ద్వారా పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టేవారని, సంత స్థలం వివాదం కోర్టు పరిధిలో ఉండటంతో పట్టణ అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సంత స్థలానికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. నాలుగు నెలల క్రితం పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 30 పడకల ఆసుపత్రి కోసం ఎమ్మెల్యే మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు కాని సదరు కాంట్రాక్టరు ఇప్పటిదాకా నిర్మాణ పనులు మొదలుపెట్టలేదని, ఎన్నో ఏళ్లుగా తీరని కలగా ఉన్న 30 పడకల ఆసుపత్రికి కాంగ్రెస్ ప్రభుత్వం మోక్షం కల్పించినా నిర్మాణానికి నోచుకోవడం లేదని, కనుక ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి పెబ్బేరు సమీప మండలాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేలా చూడాలని కోరారు. పెబ్బేరు పట్టణంలో రెండేళ్ల కిందట ప్రారంభించిన వనపర్తి రోడ్డు విస్తరణ పనులు నేటికీ పూర్తికాకపోవడం శోచనీయమని, అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా నిధులు పుష్కలంగా ఉన్నా కొందరు పలుకుబడి ఉన్న ఇళ్ల యజమానులు తమ ఇళ్లను తొలగించుకోకపోవడంతో వారితో అధికారులు గట్టిగా మాట్లాడలేక రోడ్డు విస్తరణ పనులను నిలిపివేశారని, ఒక సైడు మాత్రమే వేసి మరో వైపు వేయలేకపోతున్నారన్నారని, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టరు వెంటనే స్పందించి పనులను ప్రారంభించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ జీవో ఇచ్చిందని, అది కోర్టులో కేసు నడుస్తోందని, కోర్టు తీర్పు ఏదైనా సరే బీసీలకు 42% రిజర్వేషన్ మాత్రం తొలగిస్తే బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని, ఈసారి వనపర్తి గడ్డపై జడ్పీ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, శ్రీరంగాపూర్ మండల అద్యక్షుడు ధర్మేంద్ర సాగర్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు చెలిమిల్ల రామన్ గౌడ్, రమేష్, యశ్వంత్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేత

- రోజువారి కూలీలకు అండగా ఉండాలి
- ఎన్ సీ సంతోష్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ, అక్టోబర్ 07, తెలంగాణ పత్రిక:

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ కు మంగళవారం వైశ్య సంఘం నాయకులు ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేసిన సిద్దిపేటజిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు వందలాది శ్రామికులు సరియైన ఉపాధి అవకాశాలు లేక, ఉన్న కాస్త కొద్దో గొప్పో అవకాశాలు లోకల్ నాన్ లోకల్ తగాదాలతో మంచి నైపుణ్యం ఉన్న మాట్లాడే శక్తి లేఖ వెనక బడుతున్నారని, రోజు గడవడమే కష్టంగా మారుతు ఒదని దృష్టికి రావడంతో మున్సిపల్ కమీషనర్ ను కలిసి ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని వివిధ ఎన్ జి ఓ సంఘాలతో మాట్లాడి అలాగే ప్రభుత్వం నుండి ఉన్నటువంటి టి ఏ ఎస్ కే అర్గనైజేషన్ ద్వారా రోజువారీ శ్రామికుల డేటా వారి నైపుణ్యాన్ని ( ప్లంబర్, ఎలక్ట్రీషియన్, మేస్త్రి, లేబర్ ) పెంచి అలాగే వారికి డిజిటల్ సాక్షరత నైపుణ్యాన్ని జోడించి అట్టి వివరాలు అన్ని పొందు పరిచి పి పి పి (పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్షిప్) ద్వారా సెంట్రలైజ్ సిస్టం ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా శ్రామికుల నైపుణ్యాన్ని ప్రజలు వినియోగించుకునే విధంగా చేస్తే అటు మునిసిపాలిటికి, శ్రామికులకి ఇటు ప్రజలకు లబ్ది చేకూరె అవకాశం ఉంటుందని, కమిషనర్ బాలకృష్ణకు వినతి పత్రం అందజేయడం జరిగిందని, అలాగే గజ్వేల్ లో అంత్యేస్టి ఏర్పాటుకు మున్సిపల్ అథారిటీ నుండి సహకారం అందివ్వాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు రాజారామ్, మాజీ కౌన్సిలర్ చందు,షిరిడి సాయిబాబా ఆలయ బాధ్యులు అమరేందర్, వైశ్య పెద్దలు అత్తెల్లి లక్ష్మయ్య, నేతి శ్రీనివాస్, కైలాస ప్రభాకర్, అయిత సత్యం, దొంతుల సత్యనారాయణ, గౌడ సంఘము యువ నాయకులు బొజ్జ రవి, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, సభ్యులు నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజా సమస్యల కోసం కృషి చేస్తున్న సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (అక్టోబర్ 7)

కమలాపూర్ మండల పరిధిలో ఉన్న గ్రామాలలో జెడ్పిటిసి తో పాటు ఎంపిటిసి స్థానాలకు సిపిఐ అభ్యర్థులను ఆదరించి గెలిపించుటకు ప్రజల సహకరించగలరని కమలాపూర్ మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వంద సంవత్సరాలు నుండి భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం కృషి చేస్తున్నస్థానిక సంస్థల ఎన్నికలల్లో గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న రైతుల, వ్యవసాయ కూలీల, కార్మికుల, విద్యార్థి మహిళ యువజన సమస్యలు అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం విద్యా వైద్యం కోసం పేదవారికి ఇండ్ల స్థలాలు కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు చేస్తూ సమస్యల పరిష్కారం కోసం అధికార ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుపోయి కృషి చేస్తున్న కృషి చేస్తున్న సిపిఐ పార్టీ జెడ్పిటిసి మరియు ఎంపిటిసి స్థానాలకు పోటీ చేస్తున్న వారిని ప్రజలు ఆదరించి గెలిపించాలని అయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ మండల కార్యదర్శి నకిర్త ఓదెలు,ఉట్కూరు రాములు, ఏఐటీయూసీ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, కర్రే లక్ష్మణ్, ధర్మల రామ్మూర్తి, కొలుగోరు బాల రాజు, నిమ్మల మనోహర్, బొజ్జం లక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# రామాయణ మహాకావ్యంతో ధర్మ మార్గాన్ని చూపిన మహనీయులు వాల్మీకి మహర్షి

- నీతి మార్గంలో నడవడమే వాల్మీకి మహర్షికి మనం ఇచ్చే నిజమైన నివాళి
- మహర్షి వాల్మీకి జీవితం ప్రతి మనిషిలో మార్పుకు ప్రేరణ
- సంస్కృత సాహిత్యంలో ప్రసిద్ధ కవి, రామాయణం మహాకావ్య రచయిత ఆదికవి వాల్మీకి
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్




తెలంగాణ పత్రిక జిల్లా వనపర్తి అక్టోబర్-07:

వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మనిషి జీవనానికి మార్గదర్శక గ్రంథమని, ఆయన చూపిన సత్యం, ధర్మం, కర్తవ్య మార్గాలు నేటి సమాజానికి కూడా ప్రేరణ కలిగిస్తాయని మహర్షి వాల్మీకి తొలుత దొంగగా జీవనం సాగించినప్పటికీ, తన గురువు బోధనల ద్వారా ప్రేరణ పొంది, పశ్చాత్తాపంతో సద్గుణమార్గం వైపు మళ్లారు. ఆత్మశోధన ద్వారా మహానుభావుడిగా మారి, మనందరికీ ఆదర్శప్రాయమైన రామాయణం అనే గ్రంథాన్ని రచించారని అన్నారు. మన మనసు మారితే ఎవరైనా మహానుభావులుగా ఎదగగలరని తెలిపారు. ఆయన చూపిన సత్యం, ధర్మం, నీతి మార్గాల్లో నడుచుకుంటూ సమాజానికి సేవ చేయాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.నీతి మార్గంలో నడవడమే వాల్మీకి మహర్షి కి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ, ఉమా మహేశ్వరావు, కార్యాలయం ఏవో, సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పల నాయుడు, శ్రీనివాస్, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్

ఏటూరునాగారం(ములుగు)అక్టోబర్7 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

సమాచార హక్కు చట్టం పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి సమాచార హక్కు చట్ట వారోత్సవాలలో భాగంగా అధికారులకు నిర్వహించిన శిక్షణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి మాట్లాడుతూ ఈ నెల 5 వ తేదీ నుండి మొదలైన సమాచార హక్కు చట్ట వారోత్సవాలలో భాగంగా ఈ నెల 12 వ తేదీ వరకు అధికారులు సమాచార హక్కు వారోత్సవాలను జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో నిర్వహించాలని




అధికారులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పి.ఐ.ఓ.లు, ఎ.పి.ఐ.ఓ.లు, ట్రైనర్ హమీద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటి ప్రవాహానికి శాశ్వత పరిష్కారం

- బాక్స్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 7( తెలంగాణ పత్రిక )

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీలో 60 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన వరద నీటి ప్రవాహం కొరకు శాశ్వత పరిష్కారం దిశగా బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జిఎచ్ఎంసి, కాప్రా సర్కిల్ డిఈ రూపా, ఏ ఈ శ్రవంతి, స్థానిక కాలనీ వాసులు పరమేష్ రెడ్డి, మధు, రమేష్, ప్రతాప్ రెడ్డి, అశోక్ రెడ్డి, సోమయ్య, సారంగపని స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాగిల్లాపూర్ ప్రజలకు భరోసా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7:

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిలాపూర్ గ్రామస్థులు రాష్ట్ర యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తమ గ్రామంలో ఎదురవుతున్న మౌలిక సదుపాయాల లోపం, రహదారి సమస్యలు, డ్రైనేజ్ వ్యవస్థ లోపాలు తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వారి అభ్యర్థనల పై సానుకూలంగా స్పందించిన కిషోర్ రెడ్డి, సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులను సంప్రదిస్తానని తెలిపారు. ప్రజలతో అనుబంధం కొనసాగిస్తూ గ్రామాభివృద్ధి దిశగా తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. గ్రామస్థులు తమ అభ్యర్థనలకు సానుకూలంగా స్పందించిన కిషోర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఏ సీ పి సబ్బాతి. విష్ణుమూర్తి గ భౌతిక కాయానికి నీలి కండువా కప్పి నివాళులర్పించిన

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల.రవీందర్




కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 7 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుదీర్ఘకాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ, పోలీస్ శాఖ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సంక్షేమం కొరకు సంఘాన్ని స్థాపించి తన వంతు పోలీస్ శాఖలో ఎస్సీ,ఎస్టీ, బీసీలకు జరుగుతున్న అన్యాలను ప్రశ్నిస్తూ ఉన్న డైనమిక్ ఆఫీసర్ ఏసిపి సబ్బాతి. విష్ణుమూర్తి నిన్న అకస్మాత్తుగా గుండె పోటుతో అకాల మరణం చెందడం జరిగింది. ఈరోజు వారి స్వగ్రామము అయినటువంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలంలోని వారి స్వగృహం వద్దకు స్వర్గీయ విష్ణుమూర్తి గారి భౌతిక కాయం చేరగా, విషయం తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల. రవీందర్, విష్ణుమూర్తి గారి భౌతిక కాయాన్ని సందర్శించి, నీలి కండువా కప్పి, పూలమాలలు వేసి,నీలి సలాం తెలియజేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు తరపున తెలియ జేసినారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల అధ్యక్షులు బుడిబుడి. ప్రభాకర్, గంధం. కల్పన, ప్రణీత్ పోతురాజు. రామారావు, తిరుపతి, వి,సాంబయ్య , గడిదేసి. కనక రత్నం, తొగరు. నాగయ్య,పోతురాజు.రమేష్, తదితర మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో నాలుగు పాడి గేదలు మృతి

తెలంగాణ పత్రిక/ అక్టోబర్ 7/ అడవిదేవులపల్లి :



అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని అయ్య వారికుంట సమీపంలో అడవి దేవుల పల్లి గ్రామానికి చెందిన కలకొండ బిక్షం,కొట్ర మట్టయ్య,దాసరి సైదయ్య,రావుల శ్రీనులకు చెందిన 4 పాడి గేదెలు, విద్యుత్ షాక్ గురై మృతి చెందడం జరిగింది. సుమారు 2 లక్షల దాకా ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి నష్టపరిహారం అందేలా చర్యలు తీసు కోవాల నివారు కోరారు.

## ఆర్టీసీ న్యాయవాదిగా రామకృష్ణ



అక్టోబర్ 7 ఖమ్మం టౌన్ (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా కోర్టులో గత 27 సంవత్సరాలగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న ప్రముఖ న్యాయవాది ఉబ్బన రామకృష్ణ ఖమ్మం రీజన్ ఆర్టీసీ కి స్టాండింగ్ న్యాయవాదిగా నియమితులయ్యారు. ఆ మేరకు ఖమ్మం రీజనల్ మేనేజర్ సరిరామ్ నుంచి నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తనకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహిస్తానని తగిన న్యాయం చేకూరుస్తానని అన్నారు. రామకృష్ణ నియామకం పట్ల సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శరత్ కుమార్ రెడ్డి, మాజీ ఏ.పీ.పీ, హరిందర్ రెడ్డి, తవనం శేఖర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి, క్రిస్టోఫర్, మరీదు రామారావు, చంద్రశేఖర్, రెంటాల ఆనంద్, మర్రి ప్రకాష్, పాలవెల్లి వెంకటేశ్వర్లు, దేవరశెట్టి రాము, గోరింట్ల శాంతరావు, నందితా దేవి తదితరులు హర్షం వ్యక్తం చేశారు..

## చల్లపల్లి డివిజన్లో అభివృద్ధి పనులను పరిశీలించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 7( తెలంగాణ పత్రిక )

చర్లపల్లి డివిజన్ పరిధిలోని బియన్ రెడ్డి నగర్ ఈసీ నగర్ వి ఆర్ కాలని కి సీసీ రోడ్డు నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోటి రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగింది ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బియన్ రెడ్డి నగర్ లో కాలనీ వాసులతో కలిసి పనులను పర్యవేక్షించడం జరిగింది ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్లపల్లి డివిజన్ కి అధిక నిధులను మంజూరు చేయడం జరిగింది అని ఎప్పటికప్పుడు డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బియన్ రెడ్డి కాలనీ అధ్యక్షుడు దామోదర్ చారి, సుభాన్, నవీన్, సత్యనారాయణ, మూర్తి, బిక్షపతి, రంజిత్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ డప్పు గిరి బాబు బొడుగ రాజు కొల నరేష్ వేణు గోపాల్ రెడ్డి, కొమ్ము రమేశ్, బాలరాజు కోటేశ్ నయీం రెడ్డి నాయక్ రాజు ఆంజనేయులు, లోక్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్లో కేసులో
## ముగ్గురికి 2 రోజుల జైలు శిక్షా, 13 మందికి జరిమానా

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 07, తెలంగాణ పత్రిక:



మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 16 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ఇన్స్పెక్టర్ పి. ప్రసాద్ మంగళవారం కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ ముందర హాజరుపరచగా 13 మందికి రూ. 19500 విధించి మహమ్మద్ జహీర్ తండ్రి మహమ్మద్ అబూబకర్ నివాసము చంద్రశేఖర్ కాలనీ నిజాంబాద్, లంబడి అర్జున్ తండ్రి విటల్ నివాసం సాతాపూర్, గొడుగు కాశీరాం తండ్రి నారాయణ నివాసం నరసాపూర్ అను వ్యక్తులకు 2 రోజుల జైలు శిక్ష విధించడమైనది.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

పోతంగల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 7

పోతంగల్ మండలంలోని కోటగిరి ఉమ్మడి మండలాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నీరడి గంగాధర్ ఆధ్వర్యంలో హంగార్గ గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ సంఘ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు కరాటే రమేష్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులను అర్పించి జెండాను ఆవిష్కరించారు. హంగార్గ నుండి పోతంగల్ మీదుగా పలు గ్రామాలలో వీధుల గుండా యువకులు భారీ సంఖ్యలో డీజే పాటలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు మాట్లాడుతూ రామాయణ గ్రంథాన్ని రచించి లోకానికి పరిచయం చేసిన మహానీయుడు వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని కొని యాడారు. యువత వాల్మీకి రామాయణంలో విలువలను ఆచరణలో పెడితే సమాజంలో మరింత ముదిరాజ్ యువకులు అభివృద్ధి బాటలో నడుస్తారని



పేర్కొన్నారు. ముదిరాజ్ కులస్తులు చదువులో ముందుండాలని సూచించారు. ఉన్నతమైన చదువులు చదివిన ఉద్యోగాలు సాధించి ముదిరాజ్ కులంలో ఉన్న కుటుంబాలకు గ్రామంలో ఉన్న యువకులకు ఆదర్శంగా ఉండాలన్నారు. చదువురాని వారు ఉంటే చెరువులోని చేపలను పడుతూ, పట్టిన వారి నుండి కొనుగోలు చేసి మండలాలలో డివిజన్లో జిల్లాలలో వ్యాపారం చేస్తూ వృత్తిలో ముందుకు సాగుతూ అభివృద్ధి దిశగా ముదిరాజ్ కులస్తులందరూ అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో



ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు కరాటే రమేష్ ఉమ్మడి మండలాల అధ్యక్షుడు నీరడి గంగాధర్ మాజీ సర్పంచ్ ఉదయ్ భాస్కర్ జిల్లా యూత్ అధ్యక్షులు కప్ప గణేష్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కే.సుదర్శన్ వెంకన్న రుద్రూర్ సాయిలు గ్రామ అధ్యక్షులు అక్కం సాయిలు రమేష్ రాములు ఉత్తం గోవురు సాయిలు చొప్ప గణేష్ వివిధ గ్రామాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వివిధ గ్రామాల ముదిరాజ్ యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సమరానికి సై అంటున్న బిజెపి

- అన్ని ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు పోటీ
- భారతీయ జనతా పార్టీ (బిజెపి) మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్..

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయ వాతావరణం వేడెక్కింది ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ( బిజెపి) ఈసారి బలంగా బరిలోకి దిగుతుందని బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని 18ఎంపీటీసీలు 40గ్రామపంచాయతీలలో అన్ని స్థానాలకు పార్టీ తరపున అభ్యర్థులను పోటీకి సిద్ధమవుతున్నామని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ తెలిపారు. తిరుమలాయ పాలెం మండలంలో ఇప్పటికే స్వపక్షం, విపక్షం పార్టీలుగా కాంగ్రెస్ బిఆర్ ఎస్ పార్టీలు మిత్రపక్షాలను కలుపుకొని పోటీ పోటీలో నిలబడతాయని ఊహాగానాలు వస్తున్న నేపథ్యంలో ఇప్పుడు చాప కింద నీరు లాగా బిజెపి తెరపైకి మేము సైతం ఎన్నికల బరిలో చక్రం తిప్పుతూ ఇప్పుతూ మా క్యాడర్ కూడా బరిలో నిలబెడతామని బలంగా తమ వాదనను వినిపిస్తున్నారు ఈ సందర్భంగా నల్లగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీకి ప్రజాదరణ లభిస్తుందని. మండల వ్యాప్తంగా గ్రామ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు అని కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పారదర్శక పాలన ప్రజల్లో విశ్వాసం పెంచాయి. ఇదే ఉత్సాహంతో తిరుమలాయ పాలెం మండలంలో ప్రతి గ్రామంలో బిజెపి అభ్యర్థులు నిలబెడతామని తెలిపారు. స్థానిక సమస్యలు అభివృద్ధిలో లోపం నిధులు దుర్వోగం అంటే అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్తూ గ్రామాల అభివృద్ధి మా లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు గ్రామాల వారిగా మద్దతు బలోపేతం చేస్తూ ఎన్నికల వ్యూహరచనలో నిమగ్నమయ్యారు తిరుమలాయపాలెం మండలం రాజకీయాల్లో బిజెపి ప్రవేశం చురుకుగా మారడం స్థానికంగా చర్చనీయంగా మారింది పార్టీ గెలుపే లక్ష్యంగా ఎంచుకొని ఉన్న కార్యకర్తను కాపాడుకుంటూ కేంద్ర



ప్రభుత్వం బిజెపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజలను పథకాల పట్ల చైతన్యవంతులను చేస్తూ ఈసారి ఎన్నికల బరిలో నిలవాలని భారతీయ జనతా పార్టీ పథకాన్ని పక్కాగా మండలంలో అమలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు నల్లగట్టు శ్రీనివాస్ తెలిపారు.

# సుప్రీం సీజే దాడి ఘటనపై న్యాయవాదుల నిరసన

జగిత్యాల, అక్టోబర్ 07, తెలంగాణ పత్రిక:

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ జగిత్యాల జిల్లా న్యాయవాదుల జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి కోర్టు విధులను బహిష్కరించారు. అనంతరం న్యాయవాదులు ర్యాలీగా బయలుదేరి తహసీల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ సుప్రీంకోర్టులో జరిగిన ఘటనను రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు. న్యాయవాద వ్యవస్థను బలోపేతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకొని రావాలని ఈ సందర్భంగా కోరారు. న్యాయవాద ముసుగులో ఉన్న చాందసవాదుల వల్ల న్యాయవ్యవస్థ భ్రష్టు



పట్టిపోయేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో జరిగిన ఘటన ఒక చీకటి రోజుగా మిగిలిపోయిందని అన్నారు. ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన వ్యక్తిపై దేశద్రోహం కేసులు నమోదు చేయాలని, అంతేగాక తన వెనకాల ఉన్న అసాంఘిక





శక్తులను విచారణ సంస్థలు బయటకు తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బిరుదుల లక్ష్మణ్, ఎండీ సలీమ్, కూర్మాచలం ఉమా మహేష్, గుడికందుల మహేష్, చిర్ర దిలీప్, కరుణాకర్, పురుషోత్తం, అక్బర్, సంతోష్, రాజన్న, ఫజిల్, రవి, వెంకటేష్, నిఖిల్, సాయి, కిరణ్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాల అభివృద్దే కాంగ్రేస్ ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 7 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో కొత్వాల విస్తృత పర్యటన,కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు మారు మూల ఏజెన్సీ గ్రామాల అభివృద్దే కాంగ్రేస్ ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ ,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు, అన్నారు. మంగళవారం, పాల్వంచ మండలం పరిధి లోని మారుమూల గిరిజన గ్రామాలైన ఉల్వనూరు, చంద్రల గూడెం, రేగుల గూడెం, బంజర, లక్ష్మీదేవి పల్లి, నరసింహసాగర్, మల్లారం, మందెరకాలపాడు, మొండ కట్ట, కారేగట్టు, సారేకల్లు, ప్రభాత్ నగర్ (రెడ్డి గూడెం), యానంబైల్ గ్రామాల, లో కొత్వాల, తోపాటు కాంగ్రెస్ నాయకులు విస్తృత పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సమా వేశాలలో,కొత్వాల, మాట్లాడుతూ,గిరిజన గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంద న్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ వర్గాల



సంక్షేమం కోసం కృషి, చేస్తున్నదని, ప్రజలు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్కు అండగా నిలవాలని, కొత్వాల, కోరారు. కాంగ్రెస్లో చేరిన లక్ష్మీదేవిపల్లి మాజీ సర్పంచ్ పాల్వంచ మండలం ఉల్వనూరు పర్యటన సందర్భంగా, లక్ష్మీదేవిపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బిక్షం, తోపాటు, ఆయన అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా, కొత్వాల, ఆయనకు పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమాల్లో, జడ్పీ మాజీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పీటీసీ, ఎర్రంశెట్టి ముత్తయ్య, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వాసం మంగయ్య,



జమ్ముల రాజశేఖర్, వెంకటేశ్వర్లు, ముగితే ముసలయ్య, బరిపటి ఆనంద్, తౌడోజు బ్రహ్మాచారి, మాజీ ఎంపీపీ, వర్స నారాయణ, వజ్జా నరేష్, కొర్సా వెంకటేశ్వర్లు, షార్ప సురేష్, రాపోలు రవి, దూలం భారత్, రెడ్డి శ్రీను, కట్టా సోమయ్య, గంధం రామారావు, పరమేష్, పడిగె కోటేశ్వరరావు, కాలం సంజీవరావు, కాలం రాజు, కొర్సా విజయ, సుమలత, గోపాల్, కందుకూరి శ్రీను, బండారి వేణు, రౌతు చంద్రయ్య, తండా సూరయ్య, శెట్టిపల్లి రమాదేవి, యాకిరెడ్డి, నరేష్, పొట్టెయ్య, సామా జనార్ధనరెడ్డి, భద్రా రెడ్డి, సర్పాల లింగయ్య, బుడ్గామ్ కిరణ్, బొశెట్టి ప్రకాష్తది,తరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# కాకరవాయి ఎంపీటీసీ రేసులో కాంగ్రెస్ పార్టీలో జోరు మీదున్న కార్యకర్తలు

- పరిశీలనలో పలువురి ఆశావాహుల పేర్లు..
- అదృష్టం ఎవరిని వివరిస్తే వారిదే పైచేయి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



మండల పరిధిలోని కాకరవాయి గ్రామం రాజకీయ వాతావరణం ప్రస్తుతం వేడెక్కింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల హోరులో ఈసారి ఎంపీటీసీ పదవిపై గ్రామం లో పలువురు ఆశావాకులు బరిలో నిలవడానికి సన్నాహాలు చేస్తున్నారు. పార్టీ ఆధ్వర్యం లో పేర్ల పరిశీలన జరుగుతుండగా ఎవరికి టికెట్ దక్కుతుందో అనే ఆసక్తి గ్రామ రాజకీయ వర్గాల్లో నెలకొంది. కాకరవాయి గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో జిల్లా కేంద్రం నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ల సమక్షంలో ఎంపీటీసీ బరిలో పలువురు ఆశావాహులు తమ పేర్లను నమోదు చేయించుకున్నారు ఎంపీటీసీ బరిలో కొంతమంది యువత నేను సైతం అంటూ తమ పేర్లను నమోదు చేయించుకున్నారు అలాగే గ్రామం లో సుదీర్ఘ అనుభవం ఉన్న పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ నేను నమ్ముకొని పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకులు కూడా ఆశావాహులుగా తమ పేరును అధిష్టానం వద్ద ఉంచినారు. గ్రామస్థాయి నుంచి పార్టీకి సుదీర్ఘ సేవలందించిన యువ కార్యకర్తలతో పాటు వృద్ధ రాజకీయ నాయకులు కూడా ఈసారి అవకాశాన్ని గట్టిగా ఆశిస్తున్నారు. వీరులో కొందరు గత ఎన్నికల్లో విజయంలో కీలక పాత్ర పోషించగా మరికొందరు ప్రజల సమస్యల పరిష్కారంలో చురుగ్గా పాల్గొని గుర్తింపు తెచ్చుకున్నారు. స్థానిక నాయకత్వం అభిప్రాయాలు, మద్దతు సమీకరణాలు, కుల సమీకరణాలు, అలాగే గ్రామంలో పార్టీ శ్రేణుల సమన్వయం వంటి మండల నాయకత్వం, జిల్లా నాయకత్వం ముమ్మరంగా చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఎంపీటీసీ పట్ల తీవ్ర ఆసక్తి కనబరుస్తున్న కారణంగా ప్రతి అభ్యర్థి తమ అనుకూల వర్గాలను చురుగ్గా కదిలిస్తూ ఉన్నారు. ఇకపోతే గ్రామ ప్రజల్లో ఈసారి ఎవరికీ అవకాశం దక్కుతుంది అనే ప్రశ్న చర్చనీయాంశమైంది. పార్టీ వర్గాలు సమతుల్య నిర్ణయంతో ముందుకు రావాలని గ్రామ పెద్దలను సూచిస్తున్నారు. ఎవరి కోరిక తీరుతుందో చివరికి టికెట్ ఎవరికి దక్కుతుందో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు కాకరకాయ ప్రజలు. రాబోయే కొన్ని రోజుల్లో పార్టీ నిర్ణయం వెలువడే అవకాశం ఉండగా ఇప్పటికే గ్రామ కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో ఉత్కంఠం కొనసాగుతుంది. అధిష్టానం మనసు గెలిచి ఆశావాహుల ఆశలు తీరేనా ఇప్పటికే గ్రామంలో పట్టున్న కొంతమంది నాయకులు తమ అగ్రనాయకత్వం దగ్గర పట్టును బిగించుకొని ఉన్నారు ఈ సమయంలో ఎంపీటీసీ బరులో నిలవడానికి సిద్ధంగా ఉన్నారు వీరందరూ అధిష్టానం మనసు గెలిచి ఎంపీటీసీ అనేది ఆలోచించవలసిన విషయమే చివరిగా అధిష్టానం మనసు గెలిచేది ఎవరో త్వరలో తేలనున్న నేపథ్యంలో ఎవరిని అదృష్టం వరిస్తుందో అని ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రామ సహాయం నరేష్ రెడ్డి, చావా శివరామ కృష్ణ, కొప్పుల అశోక్, బోడ మంజిలాల్, గుర్రాల శ్రీనివాసరెడ్డి, కాకరకాయ కాంగ్రెస్ కార్యకర్తలు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, పి వెంకట్ రెడ్డి, ఉప్పునూతల నాగేశ్వరరావు మోరపాక నాగయ్య, తవడబోయిన కృష్ణ, ఆనుగంటి కృష్ణ, గూడూరు ఉపేందర్, గూడూరు ఉమా మహేశ్వర రావు, గుండాల ఎల్లయ్య, జి మహేష్,నల్లగట్టు ఎల్లయ్య, కొలిశెట్టి వెంకటేశ్వర్లు, గుండెబోయిన శ్రీశైలం, ధర్మపురి ముత్తయ్య, గుండె బోయిన ముత్తయ్య, గుండాల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 7

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ గాయత్రి ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంను మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా, ముస్తఫానగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శివంది దేవయ్య పది మంది కార్యకర్తలు తమ బిఆర్ యస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిఆర్ యస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరికతో మండలంలో బిఆర్ యస్ పార్టీ భలహీనపడుతుందని తెలిపారు ఈ చేరిక పర్వం ఇంతటితో ఆగకుండా బిఆర్ యస్ పార్టీ నామరూపాలు లేకుండా కాంగ్రెస్ పార్టీ లొ బారిగా చేరుతారని కెకె వ్యాఖ్యానించారు ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గంతో పాటు మండలంలో పార్టీ పట్టు కోల్పోయిందని హమీద్ ఎద్దేవ చేశారు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలొ సబ్బండ జాతులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే జరుగుతున్నాయని తెలిపారు గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ దొర ఏలుబడిలో బంగారు తెలంగాణ పేరుతో రాక్షస పాలనలో



తెలంగాణ సంపదను తెలంగాణ ప్రజలను నమ్మించి రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసి ఈ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి రాష్ట్రాన్ని దివాలాగా మార్చింది బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ కుటుంబం అని ఆగ్రహించారు, మరికొద్ది కాలంలోనే తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అనే పదం పూర్తిగా తుడిచిపెట్టుక పోవడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ హోదాలలో ఉన్న పార్టీ పెద్దలు కార్యకర్తలు ఇట్టి సమావేశంలో పాల్గొన్నారు

# మంచి సమాజం కోసం ప్రజలందరి కృషి అవసరం

- వ్యాసరచన వీరపాగ సురేష్ టిజిఆర్టీసీ డ్రైవర్

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 7:

పెబ్బేరు పట్టణ కేంద్రం: మంచి సమాజాన్ని నిర్మించాలంటే ప్రతి వ్యక్తి తన బాధ్యతను నిర్వర్తించడం చాలా అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ప్రేమ, పరస్పర గౌరవం, సమానత్వం, సేవా భావం వంటి విలువలు మనిషి జీవితంలో అంతర్భాగం కావాల్సిన సమయం ఇదేనని విద్యావంతులు చెబుతున్నారు. నేటి వేళలో శాస్త్రీయ అభివృద్ధి వేగంగా జరుగుతున్నా, మానవ సంబంధాల్లో చల్లదనం పెరుగుతోందని సామాజిక సంస్థలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మంచి సమాజం కోసం ప్రతిఒక్కరూ ఆత్మపరిశీలన చేయాలని, మనం చేసే చిన్న మంచి పనులే పెద్ద మార్పులకు దారి తీస్తాయని స్పష్టం చేస్తున్నారు. సామాజిక న్యాయం సమానత్వం పునాది: సామాజిక విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం సమాజంలో స్త్రీ – పురుష సమానత్వం,విద్యా హక్కులు, ఆరోగ్య సదుపాయాలు, వృత్తి అవకాశాలు అందరికీ సమానంగా లభించాల్సిన అవసరం ఉంది. బలహీన వర్గాల ఉప్లిఫ్ట్ కోసం ప్రభుత్వం పలు పథకాలు అందిస్తున్నప్పటికీ, వాటికి ప్రజల సహకారం కూడా ముఖ్యమని వారు చెబుతున్నారు. కుటుంబం, విద్యాలయాల పాత్ర కీలకం: పిల్లల్లో మంచి విలువలు పెంపొందించే బాధ్యత కుటుంబం, ఉపాధ్యాయులదేనని విద్యావేత్తలు గుర్తుచేస్తున్నారు. పాఠశాలల్లో విలువాధారిత విద్యా విధానం అమలు చేస్తే, భవిష్యత్తు పౌరులు క్రమశిక్షణతో, బాధ్యతతో ఎదగగలరని పేర్కొన్నారు. పర్యావరణ రక్షణతో సమాజ భద్రత: పర్యావరణ పరిరక్షణ కూడా మంచి సమాజం నిర్మాణానికి అంతే అవసరమని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, నీటి వనరుల రక్షణ వంటి చర్యలు మన భవిష్యత్తును కాపాడతాయని వారు సూచించారు. యువతలో సేవా స్పృహ అవసరం: యువత మాత్రమే సమాజాన్ని మార్చగల శక్తి అని నేతలు పేర్కొన్నారు. రక్తదానం, శుభ్రత కార్యక్రమాలు, గ్రంథాలయ స్థాపన, విద్యారహితుల విద్య వంటి సేవా కార్యక్రమాల్లో యువత పాల్గొంటే సమాజంలో మార్పు వేగంగా ఏర్పడుతుందని వారు అభిప్రాయ పడ్డారు. ప్రేమ, దయ, సహానుభూతి అనే విలువలే మంచి సమాజానికి పునాది. ప్రతి వ్యక్తి "నేను మారితే సమాజం



మారుతుంది" అనే భావనతో ముందుకు వస్తే, అవినీతి, అసమానత, ద్వేషం వంటి లోపాలు స్వయంగా తగ్గుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సంఘీభావం, శ్రద్ధ, సేవ అనే మూడు మూలాలు మన ఉన్నత సమాజానికి బాటలు వేస్తాయని సామాజిక సేవకులు సూచించారు. అందరూ కలసి కృషి చేస్తే, శాంతి, ప్రేమ, సౌభ్రాతృభావంతో నిండిన ఒక మంచి సమాజం నిర్మాణం ఖాయం అవుతుందని నిపుణుల నమ్మకం.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తి గవాయి పై అగ్రవర్ణ కులస్తులు దాడులను అరికట్టాలి

- ఐక్యవేదిక వ్యవస్థాపక,అధ్యక్షులు వానపాకుల రాంబాబు

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 7 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని, పోస్ట్ ఆఫీస్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, లా ప్రాక్టీస్ చేస్తున్న వ్యక్తి మహోన్నతమైన న్యాయమూర్తి పై దళితుడనే అక్కుశతో దళితులను కించపరిచే విధంగా రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా జరిగిన ఘోరమైన ఘటన ఇది దీనిని భోజన వాదులంతా ఖండించి దేశవ్యాప్తంగా ఇలాంటి వాళ్లపై రాజ్యాంగం మీద నమ్మకం లేని నమ్మకద్రోహులపై దేశద్రోహం ఎస్సీ ఎస్టీ హక్కులు చట్టాలను పెట్టి జైలుకు పంపించే విధంగా పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలాగా భోజనులు ఉద్యమం చేయాలని అంబేద్కర్ వాదులు అంబేద్కర్ వారసులు ఒక్కతాటిపై వచ్చి ఆత్మగౌరాణి రాజ్యాంగాన్ని అనుసరించే విధంగా అగ్రవర్ణాలకు బుద్ధి చెప్పాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ వారసుల ఐక్యవేదిక వ్యవస్థాపకులు వానపాకుల రాంబాబు పిలుపునివ్వడం జరిగినది,ఈ యొక్క కార్యక్రమంలో అల్లూరి సాంబశివరావు షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు బొమ్మెర శ్రీను, పూసపాటి శ్రీనివాసరావు, తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్, మేందిని లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ సింగ్‌కు మాతృ వియోగం

- నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణంలోనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్, పిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్ మాతృమూర్తి సుమిత్ర బాయి నిన్న సాయంత్రం హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్లో చాతి నొప్పితో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తిలోని వారి నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం బాలాజీ సింగ్‌ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, భూపతి రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, సంజీవ్ యాదవ్, నకిన మోనీ రాములు యాదవ్, శంకర్ నాయక్, రమాకాంత్ రెడ్డి, రామ స్వామి, రషీద్, పుల్లయ్య, సురేష్, గౌసుద్దీన్ తదితరులు ఉన్నారు.

# తక్షణమే కార్మిక సమస్యలను పరిష్కరించాలి




మఠంపల్లి, అక్టోబర్ 7(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన మఠంపల్లి లో సిఐటియు అనుబంధ సంఘం పూలకోట్ల 2వ మహాసభ కోల్లపూడి నాగరాజు అధ్యక్షతనబుధవారం జరిగింది. ఈ మహా సభను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లోకార్మికులకుఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా. ఎన్నుకున్నారు అధ్యక్షులుగా కోలపూడి నాగరాజు, ఉపాధ్యక్షులుగా ప్రవీణ్, కార్యదర్శిగా కందుకూరి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా బి రామకృష్ణ,కోశాధికారిగాకే సామ్రాజ్యం,కమిటీ సభ్యులు కే నాగ, బిమరియమ్మ, బి. రామకుమారి, కే సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సయ్యద్ రమ్య, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సహాయం అందజేత



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ, అక్టోబర్ 07, తెలంగాణ పత్రిక:

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల పరిధిలోని చిన్న కిష్టాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన జూపల్లి సాయిలు (70) కుటుంబ సభ్యులను మంగళవారం నాడు గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో జగదేవ్ పూర్ మండల మండల రజక సంఘం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ ఉమ్మడి జగదేవ్ పూర్ మండల రజక సంఘం ఏర్పాటులో జూపల్లి సాయిలు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. మండలంలో రజకుల సమస్యల పరిష్కారం కోసం అమూల్యమైన సలహాలు అందించారని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని వేడుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల రజక సంఘం నాయకులు, గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం కోశాధికారి మెతుకు నరసింహులు, రాచమల్ల నరసింహులు, జూపల్లి రాజ శేఖర్,చిన్న కిష్టాపూర్ రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# విద్యుత్ షార్ట్ తో ఐదు గొర్రెలు మృతి

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



కల్వకుర్తి మండల పరిధిలోని రామగిరి గ్రామంలో సోమవారం సాయంత్రం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయం ఎదురుగా తెలక పల్లి మండలం నడిగడ్డ గ్రామానికి వాడాల హన్మంత్ గొర్రెలను మేపు తుండగా ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలకు తగిలి ఐదు గొర్రెలు అక్కడిక క్కడే మృతి చెందాయి. గొర్రెల విలువ సుమారు 70 వేల వరకు ఉంటుందని తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలనే తమ గొర్రెలు చని పోయాయని బాధితుడు ఆరోపిస్తున్నాడు, విద్యుత్ అధికారులు స్పందించి బాధితుడికి వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, ఆ ట్రాన్స్ఫార్మర్ వద్ద కంచేను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు కు ఘన సన్మానం

**- గుత్తా వంశీ బిజెపి మండల అధ్యక్షులు**



అక్టోబర్ 7 రఘునాథపాలెం (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామ ముద్దు బిడ్డ బీజేపీ పార్టీ కోసం అహర్నిశలు పని చేసి పార్టీకీ వన్నె తెచ్చిన గుత్తా వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భముగా బిజెపి మండల అధ్యక్షులు గుత్తా వంశీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో మండల బిజెపి అధ్యక్షులు గుత్తా వంశీ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తూ ఇంకా మరెన్నో పదవులు చేపట్టాలని అనేక సేవా కార్యక్రమాలు చేయాలని వారు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శులు భూక్యా బాలాజీ,ఈర్జాల రాంబాబు తదితరు లు పాల్గొని గుత్తా వెంకటేశ్వర్లు ను ఘనంగా సన్మానించారు.

## భారత సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ పైన నిన్న జరిగిన దాడిని ఖండిస్తున్నాం

**-నిర్భయ ఆర్గనైజేషన్ ఫర్ ఉమెన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, న్యాయవాది, మల్లెల ఉషారాణి**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 7 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పైన జరిగిన ఈ దాడి భారత న్యాయ వ్యవస్థపైనే జరిగిన దాడిగా మేము భావిస్తున్నాము. ఇది భారత న్యాయ చరిత్రలో ఒక చీకటి రోజు. ప్రజాస్వామ్య వ్యవస్థకు, రాజ్యాంగ విలువలకు ఈ తరహా ఘటనలు ప్రమాదకరమని అని అన్నారు, ఇటువంటి సంఘటనలు, పునరావృతం, కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని, ముద్దాయిని కఠినంగా శిక్షించాలని అన్నారు, ఈ సమావేశంలో కే మునిలా, రాజేశ్వరి, విజయ లక్ష్మి, శిరీష, రేణుక, సుశీల, సంధ్య, రమ్య, అనూష, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 9వ తేదీన బీఆర్ఎస్ నాయకుల ఛలో బస్ భవన్

**-ఆర్టీసీ బస్సులో బస్ భవన్ చేరుకోనున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు...**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 07:



ఛలో బస్ భవన్ కు పిలుపు నిచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 9వ తేదీన బీఆర్ఎస్ నాయకుల ఛలో బస్ భవన్ కు బస్సులో వివిధ ప్రాంతాల నుంచి వెళ్లి, పెంచిన టికెట్ ధరలను తగ్గించాలని ఆర్టీసీ ఎండీకి బీఆర్ఎస్ నాయకుల మెమోరాండం అందజేస్తారు.నందినగర్ నుండి కేటీఆర్, మెహదీపట్నం నుండి హరీష్ రావు, మహేశ్వరం నుండి సబితా ఇంద్రారెడ్డి, చిలకలగూడ నుండి పద్మారావు గౌడ్, దిల్‌సుఖ్‌నగర్ నుండి సుధీర్ రెడ్డి,ఉప్పల్ నుండి లక్ష్మారెడ్డి, ముషీరాబాద్ నుండి ముఠా గోపాల్, మల్కాజిగిరి నుండి మర్రి రాజశేఖర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నుండి వివేకానంద్ గౌడ్, కూకట్ పల్లి నుండి కృష్ణారావుసిటీ బస్సుల్లో బస్ భవన్ చేరుకుని ఆర్టీసీ ఎండీ ని కలుస్తారు.

# 1 కోటి 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే బండారి కార్పోరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 7( తెలంగాణ పత్రిక )





అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్లో ఇందిరానగర్ సీతా రామ కాలనీ సాయిరాం నగర్ కాలనీ రాఘవేంద్ర నగర్ కాలనీలో 1 కోటి 20 లక్షల రూపాయల సిసి రోడ్ల పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నా యని డివిజన్లోని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ దశల వారీగా ఒక ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తి చేసు కుంటూ ముందుకు సాగుతున్నారని ప్రతినిత్యం ప్రజలతో మమేకమై పనులు చేస్తున్నారని వారిని అభినందించారు అదేవిధంగా డివిజన్లో సుమారు 80% పనులు పూర్తి అయినాయని మిగతా 20 శాతం పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లో కార్పొరేటర్ ఎలక్షన్లో ఎమ్మెల్యే ఎలక్షన్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని డివిజన్ కి పెద్ద ఎత్తున నిధుల కేటాయింపు విషయంలో సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేకం గా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పలు కాలనీల అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హామీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్**

దేవరుప్పుల అక్టోబర్ 7 (తెలంగాణ పత్రిక):



ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫల మైందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలమేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకై కడవెండిలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయిందని ప్రజలు తగిన బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం బాకి కార్డులను పంపిణీ చేయాలని కోరారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ విజయం దిశగా అందరు పని చేయాలని పిలుపునిచ్చారు. దేవరుప్పుల మండల పరిషత్, జిల్లాపరిషత్ లలో గులాబీ జెండా ఎగరవేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. మోసపూరిత హామీలను ఇచ్చిన రేవంత్ ప్రభుత్వం అమలు పరచలేక పూర్తిగా విఫలమైందన్నారు. మాజీ మంత్రి దయాకర్ రావు చేసిన అభివృద్ధిని ప్రజల వద్దకి తీసుకెళ్లి నిజాలు తెలియజేసే బాధ్యత ప్రతీ ఒక్కరు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ఇంచార్జ్ బస్వ మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, రాంసింగ్, హన్మంతు, రత్నాకర్ రెడ్డి, రమేష్, సాయిలు, బాలు, రవి, నగేష్, గ్రామ శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రోత్సాహక ప్రైవేట్ స్కాలర్షిప్‌ల పంపిణీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 7 ( తెలంగాణ పత్రిక )






స్థానిక ఉప్పల్ ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో సమర్థన్ ఫౌండేషన్, గుంటూరు వారు అందచేసిన లక్షా పదిహేను వేల రూపాయలు ప్రోత్సాహక స్కాలర్షిప్స్ ని విద్యార్థులకు పంపిణీచేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రైవేట్ స్కాలర్షిప్స్‌ని పొందినందుకు అభినందనలు తెలియజేశారు స్కాలర్షిప్స్‌ని సబ్జెక్టులలో పాసైన విద్యార్థులకు మాత్రమే మంజూరు చేశారని కాబట్టి అందరు విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో అన్ని సెమిస్టర్లలో కచ్చితంగా పాస్ అయితే చాలా స్వచ్ఛంద సేవా సంస్థలు స్కాలర్షిప్ ఇవ్వడానికి ముందుకు వస్తున్నాయని తెలియజేశారు. స్కాలర్షిప్ సమన్వయకర్త డాక్టర్ జి తిరుపతి మాట్లాడుతూ స్కాలర్షిప్ పొందిన విద్యార్థులు తల్లిదండ్రులు లేని వారిని పేదవారిని ప్రతి విద్యార్థికి ట్యూషన్ ఫీజు ఎగ్జామ్స్ ఎగ్జామినేషన్ ఫీజు అడ్మిషన్ ఫీజు కలుపుకొని మొత్తంగా 11700 /-సమర్థన్ ఫౌండేషన్ వారు అందజేశారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. మిగతా వారు కూడా ఈ సంవత్సరం మంజూరయ్యే స్కాలర్షిప్స్‌లకు దరఖాస్తు చేసుకోవాల ని తప్పకుండా మెరిటేరియస్ విద్యార్థులకు సంస్థ సహకారం అందిస్తుందని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి ప్రసాద్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఆధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ డాక్టర్ రాజశ్రీ విశ్వనాథ్ కుమార్ గీత విజయ్ కుమార్ డాక్టర్ శ్రీనివాసరావు డాక్టర్ సాగర్. అనుష అనే శ్రీలత అరుణ సూర్య పాల్గొన్నారు

# బరితెగించిన మతోన్మాదిని శిక్షించాలి

**-లౌకిక ప్రజాస్వామిక,రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు**

మోతె అక్టోబర్ 7 తెలంగాణ పత్రిక



దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బిఆర్ గవాయ్ పైనే ఓ మతోన్మాది షూ విసిరే ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లిసైదులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బరితెగించిన మతోన్మాది రాకేష్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే అరెస్టు చేసి దేశ ప్రజలకు ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ శక్తులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం కేసు విచారణ సమయంలో డయాస్ వద్దకు వెళ్లిన న్యాయవాది రాకేష్ కిషోర్ ఒక్కసారిగా తన స్పోర్ట్స్ షూ తీసి , సిజెఐ పైకి విసిరే ప్రయత్నం చేయడం రాజ్యాంగ వ్యవస్థకు అవమాన కరమన్నారు. భారత చరిత్రలో ఇది చీకటి రోజు అని అన్నారు.సనాతనం పేరుతో జరిగే దాడులను భారత సమాజం సహించదు అన్నారు. ప్రధాన న్యాయమూర్తి పైన దాడి మాత్రమే కాదు , ఇది భారత రాజ్యాంగం పై జరిగిన దాడి అన్నారు. సమిష్టిగా భారత సమాజం గవాయ్ కు సంఘీభావంగా , అండగా నిలవాలని కోరారు. ఈ బుద్ధిహీనమైన చర్య ఈ సమాజాన్ని ద్వేషం , మతోన్మాదం ఎలా ముంచెత్తాయో చూపిస్తుందని విమర్శించారు. ఈ చర్య దురదృష్టకరమని , ఖండించదగినదని , ఈ ఘటనను న్యాయ వ్యవస్థపై దాడిగా పేర్కొన్నారు. ఈ ఘటన సాధారణంగా జరిగింది కాదని ,స్వతంత్ర న్యాయ వ్యవస్థ పై జరిగిన బహిరంగ దాడిగానే పేర్కొన్నారు. దీనిని వికృత మనస్తత్వం కలిగిన వ్యక్తి చేసిన చర్యగా పరిగణించలేమని , సంఘ్ పరివార్ శక్తులు దేశంలో న్యాయ వ్యవస్థ , దాని స్వతంత్రత పై , న్యాయ సమీక్ష శక్తి పై లౌకికవాద భావన పై దుర్మార్గపు దుర్భాషలతో ప్రచారంలో భాగంగా దీనిని చూడాలని అన్నారు.దీనిని సహించలేమని , సమాజంలోని అన్ని వర్గాలు , ముఖ్యంగా న్యాయం సోదరభావం కలిగినవారు తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ఘటనను క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని , నిందితుడి వెనుక ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థపై దాడి జరిగి 24 గంటలు అవుతున్నా ప్రధానమంత్రి ,రాష్ట్రపతి , ఉపరాష్ట్రపతి నోరు మెదపక పోవడం రాజ్యాంగం పట్ల రాజ్యాంగ వ్యవస్థల పట్ల ఏ పాటి గౌరవం ఉందో ఈ దేశ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.సనాతన ధర్మం అంటే దాడులు చేయడమా అన్నారు.వందేండ్ల ఆర్ఎస్ఎస్ సంఘ పరివార శక్తులు నేర్పుతున్నది ఇదేనా అన్నారు.వందేళ్ల ఆర్ఎస్ఎస్ కార్యచరణ వ్యవస్థ పై దాడి చేయడానికి సిద్ధమయిందా! అన్నారు.ధర్మ పీఠం పై దురాక్రమణ దాడి జాతి విచ్ఛిన్నానికి నిదర్శనం అన్నారు.సనాతన ధర్మం పేరుతో మను ధర్మాన్ని ప్రతిష్ఠం చదలుచుకొని ఈదాడులకు తెగబడుతున్నారన్నారు.అంబేద్కర్ వ్రాసిన రాజ్యంగ ధర్మం కంటే ఈ భారత దేశంలో మరే ధర్మం గొప్పది కాదన్నారు. రాజ్యాంగ వ్యవస్థను ఉంచదల్చుకోలేకనే ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారు. షెడ్యూల్ క్యాస్ట్ కు చెందిన మేధావి ఆ వ్యవస్థ మీద కూర్చోవడం బిజెపి జీదించుకోలేకపోతుందన్నారు. భారతదేశాన్ని ఆదునికరించింది.రాజ్యాంగ ధర్మం అన్నసంగతి యాది మరువొద్దు అన్నారు.లౌకిక , ప్రజాస్వామిక ,రాజ్యాంగ ధర్మాన్నికాపాడుకోవాలన్నారు. రాజ్యాంగ వ్యవస్థల పట్ల విలువలు ఉన్నవాల్లు ఒక దగ్గరకు రావాలన్నారు. ఈ చర్యను భారత సమాజం ముక్తకంఠతో ఖండించాలన్నారు.

# చిన్నపాటి గొడవ రెండు నిండు ప్రాణాలను బలి తీసుకుంది

-ఒకే తల్లికి పుట్టారని అవునేమో ఆ దేవుడు సైతం ఇద్దరిని ఒకేసారి తీసుకెళ్లాడు
-క్షణికావేశంలో చెరువులో మునిగి అన్నదమ్ముల మృత్యువాత

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 7 తెలంగాణ పత్రిక:-







తోబుట్టువులను తిరిగిరాని అనంత లోకాలకు తీసుకెళ్లిన ఘటన నిర్మల్ పట్టణంలోని బంగల్పేట్ ప్రాంత ప్రజల కన్నీళ్లను చూస్తే అర్థమవుతుంది. ఈ విషయం తెలిసిన ప్రతి కుటుంబం ప్రతి గ్రామం ఆలోచించాల్సిన అంశంగా పరిగణిస్తూ వస్తున్న వార్త కథనం ఇది. ఇంటికి పెద్ద దిక్కుగా నిలవాల్సిన ఇద్దరు కొడుకులు ఒకేరోజు ఒకే సంఘటనలో మృత్యువాత పడడం, మరోవైపు ముగ్గురు పిల్లలు తండ్రులను కోల్పోవడం, చెల్లి ఉన్న ఇద్దరు అన్నదమ్ములను కోల్పోవడం, ఇద్దరు ఆడపడుచులు భర్తలను కోల్పోవడం.. ఇదంతా ఒకేరోజు, ఒకే సంఘటన ద్వారా జరిగిందంటే ఎవరు జీర్ణించుకోలేని పరిస్థితి. క్షణికావేశం, చిన్నపాటి గొడవ చివరికి రెండు నిండు ప్రాణాలు పోయేలా చేసింది. నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్పేట్ ప్రాంతానికి చెందిన మాన్కూరి రాములు, లక్ష్మి ల దంపతులకు ముగ్గురు సంతానం కూలి పని చేసుకుని బ్రతికే కుటుంబం వారిది. నరేష్, నవీన్ ఇద్దరు అన్నదమ్ములు కాగా వీరికి ఒక చెల్లి కూడా ఉంది. చిన్నపాటి గొడవ అనుకున్నారు తప్పితే ప్రాణాలు తీసుకునేంతలా అవుతుందని అనుకోలేకపోయారు. మంగళవారం ఉదయం పెద్దకొడుకు నరేష్, తల్లిదండ్రులతో చిన్నపాటి గొడవ పెట్టుకున్నాడు. అక్కడే నవీన్ కూడా ఉన్నాడు. ఆ గొడవ కాస్త పెద్దదిగా మారడంతో ఈ జీవితం నాకొద్దు అంటూ నరేష్ బంగల్పేట్ చెరువు వైపు నడవసాగాడు. అది గమనించిన తమ్ముడు నవీన్ చేరుకునేలోపే నరేష్ చెరువులోకి దూకేశాడు. అన్నను ఎలాగైనా కాపాడాలని అనుకున్న నవీన్ కూడా ఆ చెరువులోకి దూకడంతో ఇద్దరికి ఈత రాకపోవడంతో మృత్యువాత పడ్డారని పోలీసుల కథనం ప్రకారం తెలిసిన వివరాలు ఇవి. నరేష్ కి 40 సంవత్సరాలు ఆయనకు ఒక కొడుకు, కూతురు ఉండగా తమ్ముడు నవీన్ 35 సంవత్సరాలు ఈయనకు ఒక కూతురు ఉంది. చెరువు వద్ద జరిగిన సంఘటనను గమనించిన స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేద్దామనుకున్నప్పటికీ అప్పటికీ ఇద్దరు చెరువులో మునిగిపోయారని తెలిసింది. గజ ఈతగాళ్ళ సహాయంతో వారి మృతదేహాలను గాలించగా మునుపు నరేష్ మృతదేహం లభ్యమైనప్పటికీ నవీన్ మృతదేహం చాలాసేపటి తర్వాత గాలింపు చేపడితే దొరికింది. ఏదిఏమైనప్పటికీ కూలి పని చేసుకునే కుటుంబంలో అంత పెద్ద తగాదాలు ఏముంటాయి అనే కోణంలో చాలామంది చర్చించుకుంటున్నారు. కానీ ఇంటికి రెండు దిక్కులుగా ఉన్న ఇద్దరు కొడుకులు చెరువులో మునిగి చనిపోవడంతో ఇంటివారి రోదనలకి అక్కడున్న వారి కంట కన్నీరు ఆగలేదు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నిర్మల్ పట్టణ పోలీసులు తెలిపారు.

## మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ఆధ్వర్యంలో ఇంటింటా కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డుల పంపిణీ

-బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత - నర్సంపేట అభివృద్ధి ప్రదాత, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం..
-1వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ఆధ్వర్యంలో..

నర్సంపేట అక్టోబర్ 7 తెలంగాణ పత్రిక





1వ వార్డు లోని ప్రతి ఇంటికి - ప్రతి గడపకు వెళుతూ కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు తెలియజేయడం జరిగింది..రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు అడగడానికి వస్తే..కాంగ్రెస్ బాకీ కార్డు చూయించి..100 రోజుల్లో నెరవేరుస్తా అన్న హామీలు ఏమయ్యాయి అని నిలదీసి అడగండి అని కోరడం జరిగింది..కావున ప్రజలు తిరిగి బదులిస్తూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మాయమాటలను నమ్మి %ం% మేము మోసపోయి ఓట్లు వేసినందుకు,మాకు తగిన శాస్తి జరిగిందంటూ వారు వాపోవడం జరిగింది..ఈ సందర్భంగా 1వ వార్డ్ మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హయాంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి మోసం చేసిందని అన్నారు..420 హామీలు ఇచ్చి ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చానికుండా.. కాలయాపన %ం% చేస్తూ ప్రజలను నరకయాతనకు గురి చేస్తున్నారని అన్నారు..ఇప్పటివరకు ఒక కొత్త పెన్షన్ కూడా ఇవ్వని అసమర్థత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు..18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నెలకు 2500 పెన్షన్ ఇస్తామని..వృద్ధులకు కేసీఆర్ 2000 రూపాయలు పెన్షను మాత్రమే ఇస్తున్నాడు ..మేము 4000 రూపాయలు ఇస్తామని..దివ్యాంగులకు 3,000 పెన్షన్..6000 రూపాయలు ఇస్తామని..కళ్యాణ లక్ష్మి కింద కేసీఆర్ 1 లక్ష రూపాయల మాత్రమే ఇస్తున్నాడు అని.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 1లక్ష తో పాటు తులం బంగారం కూడా ఇస్తామని అన్నారు..ఇప్పటివరకు లక్ష తో పాటు తులం బంగారం ఎంతమందికి ఇచ్చారో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేయాలని అన్నారు..విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని..2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని.. విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు ఇస్తామని..సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేస్తామని..నిరుద్యోగులకు,విద్యార్థులకు,రైతులకు అనేక హామీలు ఇచ్చి..కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని..కావున ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సీ సెల్ కోశాధికారి ఎర్ర మధు,1వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు కందకట్ల సతీష్, మానుక గణేష్, మోట్ల రఘు, ఎర్ర శ్రీకాంత్, పవన్ ,రాకేష్,నర్సంపేట పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు ..

# జర్నలిజం ప్రజాస్వామ్యానికి నాడిపట్టు

-పెబ్బేరు పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జి.బాలవర్ధన్

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ కేంద్రం అక్టోబర్ 7:



ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగవ స్థంభమని తరచూ చెబుతుంటారు. ఈ స్థంభం బలంగా నిలవాలంటే దానికి ఆధారం అయ్యే విలువలు అచంచలంగా ఉండాలి. జర్నలిజం అంటే కేవలం వార్తల ప్రసారం మాత్రమే కాదు, అది సమాజానికి మార్గదర్శకం. నిజం, నిష్పక్షపాతత్వం, బాధ్యత, ధైర్యం – ఇవే ఆ మార్గదర్శక విలువలు. జర్నలిజం పుట్టుక నుంచీ సత్యాన్వేషణ దాని ప్రాణం. "నిజం చెప్పడం అంటే ప్రమాదం ఎదుర్కొనడమే" అన్న సూత్రం మీదే అనేకమంది జర్నలిస్టులు తమ వృత్తి జీవితం అర్పించారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావం పెరిగినప్పటికీ, విశ్వసనీయ సమాచారం అందించడంలో ప్రొఫెషనల్ జర్నలిజం పాత్ర మరింత కీలకమైంది. నిజాయితీతో సమాచార పరచకం సమాచారం సేకరించే ప్రతి దశలో వాస్తవాలను ధృవీకరించడం జర్నలిస్టు మొదటి కర్తవ్యం. అర్ధసత్యాలు, ఊహాగానాలు ప్రజల్లో గందరగోళం సృష్టిస్తాయి. అందుకే నేటి పరిస్థితుల్లో "న్యూస్ కంటే బ్రాత్ ఇంపార్టెంట్" అనే భావన మరింత బలపడుతోంది. నిష్పక్షపాత ధోరణి-నమ్మకానికి మూలం రాజకీయ, మత, కుల ఆధారిత పక్షపాత ధోరణులు జర్నలిజం విశ్వసనీయతను దెబ్బతీస్తాయి. జర్నలిస్టు వ్యక్తిగత అభిప్రాయాలు పక్కనబెట్టి ప్రజల పక్షాన, సత్యపక్షాన నిలవాలి. అలా చేయగలిగితేనే పత్రిక, మీడియా సంస్థలపై ప్రజల నమ్మకం నిలుస్తుంది. సామాజిక బాధ్యతతో కలం.....ప్రతీ వార్త సమాజంపై ప్రభావం చూపుతుంది. ఒక వార్తే ఒక జీవితం మార్చగలదు. అందుకే జర్నలిస్టు తన కలం ద్వారా హాని కాకుండా మేలు చేయాలనే ధ్యేయంతో ముందుకు సాగాలి. కష్టాల్లో ఉన్న ప్రజల గొంతుకగా ఉండటం జర్నలిజం యొక్క మానవతా విలువ. సత్యానికి ధైర్యంగా నిలబడటం సత్యాన్ని వెలుగులోకి తేవడంలో ఎదురయ్యే ఒత్తిళ్లు, బెదిరింపులు కొత్తవి కావు. అయినప్పటికీ, నిజం చెప్పడంలో వెనకడుగు వేయని జర్నలిస్టులే ఈ వృత్తి ప్రతిష్టను నిలబెట్టారు. అది జర్నలిజం యొక్క అత్యున్నత విలువ. స్వీయ నియంత్రణ – విలువల సారం టీఆర్పీ కోసం, సెన్సేషన్ కోసం నైతికతను త్యజిస్తే జర్నలిజం తన బలాన్ని కోల్పోతుంది. స్వీయ నియంత్రణ, పారదర్శకత, వృత్తి నిబద్ధతతో కూడిన ఆచరణే ఈ రంగానికి దీర్ఘకాల బలం. జర్నలిజం విలువలు కేవలం సిద్ధాంతాలు కాదు – అవి ప్రజాస్వామ్య శ్వాస. ఈ విలువలతో నడిచే జర్నలిస్టే సమాజానికి నిజమైన కాంతి ప్రసరించగలడు. సత్యం, న్యాయం, ధైర్యం – ఇవే జర్నలిజం ప్రాణాధారలు.

## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించిన ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో,అక్టోబర్ 07, (తెలంగాణ పత్రిక)



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందాన్ నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయం లో పరామర్శించారు. గత నెల 29 న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించిన విషయం తెలుసుకున్న ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందాన్ మంగళవారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుకి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.రేకుల పల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట గంగారెడ్డి, మునిపల్లి చిన్న సాయరెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## కరీంనగర్ సీపీ కార్యాలయంలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

కరీంనగర్ టౌన్,అక్టోబర్7(తెలంగాణ పత్రిక)



శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని, కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా, అడిషనల్ డీసీపీ శ్రీ వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక నివాళు లర్పించారు. అడిషనల్ డీసీపీ వెంకట రమణ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి కేవలం కవి మాత్రమే కాదని, ఆయన ఒక యుగ పురుషుడని కొనియాడారు. ఆయన రచించిన 'రామాయణం' సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యం వంటి మానవ విలువలకు అద్దం పడుతుందని తెలిపారు. సమాజంలో సత్యం, న్యాయం, సమానత్వం స్థాపనకు వాల్మీకి ఆశయాలే మనకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్ కుమార్, కమీషనరేట్ కార్యాలయ అధికారులు, సూపరింటెండెంట్ లు మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొని మహర్షి వాల్మీకికి నివాళులర్పించారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 07, (తెలంగాణ పత్రిక)



హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి తన కార్యాలయంలో మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మర్యాదపూర్వకంగా మోహన్ కలిశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, మరమ్మతు పనుల పురోగతి గురించి వివరించారు. నియోజకవర్గ పరిధిలోని మైనర్ ఇరిగేషన్ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్న కారణంగా వాటిని తక్షణమే పునరుద్ధరించాలని సీఎంను అభ్యర్థించారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు అదనపు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదనపు ఇందిరమ్మ ఇల్లు మంజూరు.. వంటి అంశాలపై కూడా సవివరంగా చర్చించారు. వీటిపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, అవసరమైన నిధులను త్వరితగతిన విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

## కోడిమ్యాల మండలంలో ఆయిల్ పామ్ తోటల్లో పరాగ సంపర్క కీటకాల విడుదల

-జిల్లా ఉద్యాన అధికారి జి. శ్యామ్ ప్రసాద్



కోడిమ్యాల, అక్టోబర్ 7 (తెలంగాణ పత్రిక)

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కోనాపూర్ గ్రామంలో మంగళవారం నాడు ఉద్యాన శాఖ లోహియా ఆయిల్ పామ్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ తోటల్లో పరాగ సంపర్కానికి ఉపయోగపడే ఎలైడోబియస్ కామెరూనికస్ అనే కీటకాల విడుదల జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి జి. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ,"జిల్లాలో 2022-23 సంవత్సరంలో సాగు చేసిన ఆయిల్ పామ్ తోటలు ప్రస్తుతం మూడేళ్ల వయస్సుకు చేరుకున్నాయి. ఈ దశలో తోటల నుండి మెరుగైన దిగుబడి పొందడానికి పరాగ సంపర్కం కీలకం. ఇందుకోసం ప్రత్యేకమైన ఈ కీటకాలను తోటల్లో ప్రవేశపెడుతున్నాం," అని తెలిపారు.ఆయిల్ పామ్ మొక్కలలో ఒకే మొక్కపై ఆడ, మగ పుష్పాలు ఉండటంతో, పరాగ సంపర్కం ప్రక్రియ సజావుగా జరగడం కోసం ఈ కీటకాలు కీలకంగా ఉంటాయని ఆయన వివరించారు."ఈ కీటకాలు పుప్పొడి ని ఆడ పుష్పాల వద్దకు చేర్చడం ద్వారా పిందెల కట్టే శాతం పెరుగుతుంది. ఫలితంగా, నాణ్యమైన దిగుబడి ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తుంది," అని చెప్పారు.ప్రస్తుతం టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ. 19,400/-గా ఉండటంతో, ఈ పంట సాగు ద్వారా రైతులకు నెలనెలా స్థిరమైన ఆదాయం లభించవచ్చని శ్యామ్ ప్రసాద్ సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న లోహియా ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ విజయ్ భరత్ మాట్లాడుతూ,"జిల్లాలోని మూడు సంవత్సరాల వయస్సు గల అన్ని ఆయిల్ పామ్ తోటలలో ఈ కీటకాల విడుదల కార్యక్రమాన్ని చేపడుతున్నాం," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, ఉద్యాన విస్తరణ అధికారి అనిల్, లోహియా ఆయిల్ పామ్ ప్రతినిధి విజయ్ భరత్ పలువురు రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సర్పంచులను గెలిపించండి

**-యూత్ కాంగ్రెస్ ఆలేరు అసెంబ్లీ కార్యదర్శి ఎరుకల గణేష్**

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి



బీరాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించాలని, యూత్ కాంగ్రెస్ ఆలేరు అసెంబ్లీ కార్యదర్శి ఎరుకల గణేష్ అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు, ప్రజా పాలన ద్వారా ప్రభుత్వం ప్రజల హృదయాల్లో విశ్వాసాన్ని పెంపొందించిందని, ఆ విశ్వాసమే రాబోయే స్థానిక ఎన్నికల్లో అఖండ విజయానికి మార్గం సుగమం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తుందని ప్రజలకు దగ్గరగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకునీ ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం శ్రమించేది కాంగ్రెస్ పార్టీ కాబట్టి రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి ఓటు ప్రజా సంక్షేమనికి ప్రజాభివృద్ధికి పడాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టే విధంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచులను గెలిపించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## భీమారం, మేడిపల్లి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి

**-మేడిపల్లి,భీమారం మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నహాక సమావేశంలో పాల్గొన్న విప్**



భీమారం తెలంగాణ పత్రిక అక్టోబర్ 7

భీమారం, మేడిపల్లి మండలాల్లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. మంగళవారం మేడిపల్లి,భీమారం మండల ఎన్నికల సన్నాహక సమావేశం మేడిపల్లి మండల కేంద్రంలోని పిఎస్ఆర్ గారెన్స్ లో నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పలు సూచనలను దిశా నిర్దేశం చేశారు.. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు ఎన్నికల్లో పెద్ద పీట వేసేలా బీసీ రిజర్వేషన్లు కల్పించారని,తద్వారా అనేక మంది బలహీన వర్గాలకు చెందిన వారికి అవకాశాలు వస్తున్నాయని తెలిపారు.. రాష్ట్రంలో గత 30 సంవత్సరాలుగా ఎస్సి ఎస్టీలు ఎదురు చూసిన వర్గీకరణ అమలు చేసారని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చెప్తూ ముందుకు పోవలన్నారు..రాష్ట్రంలో అధికారంలో

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరైన కొండూరి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 7

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ పూసల సంఘం ఆధ్వర్యంలో అలివేలు మంగ శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణోత్సవానికి ముఖ్యఅతిథిగా నఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు హాజరయ్యారు ఆలయ కమిటీ వారు ఆలయాన్ని పూల అలంకరణ తో అద్భుతంగా తీర్చిదిద్ది అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు గంభీరావుపేట మండలం తో పాటు చుట్టుపక్కల మండలాల జిల్లాల ప్రజలు పెద్ద ఎత్తున ఈ కళ్యాణాన్ని వస్తుంటారు వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్ల తోపాటు వచ్చిన భక్తుల కోసం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవం లో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్, సెస్ డైరెక్టర్ నారాయణరావు పూసల సంఘం కుల బాంధవులు మండలంలోని చుట్టూ గ్రామాల భక్తులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ దోకా కార్డ్ ఆవిష్కరణ

చిట్యాల,తెలంగాణ పత్రిక:

మంగళవారంరోజు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ దోక కార్డ్ ను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలల సమయంలో ఎన్నికల ముందు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలను అమలు చేసి పేద ప్రజల బడుగు బలహీన వర్గాల బతుకులను బాగు చేస్తున్నటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ రాష్ట్రం గత టిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఈ రాష్ట్రాన్ని దోపిడీ చేసి 7 లక్షల కోట్ల రూపాయలను అప్పు చేసి కోట్ల రూపాయలను దిగ మింగి అప్పుల రాష్ట్రంగా అప్పచెప్పి పోయిన కేసీఆర్ , మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ రాష్ట్రా ప్రభుత్వానికి బాకీ ఉన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి బాకీ లేదు..ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు 200 యూనిట్లు, ఏకకాలంలో రెండు లక్షల



రూపాయల రుణమాఫీని,ఆరోగ్యశ్రీని పది లక్షలకు పెంచి విద్యా ర్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అందించి ప్రతి గ్రామంలో పేదలకు ఇందిర మైండ్లను కట్టిస్తూ నిరు ద్యోగులకు 78 వేల ఉద్యోగాలను అందించి ధరణిని పాతరేసి భూభారతిని తీసుకువచ్చి ఈ రాష్ట్రంలో భూ సమస్యలను సత్వరంగా పరిష్కరిస్తూ రైతులకు ఎన్నో సేవలు అందిస్తూ రెండు సంవత్సరాల కాలంలో ఇన్ని సంక్షేమ పథకాలు అందించి ప్రజా పాలనను ఇంది రమ్మ కలలు నెరవేరుస్తూ ప్రజా మన్నలను పొందుతూ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా సురక్షితంగా ఆర్థికంగా మానసికంగా ఆరోగ్యంగా ప్రశాంత జీవనాన్ని అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాలే తన వృత్తి వ్యాపారం ఎంచుకొని అహర్నిశలు ఈ ప్రాంత ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు. ఈ విధంగా అభివృద్ధి పథంలో దూసుకు పోతున్న కాంగ్రెస్ పార్టీ రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్తి స్థాయిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తుందని భయంతో టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మండలలన్నీ ,ఊళ్ళు తిరుగుతూ ప్రజలకు మాయమాటలు చెబుతూ తమ ఉనికిని తమ పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి ఆరాట పడు తున్నారు కానీ వారి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు స్థానిక పోరులో టిఆర్ఎస్ పార్టీ గల్లంతవుడు ఖాయమని కాంగ్రెస్ జెండా ఎగరడం తథ్యమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధు వంశీ కృష్ణ , మండల మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కామిడి రత్నాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, జిల్లా కార్యదర్శి చిలుకల రాయకుమురు, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిలు గడ్డం కొమరయ్య, తదితరులు పాల్గొన్నా రు.

# కొమురం భీం జయంతి, వర్ధంతుల రోజులను సెలవు దినంగా ప్రకటించాలి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 7 తెలంగాణ పత్రిక:-

ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానీయుడు కొమురం భీమ్ జయంతి మరియు వర్ధంతి రోజులను రాష్ట్రవ్యాప్తంగా తప్పనిసరిగా సెలవు దినాలుగా ప్రకటించాలని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకగారి భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా, తుడుం దెబ్బ జిల్లా కమిటీ నాయకులు నిర్మల్ పట్టణంలోని కొమురం భీం విగ్రహాలకు, డిటిడిఓ కార్యాలయంలోని చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వెంకగారి భూమయ్య మాట్లాడుతూ.. కొమురం భీమ్ పోరాటం 'జల్ జంగల్ జమీన్' నినాదంతో నిజాం పాలకులకు వ్యతిరేకంగా సాగిందని గుర్తు చేశారు. ఆయన పోరాటం అణగారిన వర్గాల స్వయంపాలన, స్వాభిమానం కోసం సాగిన చరిత్రాత్మక ఉద్యమమని, ఆయన చూపిన ధైర్యం, త్యాగం నేటి తరానికి నిరంతరం స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. కొమరం భీమ్ ఆశయాలను గౌరవిస్తూ, ప్రభుత్వం ఈ



మహనీయుడి జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా కలెక్టరేట్లలో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. దాంతో పాటు, ఆదివాసి జిల్లాల్లో వేడుకల నిర్వహణ కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయల చొప్పున నిధులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన భీమ్ వర్ధంతి కేవలం సంస్మరణ దినంగా మిగిలి పోకూడదని, గిరిజనుల హక్కుల పరిరక్షణకు పాలకులు పునరంకితం కావాల్సిన రోజుగా నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివాసి మ్యూజియం ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు. కొమరం భీమ్ ఆశయ సాధనలో భాగంగా ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం రూపొందించిన సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం త్వరలోనే ఒక పెద్ద ఎత్తున కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు వెంకగారి భూమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ అధ్యక్షులు సాకి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోడుసం గోవర్ధన్, ఆదివాసి నాయకులు మంద మల్లేష్, సూరపు సాయన్న , బోసాని రాజేశ్వర్, రాజుల నారాయణ, అజ్గుల్ సాయినాథ్, అత్రం రాజు, తొడుసం శంభు చెంచు రామకృష్ణ, సూరపు భోజన్న, సాకి నరసయ్య, జుగునాక సౌజన్య, ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీం తీర్పు హర్షదాయకం

**-నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షుడుపంజాల జై హింద్ గౌడ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 7 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కు వ్యతిరేకంగా గోపాలరెడ్డి వేసిన కేసును సుప్రీంకోర్టు కొట్టి వేస్తూ ఇచ్చిన తీర్పుపై, నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు పంజాల జై హింద్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా ఆధిపత్య- పెత్తందారీ వర్గాలచేఅణచివేత-పీడన-దోపిడీలకు గురవుతూ,అన్ని రంగాలలో-అన్ని విధాల వెనుకకు నెట్టబడ్డ బీసీల రిజర్వేషన్లకు ఏ ఒక్కరు అడ్డు పడొద్దన్నారు. అలా అడ్డుపడితే తోటి సోదరులైన బీసీల నోటి కాడ కూడు లాక్కొని ,వారినిఅవమానపరిచినట్లేనన్నారు స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్-9 కు రాజ్యాంగపరంగా-చట్టపరంగా- న్యాయ పరంగా బలమైన ఆధారాలు ఉన్నాయన్నారు. రాజ్యాంగం లోని 243 డి-6 ప్రకరణం ప్రకారం ,స్థానిక రిజర్వేషన్లు నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. అలాగే



తెలంగాణ ఉభయ చట్ట సభలు,బీసీ రిజర్వేషన్ల బిల్లును అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి,చట్టబద్ధం చేశాయ న్నారు గతంలో సుప్రీంకోర్టు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్నప్పటికీ, సక్రమంగా బీసీల సమగ్ర కుల గణన నిర్వహించి,జనాభా లెక్కల తో ఖచ్చితమైన"ఎంపరికల్ డేటా" ఉంటే,దాని ప్రకారం రిజర్వేషన్లు పెంచుకోవచ్చని తీర్పు చెప్పిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆ విధంగానే డెడికేషన్ కమిషన్ ద్వారా చట్టబద్ధంగా బీసీ కులాల జనాభా లెక్కలు తేల్చిందన్నారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్-9 ద్వారా కేటాయించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు ఆటంకాలన్నీ తొలగి, చట్టబద్ధంగా నిర్వహించుకునేందుకు మార్గం సుగమమైనట్లే నన్నారు. పైగా అగ్రకుల పేదలకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిన 10 శాతం ఈ. డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్లతోనే 50 శాతం పరిమితి మించిపోయిందని, 42 శాతం బీసీల స్థానిక రిజర్వేషన్లకు కూడా,ఆ పరిమితి ఎట్టి పరిస్థితులలోనూ ఆటంకం కాదని తాము భావిస్తున్నామన్నారు. గతంలో మండల్ కమిషన్ అమలప్పుడు జరిగిన హింస- విధ్వంస కాండను దృష్టిలో పెట్టుకుని,ఆధిపత్య- పెత్తందారీ వర్గాలు ఈనాటి బిసి రిజర్వేషన్లను వ్యతిరేకించి, సమాజంలో శాంతియుత వాతావరణాన్ని చెడగొట్టొద్దని జైహింద్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు మంచి భోజనం ఎందుకు పెట్టరు

**-ఉపాధ్యాయులు విద్యార్థులతో భోజనం చేయాలి.**
**-జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ.**
**-జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి

పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి భోజనం ఎందుకు పెట్టరు అని పాఠశాల ఉపాధ్యాయులను వంట చేసే కార్మికులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రశ్నించారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజన ఆకస్మిక తనిఖీ నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పాఠశాలలో ఉండే ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు




విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని కమిటీ నిర్ణయించింది దానిని ఎందుకు పాటించడం లేదని ఉపాధ్యాయులను అడిగారు. ప్రభుత్వం నుంచి వచ్చే మధ్యాహ్నం భోజనం బిల్లులను ప్రభుత్వం ఇస్తున్నప్పటికీ రాలేదని తప్పుడు సమాచారం చేయడం సరికాదన్నారు. ఉపాధ్యాయులను విద్యార్థులకు విద్య చెప్పడంలో నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. 10వ తరగతి పరీక్షల్లో నూటికి నువ్వు శాతం విద్యార్థులు పాసయ్య విధంగా విద్య బోధించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించకుంటే షోకేజీ నోటీసు ప్రధానోపాధ్యాయులకు జారీ చేస్తామన్నారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్యోతి రాజు పీఈటి మధుసూదన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంజీవరెడ్డి, కాంతారావు, రామచందర్ ,దయాకర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి పరిశ్రమ ప్రమాద బాధితులకు ప్రకటించిన కోటి హామీ హామీగానే మిగిలిందా?

-సిఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు
ప్రభుత్వంపై విమర్శలు

పటాన్‌చెరు నియోజకవర్గం అక్టోబర్ 7 తెలంగాణ పత్రిక

సిగాచి పరిశ్రమ ప్రమాద బాధిత కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన కోటి రూపాయల నష్టపరిహారం 100 రోజులు గడిచినా ఇంకా నెరవేరలేదని, ఘోర దుర్ఘటనకు కారణమైన పరిశ్రమ యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపుతోందని సిఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు సిఐటీయూ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలతో కలిసి భారీ ధర్నా చేపట్టారు. అనంతరం జాయింట్ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా సిఐటీయూ పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్ కమిటీ కన్వీనర్ అతిమేల మానిక్ అధ్యక్షతన జరిగింది. చుక్క రాములు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రకటించిన కోటి రూపాయల నష్టపరిహారం నుంచి



ఇప్పటివరకు కేవలం 25 లక్షల రూపాయలు మాత్రమే బాధిత కుటుంబాలకు అందాయి. గాయపడిన కార్మికులకు పూర్తి పరిహారం ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి అన్నారు. సిఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ బాధిత కార్మిక కుటుంబాలకు న్యాయం జరిగే వరకు సిఐటీయూ అండగా ఉంటుంది. ఈ ప్రమాదంలో 143 మంది పనిచేస్తుండగా 54 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 46 మంది డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తించారు. మిగతా 61 మంది ప్రమాదం నుంచి బయటపడ్డారు. వీరిలో ఎక్కువ మంది బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బెంగాల్, అస్సాం, రాజస్థాన్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. వీరయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రకటించిన పరిహారం చెల్లించకుంటే బాధిత కుటుంబాలతో కలిసి సీఎం నివాసం వద్ద నిరసన చేస్తాం. కేంద్రం ప్రకటించిన రెండు లక్షల రూపాయల పరిహారం కూడా ఇంకా అందలేదు. మూడు నెలలుగా జీతాలు లేక కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి అన్నారు. సిఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్, రాష్ట్ర కార్యదర్శులు జే. వెంకటేష్, పద్మశ్రీ, నాయకులు రమ, సోమన్న, పి. పాండురంగారెడ్డి, శాంత కుమార్, రాజు, తలారి శ్రీనివాస్, నాగ ప్రసాద్, వెంకటేష్, చంద్రయ్య, బంగారాజు, పుల్లంరాజు, శంకరయ్య, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ పేరు మరియు ఫోటోతో నకిలీ వాట్సాప్ ఐడి

జిల్లా ప్రజలు అధికారులు నమ్మవద్దని ప్రకటన
విడుదల చేసిన కలెక్టర్ కార్యాలయం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 7 తెలంగాణ పత్రిక :-

అంతర్జాలం చేతికొచ్చాక ఆకతాయి మూకల అల్లరి రోజు రోజుకి మితిమీరి పోతుంది అనడానికి నిలువెత్తు నిదర్శనంగా ఈ చిత్రాన్ని చూస్తే అర్థమవుతుంది. ఏకంగా ఒక ఐఏఎస్ ఆఫీసర్ అయిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేరుతో నకిలీ వాట్సాప్ ఐడిని సృష్టించి కలెక్టర్ పేరుతో వాట్సాప్ ద్వారా అధికారులకు మెసేజ్లు చేస్తున్నట్లు అందులో స్పష్టంగా కనిపిస్తోంది. సైబర్ నేరాలను అరికట్టడంలో నిర్మల్ జిల్లా పోలీసుల పాత్ర చాలా కీలకంగా మారిన సమయంలో ఇలాంటి ఫేక్ ఐడి సృష్టించి జిల్లా అధికారిని పేరిట ప్రజలను తప్పుదోవ పట్టించేలా చేస్తున్న సైబర్ మోసగాళ్లను నిర్మల్ జిల్లా పోలీస్ యంత్రాంగం ఎట్టి పరిస్థితుల్లోనూ ఈజీగా తీసుకోబోదని తెలుస్తోంది. జిల్లా కలెక్టర్ ఫోటోతో నకిలీ వాట్సప్ ఐడి సృష్టించి అధికారులకు మెసేజ్ లు రావడంతో ఒక్కసారిగా సైబర్ నేరగాళ్ల పనే అని గమనించిన కొంతమంది అధికారుల దృష్టికి తీసుకెళ్లారు దీంతో అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం. జిల్లా కలెక్టర్ ఎవరినైనా సంప్రదించాలి అనుకుంటే కార్యాలయంలో ఉంచిన





నంబర్ ద్వారా మాత్రమే తప్ప ఎవరికీ వాట్సాప్ ద్వారా సందేశాలు పంపే వీలులేదని అందుకు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ మంగళవారం సాయంత్రం ఒక పత్రిక ప్రకటన ద్వారా కలెక్టర్ కార్యాలయం నుండి తెలియజేశారు. ఇదంతా ఒకలా ఉంటే సైబర్ నేరాలను అరికట్టడంలో నిర్మల్ జిల్లా పోలీసులు ఇప్పటికే ఒక అడుగు ముందుకేసి ఎప్పటికప్పుడు రక్షణ వ్యవస్థను మెరుగుపరుస్తూనే ఉంటోంది. అయినప్పటికీ ఏకంగా జిల్లా కలెక్టర్ ఫోటో తో పాటు పలువురు అధికారులకు మెసేజ్లు చేసినట్లు కనిపిస్తున్న ఈ చిత్రాన్ని చూస్తుంటే సైబర్ నేరగాళ్ల పనితీరు ఎలా ఉందో స్పష్టంగా కనిపిస్తోంది. అంతకుమించిన రక్షణ వ్యవస్థను కలిగి ఉన్న నిర్మల్ జిల్లా పోలీసు యంత్రాంగం సైతం సైబర్ నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించలేమని త్వరలోనే ఇలాంటి మోసపూరిత లేదా ప్రజలను మభ్యపెట్టేలా తయారు చేస్తున్న ఫేక్ ఐడిలను సృష్టిస్తున్న వారిని పట్టుకుని తీరతామని అంటున్నారు. సైబర్ నేరగల చేతిలో




ఇప్పటివరకు దేశవ్యాప్తంగా కొన్ని వేల కేసులు నమోదైనప్పటికీ వారి ఆగడాలకు మాత్రం అడ్డుకట్ట వేయలేని పరిస్థితి వస్తోంది ఎందుకంటే వారు ఎప్పటికప్పుడు సిస్టం జనరేటర్ లోకి మోసపూరిత మాల్వేర్ ల ద్వారా ఇలాంటి పనులు చేస్తుండడం వల్ల ఎక్కడ మొదలవుతుందో అర్థం కాని పరిస్థితి అయినప్పటికీ ప్రజలు మరియు అధికారులు, పాత్రికేయులు అప్రమత్తంగా ఉండాలంటు మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుండి ప్రెస్ నోట్ విడుదల అయింది. ఇలాంటి ఫేక్ వాట్సాప్ ఐడి లేదా ఇతరత్రా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ల నుండి అధికారులు మెసేజ్ చేసినట్లు వస్తే తప్పకుండా పోలీసులకు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని అంటున్నారు పలువురు విశ్లేషకులు.

# ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 7.

బోధన్ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని పి ఆర్ టి యు భవన్లో విద్యార్థి సంఘా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు విద్య రంగ సమస్యలపై అనేక విషయాలను చర్చించడం జరిగినది ముఖ్యంగా బోధన్ పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల వేధింపు ఎక్కువైందని దోపిడి కి హద్దు అదుపు లేకుండా పోయిందని సందర్భంగా చర్చించడం జరిగింది ఫీజుల దోపిడికి వ్యతిరేకంగా ఉద్యమించాలని చర్చించడం జరిగింది ఫీజులు చెల్లించుటకు కట్ ఆఫ్ డేట్ లని పెట్టి విద్యార్థులకు వేధించడం సమంజసం కాదని అన్నారు స్కాలర్షిప్, రియాబర్స్మెంట్ రాలేదని క్లాస్ రూమ్ లో నుండి బయటకు పంపడం చేస్తే ఏమాత్రం సహించేది




లేదని తేల్చి చెప్పారు ప్రవేట్ విద్యాసంస్థల్లో ఫీజులో దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఏకగ్రీవంగా నిర్ణయించుకోవడం జరిగింది ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారి అండ ఉన్నదని మాకు ఎవరు ఏమి చేయలేరని కొందరు విద్యాసంస్థల యాజమాన్యాలు విర్రవీగుతున్నాయని వారిని చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది అంతేకాకుండా బోధన్ లో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని అలాగే ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ భవనాల అద్దె బిల్లులు చెల్లించాలని, పక్క భవనాలను నిర్మించాలని ,పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని తదితర అంశాలపై ఉద్యమ కారాచరణకి తీర్మానించడం జరిగింది విద్యారంగ సమస్యలపై ఎమ్మెల్యే గారు దృష్టి కేంద్రీకరించాలని ఈ సందర్భంగా వారిని కోరారు అలాగే గత 20 సంవత్సరాలుగా ఆంధ్రప్రభ విలేకరిగా సేవలందించిన ఉమాకాంతన్నకి మౌనం పాటిస్తూ నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు నాగరాజు , బాల్ రాజ్,గౌతమ్ కుమార్, సంజయ్ ,సాయికుమార్ ,మౌనిక మోసిన్ , సంతోష్, రాజేందర్ , రాజన్న , జనార్ధన్ , శ్రీకాంత్ ,సతీష్, నరేష్, ప్రతాప్, నరేందర్, నాతో పాటు వామపక్ష నాయకులు శంకర్ గౌడ్ వరదయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవ్యవస్థపై మతోన్మాదుల దాడిని కండించాలి

-సిజెఐ గవాయ్ దాడి ఘటన న్యాయవావస్థను దెబ్బతీసే కుట్ర
-దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి
-సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య
-సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 7 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కొత్తగూడెం : భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై మతోన్మాద ముసుగులో ఉన్న న్యాయవాది జరిపిన దాడి ప్రజాస్వామ్య పునాదులపై జరిగిన దాడి అని, ఈ దాడిని భారతీయ సమాజం ముక్తకంఠంతో కండించాలని సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు. సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ న్యాయస్థానంలో జరిగిన దాడిని నిరసిస్తూ సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పోస్టాఫీసు సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా



శిక్షించాలని, న్యాయవ్యవస్థకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేశ న్యాయవ్యవస్థకు ప్రతీక అని, ఆయనపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య పునాదులపై దాడి చేయడమేనని, ఇలాంటి సంఘటనలు న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీస్తాయని అన్నారు. ప్రభుత్వం తక్షణం దాడి వెనుక ఉన్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం చెప్పే గొంతుకలను బెదిరించడం, దాడులకు పాల్పడటం సరైది కాదని, న్యాయవాదులకు, న్యాయమూర్తులకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేనని, జరిగిన సంఘటనపై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు.



కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గనిగళ్ల వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, జిల్లా సమితి సభ్యులు, కరిసే రత్నకుమారి, గౌనె మణి పట్టణ సహాయ కార్యదర్శిలు మాచర్ల శ్రీనివాస్ పిడుగు శీను వన్ టౌన్ ఏరియా సహాయ కార్యదర్శి కొల్లాపూర్ ధర్మరాజు త్రీ టౌన్ ఏరియా సహాయ కార్యదర్శి బోయిన విజయకుమార్ రామవరం బ్రాంచ్ కార్యదర్శి మద్రి గోపి, రామారం ఏరియా ఆరువార్డులు ఇన్చార్జి కార్యదర్శి మండల రాజు మహిళ సమైక్య పట్టణ అధ్యక్షురాలు , షహీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టి భాగ్యలక్ష్మి, ఆర్గనైజర్ కార్యదర్శి కైసర్, నస్రిన్ కత్తెర రాములు, కొత్తగూడెం పట్టణ కార్యవర్గ సభ్యులు, గౌనె సురేష్ రామవరం ఏరియా సహాయ కార్యదర్శి , గుత్తుల శ్రీనివాస్, బాదావత్ రంజీ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



మఠంపల్లి, అక్టోబర్ 7(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు బుధవారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హెూమం జరిగినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు , పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణం లో పాల్గొన్నవారు నరసింహారెడ్డి పద్మా దంపతులు, నవీన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. దేవాలయం నిత్య అన్నదానంలో 65 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

## ఎలక్షన్ కూడా పరిశీలించిన కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి ,అక్టోబర్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారంజిల్లా కేంద్రంలో గల ఎలక్షన్ గోడౌన్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ తో కలిసి సందర్శించి ఈవీఎంలను భద్రపరిచిన గదుల వద్ద రక్షణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా ఈరోజు ఇవిఎం గోడౌన్ సందర్శించి రక్షణ చర్యలను పరిశీలించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఇవేం గోడౌన్లో సిసి కెమెరాలు 24 గంటలు పని చేసేలా చూడాలని, ఇసిఐ మార్గదర్శకాలు ప్రకారం నిరంతరం బందోబస్తు నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి తాసిల్దార్ జనార్ధన్, ఎలక్షన్ డిటి తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



కామారెడ్డి,అక్టోబర్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాకవి వాల్మీకి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "మహర్షి వాల్మీకి ఆదికవి, ఆయన రచించిన రామాయణం నిత్యనూతన గ్రంథం. ఆయన చూపిన సత్యం, ధర్మం, న్యాయం మార్గం ప్రతి మనిషి జీవనానికి మార్గదర్శకం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, ట్రైని డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, డిఎస్సీడీవో వెంకటేష్, డిఎం డబ్ల్యూ సతీష్ యాదవ్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ , సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్ , నరేష్ , అశ్వాక్, జీవన్, శాంతయ్య, స్వామి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ ఆయుధాలు అప్పగించాలి

-పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 07, (తెలంగాణ పత్రిక)



స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా లైసెన్స్ ఆయుధాలు సంబంధిత పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. జామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గల వారు ఆర్మ్స్ లైసెన్స్ పొందిన వారు సెక్షన్ 21 ఆఫ్ ఆర్మ్స్ యాక్టు 1959 ప్రకారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని ఆర్మ్స్ లైసెన్స్ పొంది ఉన్నవారు వారి యొక్క లైసెన్స్ ఆయుధాలను సంబంధింత పోలీస్ స్టేషన్లలో ఈనెల 9లోపు జమ చేయాలని తెలిపారు. ఎవరయిన లైసెన్స్ ఆయుధాలు జమ చేయనట్లయితే వారిపై ఆర్మ్స్ యాక్టు ప్రకారంగా చట్టరిత్య చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైతే అట్టి ఉత్తర్వుల నుండి మినహాయింపు పొందగోరుతారో వారు, నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు కార్యాలయంలోని సంబంధిత అధికారి 8 రాతపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం సీఎంను కలిసిన ఎమ్మెల్యే

కామారెడ్డి, అక్టోబర్ 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



భారీ వరదలకు అతలాకుతమైన కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి నియోజకవర్గం కు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ముఖ్యమంత్రిని కోరారు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, రాష్ట్ర సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, మరమ్మతు పనుల పురోగతి గురించి ఎమ్మెల్యే మదన్మోహన్ వివరించారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని మైనర్ ఇరిగేషన్ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్న కారణంగా వాటిని తక్షణమే పునరుద్ధరించాలని సీఎంని అభ్యర్థించారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు అదనపు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదనపు ఇందిరమ్మ ఇల్లు మంజూరు వంటి అంశాలపై కూడా సవివరంగా చర్చించారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, అవసరమైన నిధులను త్వరితగతిన విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే మదన్మోహన్ తెలిపారు.

## శంషాబాద్ మున్సిపాలిటీ అధికారుల సమీక్ష సమావేశం.



రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 07, తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ పురపాలక సంఘ కార్యాలయ కౌన్సిల్ హాలులో అన్ని విభాగాల అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించబడింది ఈ సమావేశంలో వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వాహణ, ట్రేడ్ లైసెన్స్, జనన, మరణ ధృవీకరణ పత్రల జారీ, ఎల్ ఆర్ ఎస్, భవన నిర్మాణ అనుమతులు, అక్రమ నిర్మాణల పై చర్యలు, అడ్వర్ టైస్మెంట్, పన్నుల వసూలు కోర్టు కేసులు, నూతన సంఘాల ఏర్పాటు, వివిద లక్ష్యాల సాదన, స్ట్రీట్ వెండర్స్ జోన్స్ విధానం, భువన్ జీయో ట్యాగ్గింగ్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్-అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు చేపట్టుట, వీధి దీపాల నిర్వాహణ, రిపైర్స్, వన మహోత్సవం నందు టార్గెట్ ప్రకారము మొక్కలు నాటుట, సంరక్షణ పై సమీక్షించారు.

## హైకోర్టులో రెడ్డి నాయకులు వేసిన పిటిషన్ రద్దు చేయాలి

-గ్రేటర్ హైదరాబాద్ శివసేన అధ్యక్షులు డాక్టర్ గౌటే గణేష్

తెలంగాణ పత్రిక అక్టోబర్ 7





42 శాతం బీసీ రిజర్వేషన్లకి వ్యతిరేకంగా తెలంగాణ హైకోర్టులో రెడ్డి నాయకులు వేసిన పిటీషన్ రద్దు చేయాలని హైకోర్టు సీనియర్ న్యాయవాది పి రాజేష్ గ్రేటర్ హైదరాబాద్ శివసేన(యు బి టి) అధ్యక్షుడు గౌటే గణేష్ ఇట్టి విషయాన్ని ఖండిస్తూ హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేయటం జరిగింది ఒకవేళ 42 శాతం బీసీ రిజర్వేషన్లకి ఇబ్బంధికర పరిస్థితులు ఏర్పడితే దీనికి పూర్తిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ భజ్యత వహించాలి అంటూ శివసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి పన్నంవార్ శ్రీహరి గౌడ్. గ్రేట్రర్ అధ్యక్షుడు గౌటే గణేష్. శివసేన (యు బి టి) డిమాండ్ చేశారు రాబోయే రోజుల్లో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ విషయాన్ని హైకోర్టు కీ వచ్చిన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తో తెలియచేస్తు బీసీల కోసం శివసేన పార్టీ చేసే ఉద్యమంలో పార్టీ వెంట అన్ని బీసీ సంఘాలు మేధావులు విద్యా వేత్తలు పాల్గొనాలని కోరడం జరిగింది.

## ఆటో బోల్తా పలువురికి గాయాలు

కామారెడ్డి, అక్టోబర్ 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వేగంగా వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తాపడడంతో పలువురికి తీవ్ర గాయాలు అయిన ఘటన సోమవారం సాయంత్రం కామారెడ్డి జిల్లా బాన్సువాడలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బిచ్కుంద నుంచి ఆటోలో పదిమంది బాన్సువాడకు వస్తున్న క్రమంలో తాడ్కోల్ శివారులో అదుపుతప్పి బోల్తా పడింది. ప్రయాణికులతో పాటు ఆటో పైన ఐరన్ సలాకాలు తరలిస్తుండడంతో అధికలోడుతో అదుపుతప్పి బోల్తా పడింది. ఆటోలో ఉన్న ఇద్దరికీ తలకు, కాళ్లకు బలమైన గాయాలు కావడంతో నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఆటోలో ఎక్కువమంది మహిళలు ప్రయత్నిస్తున్నారు.

# ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందివ్వడమే టీజీ. ఎన్.పి.డి.సి.ఎల్ లక్ష్యం

-పంట కోతలు పూర్తయితే వెంటనే నూతన కనెక్షన్ల మరమ్మత్తు కార్యక్రమాలు చేపట్టాలి

-ప్రజలకు, రైతాంగానికి అనవసర కోతలు లేకుండా, నాణ్యమైన విద్యుత్ అందించాలి-సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 7 తెలంగాణ పత్రిక:-





మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టీజీ. ఎన్.పి.డి.సి.ఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులతో, విద్యుత్ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో విద్యుత్ వినియోగంపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో కొత్త విద్యుత్ ఉపకేంద్రాలు, విద్యుత్ లైన్లు అవసరముంటే వెంటనే తమకు ప్రతిపాదనలు పంపాలన్నారు. అటవీ ప్రాంతాల్లో నూతన విద్యుత్ కేంద్రాల నిర్మాణం, విద్యుత్ స్థంబాల స్థాపన, తదితర నిర్మాణాల విషయంలో అటవీ అనుమతులు వీలైనంత త్వరగా పొందాలన్నారు. అటవీ అధికారులతో సమన్వయ పరుచుకోవాలని సూచించారు. నిర్మాణాలకు సంబంధించి వ్యయ అంచనాలు సిద్ధం చేసి నివేదికలు పంపాలన్నారు. నిర్మాణాలకు అవసరమైన స్థల సేకరణ వేగవంతంగా పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని, రైతాంగానికి, గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండేలా ఇప్పటి నుంచే ప్రణాలికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పంట కోతలు పూర్తవ్వగానే అవసరమైన చోట పంట పొలాల్లో నూతన విద్యుత్ లైన్లు, మరమత్తులు చేపట్టాలన్నారు. ప్రజలకు, రైతాంగానికి అనవసర కోతలు లేకుండా, నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. విద్యుత్ మరమ్మత్తులు, విధులు నిర్వహించే సిబ్బంది తప్పనిసరిగా భద్రతా పరికరాలు ధరించాలని తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీ.ఆర్.ఎస్. టికెట్ కోసం ఆశావాహుల పోరు! రేండ్లగూడ ధర్మారం ఎంపీటీసీ బరిలో సీనియర్ సామాజికవేత్త మామిడి విజయ్

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి, జితేందర్, అక్టోబర్ 07:



జన్నారం: ఖానాపూర్ నియోజకవర్గంలో బీ.ఆర్.ఎస్. పార్టీ ఎంపీటీసీ టికెట్ల కోసం ఆశావాహుల పోటీ రోజురోజుకూ పెరుగుతోంది. జన్నారం మండలంలోని రేండ్లగూడ ధర్మారం ఎంపీటీసీ స్థానం నుంచి పార్టీ బీ ఫామ్ ఆశిస్తున్న వారిలో సీనియర్ సామాజికవేత్త, రేండ్లగూడ గ్రామ పౌరుడు మామిడి విజయ్ ముందున్నారు. జాన్సన్ నాయక్ సమావేశంలో వినతి: నియోజకవర్గ ఇన్చార్జ్ బుక్య జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో జ్యోతి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మామిడి విజయ్ తన అభ్యర్థిత్వాన్ని గట్టిగా సమర్థించుకున్నారు. బీ.ఆర్.ఎస్. పార్టీ తరపున తనకు ఎంపీటీసీ బీ ఫామ్ ఇవ్వాలని ఆయన జాన్సన్ నాయక్‌ను కోరారు. రాజకీయ 'పంచ'తంత్రం: "గతంలో ఐదు సార్లు రాజకీయంగా ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం నాకుంది. గ్రామ స్థాయిలో ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్‌గా... అలాగే నియోజకవర్గంలో మంచిర్యాల శాసనసభ్యుడు, ఎంపీ, ఎమ్మెల్సీ స్థాయి ఎన్నికల్లోనూ నా అదృష్టాన్ని పరీక్షించుకున్నాను," అని మామిడి విజయ్ తెలిపారు. సుదీర్ఘ వామపక్ష (సీపీఎం, సీపీఐ) రాజకీయ నేపథ్యం కూడా తనకు అదనపు బలం అని పేర్కొన్నారు. గెలుపుపై ధీమా... బీ ఫామ్ కావాల్సిందే! "మానవతా దృక్పథంతో, ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాను. ప్రస్తుత పరిస్థితుల్లో అత్యధిక భారీ మెజార్టీతో గెలవబోయే అభ్యర్థిని నేనే. అందుకే బీ.ఆర్.ఎస్. టికెట్‌ను ఆశిస్తున్నాను. నాకు అవకాశం ఇస్తే, తప్పక విజయం సాధించి, ప్రజాసేవలో ముందుంటాను," అని ఆయన గట్టి ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం విజయ్ రాజకీయ అనుభవాన్ని, ప్రజాసేవ చేయాలనే ఆకాంక్షను పరిగణనలోకి తీసుకుంటుందో లేదో వేచి చూడాలి.

## అధికారుల నిర్లక్ష్యంతో నరకయాతన: కామన్ పల్లిలో బురద దారి, సాయి కుమార్ ఇంటికి చేరాలంటే ముప్పే

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి, అక్టోబర్ 07:





జన్నారం మండలంలోని కామన్ పల్లి గ్రామంలో నెలకొన్న దారి దుస్థితి గ్రామ పంచాయతీ అధికారుల తీరుకు అద్దం పడుతోంది. గ్రామంలోని నివాసి జాడి సాయి కుమార్ ఇంటికి వెళ్లే దారి పూర్తిగా దెబ్బతిని, చిన్నపాటి వర్షానికే చెరువును తలపిస్తుండడంతో, ఆయన కుటుంబం తీవ్ర ఇక్కట్లు పడుతోంది.రోడ్డు కాదు, ఇది 'బురద గుంత': సాయి కుమార్ ఇంటికి వెళ్లే దారి గత కొంతకాలంగా మరమ్మతులకు నోచుకోలేదు. వర్షం పడిన వెంటనే దారిలో మోకాలి లోతు వరకు నీరు నిలిచిపోయి, మొత్తం బురదమయంగా మారుతోంది. ఆ నీరు కొన్ని రోజులు అక్కడే నిల్వ ఉండటం వలన, దోమలు, ఇతర క్రిముల బెడద అధికమై, ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతాయేమోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు ప్రమాదకరమే: వర్షం పడిన రోజుల్లో పాఠశాలకు వెళ్లే పిల్లలు, కూలి పనులకు వెళ్లేవారు ఆ బురద గుండా నడవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేకించి, సాయి కుమార్ ఇంట్లో ఎవరికైనా అత్యవసరం వచ్చినా, ఈ దారి దాటి వెళ్లాలంటే ఒక సాహసమే చేయాల్సి వస్తోంది. "వర్షం పడితే ఇంటి నుంచి బయటకు రావడమే మానుకుంటున్నాం. అసలు మేము ఈ గ్రామంలో ఉంటున్నామా, లేదా గ్రామ పంచాయతీ అధికారులు మమ్మల్ని పట్టించుకోవడం మానేశారా?" అని సాయి కుమార్ ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం: ఈ సమస్యపై గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు విన్నవించినా, 'చూద్దాం, చేస్తాం' అనే తప్ప, ఇప్పటివరకు కనీస స్పందన కూడా లేకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత గల అధికారులు, ఇంతటి కనీస మౌలిక వసతిని కూడా కల్పించకపోవడం వారి నిర్లక్ష్యానికి పరాకాష్ట అని విమర్శిస్తున్నారు. తక్షణమే నిధులు కేటాయించాలి: ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు మరియు మండల ప్రజా ప్రతినిధులు ఈ సమస్యపై దృష్టి సారించి, దారి మరమ్మతులకు తక్షణమే నిధులు కేటాయించాలని, జాడి సాయి కుమార్ ఇంటికి శాశ్వత రోడ్డు సౌకర్యం కల్పించాలని కామన్ పల్లి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరిస్తున్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలించడానికి ప్రతిఒక్కరు సహకరించాలి

-బాల్య వివాహాలతో అమ్మాయి జీవితంలో ఎన్నో అనర్థాలు కలుగుతాయి

- సాధన ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్

కామారెడ్డి, అక్టోబర్ 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



బాల్యవివాహాలతో అమ్మాయిల జీవితాల్లో ఎన్నో అనర్థాలు కలుగుతాయని సాధన ఎన్జీవో కామారెడ్డిజిల్లా కోఆర్డి నేటర్ గిరిజ అన్నారు. మంగళవారం కామారెడ్డి పాల్వంచ, మాచారెడ్డి మండలల పరిధిలోన గ్రామాల్లోని దేవాలయాలు, చర్చిలు, మస్జీదుల ఆవరణలో బాల్యవివాహాల నిర్మూలన బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గిరిజ మాట్లాడుతూకామారెడ్డి జిల్లాలో బాల్య వివాహాలను నిర్మూ లించడానికి ప్రతిఒక్కరు సహకరించాలని తెలిపారు. బాల్య వివాహాలు చేయడం ద్వారా అమ్మాయి జీవన విధానంలో, మానసిక స్థితిలో పరిపక్వత చెందక భవిష్యత్తులో వారి జీవితంలో ఎన్నో రకాల నష్టాలు జరుగుతాయన్నారు. బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్లు వయసు దాటిన తర్వాతనే వివాహాలు చేయాలని స్పష్టం చేశారు. సమాజంలో బాల్య వివాహాలు జరిగితే నెం 1098, పోలీస్ శాఖ 100 నెంబర్లకు సమాచారం ఇవ్వాల ని సూచించారు. ఈ కార్యక్రమంలో సాధన సంస్థ సభ్యులు జ్యోతి, సంధ్య, రాణి, మమత తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీహరి నివాసంలో కాంగ్రెస్ బీసీ నేతల భేటీ



హైదరాబాద్, అక్టోబర్ 07, తెలంగాణ పత్రిక:

మంత్రి వాకిటి శ్రీహరి నివాసంలో భేటీ అయినా కాంగ్రెస్ బీసీ నేతలు. సమావేశంలో పాల్గొననున్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎంపీ సురేష్ షెట్కర్, అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకరయ్య, రాజ్ ఠాకూర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర బీసీ నేతలు. రేపు హైకోర్టులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టులో వేసిన పిటిషన్ పై వాదనలు ఉండడంతో ప్రభుత్వం నుండి హైకోర్టులో బలమైన వాదనలు వినిపించేలా సమావేశంలో చర్చించిన నేతలు.

# ఇంటర్నెట్ అందుబాటులో లేనప్పుడు యూపీఐ పేమెంట్ ఎలా చేయాలి..?

**ఆఫ్‌లైన్ యూపీఐ పేమెంట్ అంటే ఏమిటి...?**
**ఆఫ్‌లైన్ సేవ కోసం రిజిస్ట్రేషన్ ఎలా చేసుకోవాలి..?**
**ఆఫ్‌లైన్‌లో పేమెంట్స్ చేయడం ఎలా...?**

తెలంగాణ పత్రిక బ్యూరో,(పురాణం సురేష్), తెలంగాణ పత్రిక

నేటి డిజిటల్ యుగంలో ప్రపంచంలో యూపీఐ లావాదేవీలు ఒక సాధారణ విషయంగా మారాయి.గూగుల్ పే,ఫోన్ పే, పేటీఎం వంటి యాప్‌ల ద్వారా కొన్ని సెకన్లలోనే డబ్బును పంపించడం,స్వీకరించడం జరుగుతోంది.అయితే, ఈ ట్రాన్సాక్షన్స్‌కి తప్పనిసరిగా ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం.మరి,ఇంటర్నెట్ అందుబాటులో లేనప్పుడు,స్మార్ట్‌ఫోన్‌లో డేటా అయిపోయినప్పుడు అత్యవసరంగా పేమెంట్ చేయాలంటే ఏం చేయాలి? దీనికోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పి సి ఐ) ఒక సులభమైన ఆఫ్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది.దీని గురించి పూర్తి వివరాలు ఇలా తెలుసుకుందాం.

ఆఫ్‌లైన్ యూపీఐ పేమెంట్ అంటే ఏమిటి...? ఇంటర్నెట్ లేకుండా కేవలం ఫోన్ డయలర్ ద్వారా యు ఎస్ ఎస్ డి టెక్నాలజీని ఉపయోగించి చేసే యూపీఐ లావాదేవీలను ఆఫ్‌లైన్ యూపీఐ పేమెంట్ అంటారు. దీనికోసం (*99\#)అనే ప్రత్యేకమైన డయల్ కోడ్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది.ఈ (*99\#)సేవ దేశంలోని 83 ప్రముఖ బ్యాంకులతో కనెక్ట్ అయి ఉంది.అంతేకాకుండా, ఇది 13 భాషల్లో అందుబాటులో ఉంది. ఆఫ్‌లైన్ సేవ కోసం రిజిస్ట్రేషన్ ఇలా చేసుకోవాలి...! ఆఫ్‌లైన్ ద్వారా యూపీఐ సేవలను ఉపయోగించుకోవాలంటే, ముందుగా మీ మొబైల్ నంబర్‌ను రిజిస్టర్ చేసుకోవాలి.మీ బ్యాంకుతో రిజిస్టర్ అయి ఉన్న మొబైల్ నంబర్ నుంచి *99\# డయల్ చేయండి.తదుపరి ఆప్షన్‌లో మీకు కావాల్సిన భాషను ఎంచుకోండి. ఇప్పుడు మీ బ్యాంకు పేరు లేదా ఐఎఫ్ ఎస్ సి కోడ్ మొదటి నాలుగు అంకెలు ఎంటర్ చేయాలి.మీ మొబైల్ నంబర్‌కు లింక్ అయి ఉన్న బ్యాంకు ఖాతాల జాబితా కనిపిస్తుంది.వాటిలో మీరు ఉపయోగించాలనుకునే ఖాతాను ఎంచుకోండి .చివరగా,మీ డెబిట్ కార్డు చివరి ఆరు అంకెలు తర్వాత ఎక్స్‌పైరీ డేట్‌ను ఎంటర్ చేయాలి. ఈ ప్రక్రియ పూర్తయితే, ఆఫ్‌లైన్ యూపీఐ సేవలకు మీ ఆఫ్‌లైన్‌లో పేమెంట్స్ చేయడం ఎలా...? రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత, ఇంటర్నెట్ లేనప్పుడు కూడా ఇలా పేమెంట్స్ చేయొచ్చు. రిజిస్టర్ అయిన మొబైల్ నుంచి (*99\#)డయల్ చేయండి. తర్వాత స్క్రీన్‌పై వచ్చే ఆప్షన్స్‌లో,డబ్బు పంపడంకోసం 1ని ఎంటర్ చేయాలి.ఎవరికైతే డబ్బు పంపాలో వారి యూపీఐ ఐడీ,ఫోన్ నంబర్, బ్యాంకు ఖాతా వివరాలను ఎంటర్ చేయాలి. తర్వాత మీరు పంపాలనుకుంటున్న మొత్తాన్ని ఎంటర్ చేయండి.ఆ తర్వాత మీ యూపీఐ పిన్‌ను ఎంటర్ చేసి నిర్ధారించండి.అంతే నెట్‌వర్క్ ఉన్నంతవరకు,ఇంటర్నెట్ అవసరం లేకుండానే అవతలి వ్యక్తికి పేమెంట్ విజయవంతంగా చేరుతుంది. ముఖ్య గమనిక ఆఫ్‌లైన్‌లో చేసే ప్రతి ట్రాన్సాక్షన్‌కు వినియోగదారుడికి రూ.0.50 (50 పైసలు) చార్జ్ అవుతుంది. అత్యవసర పరిస్థితుల్లో ఈ సేవ ఎంతగానో ఉపయోగపడుతుంది.

# లింగన్నపేటలో ఘనంగా గరుడ సేవ

**-ఎక్కడ చూసినా శ్రీవెంకటేశ్వర స్వామి నామస్వరమే**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 7

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేటలో శ్రీ హరిహర దేవస్థానం పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం శ్రీ వేంకటేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా వేద పండితుల మంత్రోత్సరణ నడుమ హెూమం బలిహరణం నిర్వహించారు. గోవింద నామస్మరణలతో పురవీధులు మారుమోగాయి.శ్రీ వెంకటేశ్వర స్వామి గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. గరుడ వాహనంపై పురవీధుల గుండా ఊరేగింపు



నిర్వహించారు. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.యువతుల కోలాటం, కళాకారుల నృత్యాలు అలరించాయి. స్వామి వారిని మహిళలు మంగళ హారతులతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం కన్నుల పండుగ జరగనుంది.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర



స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ చైర్మన్ దొంతి నేని పాపారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు రామాచారి రామయ్య పంతులు సూర్య పంతులు రాధాకృష్ణ గిరి ఆలయ కమిటీ వైస్ చెర్మన్ జోగు సురేష్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు న్యాయ మూర్తి పై దాడి కి కామారెడ్డిలో నిరసన

కామారెడ్డి ,అక్టోబర్ 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై సోమవారంజరిగిన దాడిని నిరసిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం మహనీయుల విగ్రహాల ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సిజెఐ పై దాడి చేయడం అంటే భారత రాజ్యాంగం మీద ఈ దేశ ప్రజల మీద దాడి చేసినట్టే అన్నారు. సీజేఐ పై దాడి చేసిన న్యాయవాది మీద దేశద్రోహం కేసు నమోదు చేయాలని పలువురు డిమాండ్ చేశారు. బిజెపి మోడీషా పాలనలో దేశ అత్యున్నత న్యాయ న్యాయమూర్తి పై దాడితో



న్యాయవ్యవస్థను ప్రభావితం చేసి పూర్తిగా తమ స్వాధీనంలోకి తీసుకొనే ప్రయత్నంలో భాగంగానే ఈ దాడి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ న్యాయవాది క్యాతం సిద్ధిరాములు, కొత్తపల్లి మల్లన్న, సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్, బీసీ సంఘం సాప శివరాములు, టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్, ఎస్సీ ఎస్టీ ఉపదేశ సంగం రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకటి, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది ఎల్ ఎన్ ఆజాద్ , ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్ ,బివిఎం జిల్లా అధ్యక్షులు బుల్లెట్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరుమాండ్ల రాజనర్సింహ, సంగి రాయలింగం, కొత్త నరసింహులు, పడిగ రాజు, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు, దళిత క్రైస్తవులకు గౌరవం అవసరం

**-మంత్రి లక్ష్మణ్ పై మంత్రి పొన్నం వ్యాఖ్యలను ఖండించిన టీయూసిపీఏ నాయకులు**

హైదరాబాద్, అక్టోబర్ 07, తెలంగాణ పత్రిక:

క్రైస్తవులకు క్రైస్తవులకు, దళిత క్రైస్తవులకు గౌరవం అవసరమని, రాష్ట్ర మైనారిటీ, దళిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్, పాస్టర్స్ అసోసియేషన్ (టీయూసిపీఏ) 33 జిల్లాల క్రైస్తవులు, దళిత క్రైస్తవులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రుల మధ్య సంభాషణలో "దున్నపోతు" వంటి అవమానకర పదజాలం వాడటం అసహ్యకరమైనది. ప్రజాస్వామ్యంలో పదవిలో ఉన్న మంత్రులు మర్యాద, భాష, వ్యవహార శైలి విషయంలో ఆదర్శంగా ఉండాలి. ఈ వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత దూషణ కాదని, దళిత గౌరవానికి అవమానమన్నారు. 'దున్నపోతు' అన్న పదం దళితుల పట్ల తరతరాలుగా వాడిన హీనభావనను ప్రతిబింబిస్తుందని, ఇటువంటి వ్యాఖ్యలు ఒక దళిత మంత్రిపై రావడం రాష్ట్ర రాజకీయ సంస్కృతికి మచ్చని అన్నారు. దళిత మంత్రిని ఇలాగే అవమానించడం దళిత సమాజాన్ని మొత్తం అవమానించినట్టేనని, తెలంగాణలో సమానత్వం, సామాజిక న్యాయం



సాధించాలనుకున్న కాంగ్రెస్ విలువలకు ఇది విరుద్ధమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ సభ్యులు ఈ విషయాన్ని పరిశీలించి, దళితులకు న్యాయం చేయాలని కోరుతున్నామని, తక్షణం ఈ ఘటనపై వివరణ తీసుకొని చర్యలు చేపట్టాలని కోరారు. దళిత గౌరవం పట్ల ప్రభుత్వం అచంచలంగా ఉందని స్పష్టంగా ప్రకటించాలని, మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం సోషల్ మీడియా వివరణతో కాదని, దళిత సమాజం ముందు స్పష్టమైన పశ్చాత్తాపం వ్యక్తం చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఇలాంటి భాషను ఉపయోగించే నేతలకు సంస్కారబోధ అవసరం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను గౌరవించే, ఆత్మగౌరవాన్ని కాపాడే వాతావరణం కల్పించాలని కోరారు. రాజకీయ భిన్నాభిప్రాయాలు సహజం కానీ అవమానం అనేది అసహ్యమైన చర్య అని, దళితుల పోరాటం గౌరవం కోసం, కుర్చీ కోసం కాదని, ఈ విలువలు గుర్తు పెట్టుకోవాలని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో మంత్రులు ప్రజా ప్రతినిధులు, వారు మాట్లాడే ప్రతి మాటకు బాధ్యత ఉంటుందని, ఇది కేవలం వ్యక్తిగత అవమానం కాదు, సామాజిక అవమానమని అన్నారు. సమాజంలో దళితుల గౌరవాన్ని కాపాడేలా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ అవమానానికి వ్యతిరేకంగా క్రైస్తవ సామూహిక ఆందోళనలు చేయాలన్న ఆలోచనలో ఉన్నాయని, చివరగా "దళిత గౌరవం మన గౌరవం" అన్న సూత్రంతో ప్రతి పార్టీ, ప్రతి నాయకుడు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసిపీఏ రాష్ట్ర అధ్యక్షులు బిషప్ తిమోతే, ప్రధాన కార్యదర్శి గోనె సొలొమోను రాజ్, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ మెన్నో జోయెల్, బేనోని రిచర్డ్, జయకుమార్ జచ్చేస్, హేమలత, షాలిని, ప్రమోద్ విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టం పరిహారం చెల్లించాలి



తెలంగాణ పత్రిక/ కొల్చారం

పంట నష్టం అంచనాల్లో మెదక్ జిల్లాలోని కొల్చారం మండల మంజీరా నది పరివాహక గ్రామాల రైతులు ఏం పాపం చేసుకున్నారు. ఈ వానకాలం సీజన్ నుంచి మంజీరా నది ఉగ్రరూపంతో ప్రవహించి ఎనగండ్ల, ఏటిగడ్డ మాందాపూర్, కోనాపూర్, పైతర, తుక్కాపూర్, రంగంపేట, సంగాయిపేట, చిన్నగంపూర్ గ్రామాల శివారులోని వందలాది ఎకరాల వరి పంట నష్టానికి గురైంది. భారీ వర్షాలకు వరదలు రావడంతో పంట పొలాల్లో ఇసుకమేటలు వేశాయి. ఎక్కడికక్కడ పంట కాలువలు తెగి పోయాయి. ఇసుక మేటలు వేయడంతో వందలాది ఎకరాల వరిచేలు వరదల పాలయింది. ఇటీవల మెదక్ జిల్లాలోని మెదక్, హవేలీ గన్ పూర్ మండలాల్లో కేంద్ర బృందాలు పర్యటించి పంట నష్టం వివరాలు సేకరించారు. కానీ కొల్చారం మండలంలో మాత్రం రైతుల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. జిల్లా అధికారులు కూడా పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి భారీ వర్షాలు, వరదలతో కొల్చారం మండలంలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రైతాంగం కోరుతున్నారు.

# కొండగట్టు 33.వ గిరి ప్రదక్షిణ



కొడిమ్యాల సెప్టెంబర్ 7 తెలంగాణ పత్రిక

జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లొ ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం గుట్టచుట్టూ భక్తులు చేసే పుణ్యయాత్ర, ఇది ప్రతి పౌర్ణమి రోజున జరుగుతుంది. హైదరాబాద్‌లోని చిలుకూరి బాలాజీ దేవస్థానం శివాలయం అర్చకులు సురేశ్ ఆత్మారాం మహారాజ్ ఆధ్వర్యంలో ఈ గిరి ప్రదక్షిణ ప్రారంభమైంది.కొండ చుట్టూ భక్తులు రామనామ స్మరణతో నడుస్తారు.హైదరాబాద్‌లోని చిలుకూరి బాలాజీ దేవస్థానం అర్చకులు సురేశ్ ఆత్మారాం మహారాజ్ ఈ గిరి ప్రదక్షిణను నిర్వహిస్తారు.ప్రతి పౌర్ణమి రోజున కొండగట్టులో గిరి ప్రదక్షిణ జరుగుతుంది.జగిత్యాల జిల్లాలో ఉన్న కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం చుట్టూ ఈ గిరి ప్రదక్షిణ చేస్తారు.ఇది ఒక పుణ్యయాత్ర భక్తులు భక్తితో, రామ నామ స్మరణతో ఆలయం చుట్టూ నడుస్తూ స్వామిని ఆరాధిస్తారు.కొండగట్టు ఆలయ చరిత్రలో ముఖ్యమైన కార్యక్రమాలలో ఒకటి. ఈ ప్రదక్షిణలో పాల్గొనే భక్తులు దాదాపు 8. కిలోమీటర్ల దూరం నడుస్తారు.ఇటీవల, ఈ కార్యక్రమంలో దాదాపు 9,000 మంది భక్తులు పాల్గొన్నారు.

# వరిలో దోమపోటు నివారణకు చర్యలు.. ఏ మందు పిచికారి చేయాలి..



కొల్చారం, తెలంగాణ పత్రిక/

పంటల పరిశీలనలో భాగంగా కేవీకే తునికి శాస్త్రవేత్తలు రవి కుమార్, ప్రతాప్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి వరిగుంతం, సంగాయి పేట్ గ్రామాలలో వరి పొలాలను పరిశీలించి దోమ పోటు గుర్తిచడం జరిగింది. దోమ పోటు సోకినా వరి పొలాలు దూరం నుండి చుస్తే ఎర్రగా సుడులు సుడులు గా ఎండిపోటునట్టు ఉంటుంది. ఈ లక్షణాలను గుర్తించిన రైతులు వెంటనే త్రిఫ్లూమెజాపీరి యం 94 ఏం ఎల్ ఎకరా కు, బీపి ఎచ్ ( వరిలో సుడి దోమ నివారణ) అనే మందును పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, ఏఈఓ రోజా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 07, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల పట్టణంలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన స్వామి వారి రథోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ స్వామివారి రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించి ఆశీర్వచనం అందజేశారు.స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రభుత్వ విప్ స్వామివారి వేడుకొన్నారు..

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి కేటీఆర్

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 07, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన స్వామి వారి రథోత్సవంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు మంత్రి కేటీఆర్ ను ఘనంగా సన్మానించి ఆశీర్వచనం అందజేశారు.స్వామి వారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రి కేటీఆర్ స్వామివారి వేడుకొన్నారు..

## ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతిలో చేరికల జోరు



కామారెడ్డి ,అక్టోబర్ 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణా జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత నాయకత్వం లో కామారెడ్డి జిల్లా నుండి కామారెడ్డి నియోజకవర్గం నుండి బి ఎస్పీ పార్టీ నుండి ఎమ్మెల్యే గా పోటీచేసిన అభ్యర్థి సురేష్ గౌడ్ మరియు ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ ఎమ్మెల్యే గా పోటీచేసిన అభ్యర్థి తలారి బాలరాజ్ బీజేపీ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ గురువారం హైదరాబాద్ తెలంగాణా జాగృతి రాష్ట్ర కార్యాలయం లో జాయిన్ కావడం జరిగింది.ఈ కార్యక్రమం లో తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనచారి, కామారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షులు సంపత్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి నరేష్ ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

### ముదిరాజుల ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి ఉత్సవాలు

కామారెడ్డి ,అక్టోబర్ 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాజుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యం లో వాల్మీకి మహర్షి జయంతి మంగళవారంఘనంగా జరుపు కున్నారుజయంతి ఉత్సవాలు పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్. రవిశంకర్ పటేల్. సురేష్ గొండ. రిటైర్డ్ టీచర్. గంగారెడ్డి. సంగారెడ్డి. రామ్ రెడ్డి. ముదిరాజ్ కుల సంఘ నాయకులు. తాటి మారుతి. హనుమంత్. బస్వంత్. బాలు. కంగటే. మారుతి. దొడికింది. రామ్ గొండ. కమ్మరి. నర్సింగ్ మహారాజ్. సాయిలు. సురేష్. ముదిరాజ్ కుల సంఘం మహిళలు గ్రామ చిన్న పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో పంచామృత కుంకుమ పూజ

హుస్నాబాద్ అక్టోబర్ 7 తెలంగాణ పత్రిక



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో కోజాగరి పౌర్ణమి సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నందు శ్రీ అమ్మవారికి కుంకుమ పూజ పంచామృత అభిషేకం చండీ హెూమం మహా నివేదన నీరాజనం మంత్రపుష్పం ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ పురపాలక సంఘ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య దేవాలయ మాజీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ గౌడ్,ఆలయ ఈవో పి కిషన్ రావు,పూదరి చంద్రమౌళి గౌడ్ పూదరి శ్రీనివాస్ మరియు హుస్నాబాద్ గౌడ సంఘం నాయకులు,దేవాలయ అర్చకులు తాటికొండ పరమేశ్వర్ శర్మ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం అర్చకులు తాటికొండ వినయ్ శర్మ మొగిలిపాలెం శివకుమార్ శర్మ నందనం శ్రవణ్ శర్మ మరియు అధర్వణ వేద పారాయణులు కొందూరి శశాంక్ భరద్వాజ్ శర్మ దేవాలయ సిబ్బంది నీల కుమారస్వామి పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి హేయమైన చర్య

-సిజేఐ పై దాడి ప్రజాస్వామ్య మనుగడకే ముప్ప
-మతోన్మాద శక్తుల దుష్టకృత్యాన్ని తిప్పి కొట్టాలి
-డిఎస్పి జిల్లా కన్వీనర్ మైదం రవి
-డిబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్

ఆత్మకూరు అక్టోబరు 07, (తెలంగాణ పత్రిక):



భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచేవిధంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి చేసిన న్యాయవాది రాకేష్ కిషోర్ కి తగిన బుద్ధి చెప్పాలని ధర్మ సమాజ్ పార్టీ(డిఎస్పీ) జిల్లా కన్వీనర్ మైదం రవి మహారాజ్,దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్)జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో డిబీఎఫ్,డిఎస్పీ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మం పేరుతో ఒక మతోన్మాద అడ్వకేట్ రాకేష్ కిషోర్ సుప్రీంకోర్టు ప్రాంగణంలోనే సీజేఐ గవాయ్‌పై పాదరక్ష విసరడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ చర్యను ఖండించారు.ఇది కేవలం వ్యక్తిగత దాడి కాకుండా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పునాదులపై జరిగిన దాడిగా వారు పేర్కొన్నారు. ఈ ఘటన వెనుక హిందూ మతోన్మాద శక్తుల హస్తం స్పష్టంగా కనిపిస్తోందని సంఘ్ పరివార్ ఆశ్రయంతో బీజేపీ వీరిని పెంచిపోషిస్తోందని,సనాతన ధర్మాన్ని తామే కాపాడుతున్నామని చెప్పుకునే వీరు,రాజ్యాంగ విలువలను త్రొక్కేస్తున్నారని ఇది దేశ ప్రజలకు సిగ్గుపడే విషయమన్నారు. సీజేఐ గవాయ్ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్న న్యాయవేత్త అని అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తున్న ఆయనపై మతోన్మాదుల దాడి దళితులు, వెనుకబడిన వర్గాలపై ఉన్న ద్వేషానికి ప్రతీకగా అభివర్ణించారు.దేశ ప్రజాస్వామ్య పునాదులను కాపాడే ప్రతి భారత పౌరుడు దీనిపై స్పందించాలని మైదం రవి,చుంచు నరేష్ పిలుపునిచ్చారు. ఈ ఘటనపై రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి,హెూం మంత్రి తక్షణమే స్పందించాలని వారు అన్నారు. నిందితుడిని ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి కఠిన శిక్ష విధించాలి అని అన్నారు.దేశంలో మను ధర్మాన్ని తిరిగి స్థాపించాలన్న కాషాయ శక్తుల కుట్ర కొనసాగుతోందని,రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు ఐక్యంగా నిలిచి కుట్రలను తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,డిబీఎఫ్ జిల్లా నాయకుడు మోరే ఐలయ్య,నాయకులు సంగే నాగరాజు,తనుగుల ప్రభాకర్,తంగెళ్లపెల్లి మహేందర్,కొమ్ము చిన్ని,జన్నారపు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ పీఠంపై దాడి హేయమైన చర్య

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు

మోతె, అక్టోబర్ 07, తెలంగాణ పత్రిక:



దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బిఆర్ గవాయ్ పైనే ఓ మతోన్మాది షూ విసిరే ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బరితెగించిన మతోన్మాది రాకేష్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే అరెస్టు చేసి దేశ ప్రజలకు ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ శక్తులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం కేసు విచారణ సమయంలో డయాస్ వద్దకు వెళ్లిన న్యాయవాది రాకేష్ కిషోర్ ఒక్కసారిగా తన స్పోర్ట్స్ షూ తీసి, సిజెఐపైకి విసిరి వేయడం రాజ్యాంగ వ్యవస్థకు అవమానకరమన్నారు. భారత చరిత్రలో ఇది చీకటి రోజు అని అన్నారు.సనాతనం పేరుతో జరిగే దాడులను భారత సమాజం సహించదు అన్నారు. ప్రధాన న్యాయమూర్తి పైన దాడి మాత్రమే కాదు, రాజ్యాంగంపై జరిగిన దాడి అన్నారు. సమిష్టిగా భారత సమాజం గవాయ్ కు సంఘీభావంగా, అండగా నిలవాలని కోరారు. ఈ బుద్ధిహీనమైన చర్య ఈ సమాజాన్ని ద్వేషం, మతోన్మాదం ఎలా ముంచెత్తాయో చూపిస్తుందని విమర్శించారు. ఈ చర్య దురదృష్టకరమని, ఈ ఘటనను న్యాయవ్యవస్థపై దాడిగా పేర్కొన్నారు. ఈ ఘటన సాధారణంగా జరిగింది కాదని,స్వతంత్ర న్యాయ వ్యవస్థపై జరిగిన బహిరంగ దాడిగానే పేర్కొన్నారు. దీనిని వికృత మనస్తత్వం కలిగిన వ్యక్తి చేసిన చర్యగా పరిగణించలేమని, సంఘ్ పరివార్ శక్తులు దేశంలో న్యాయ వ్యవస్థ, దాని స్వతంత్రతపై, న్యాయ సమీక్ష శక్తిపై లౌకికవాద భావనపై దుర్మార్గపు దుర్భాషలతో ప్రచారంలో భాగంగా దీనిని చూడాలని అన్నారు. దీనిని సహించలేమని, సమాజంలోని అన్ని వర్గాలు, ముఖ్యంగా న్యాయ సోదరభావం కలిగినవారు తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ఘటనను క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని, నిందితుడి వెనుక ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థపై దాడి జరిగి 24 గంటలు అవుతున్నా ప్రధానమంత్రి. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి నోరు మెదపకపోవడం రాజ్యాంగం పట్ల రాజ్యాంగ వ్యవస్థల పట్ల ఏ పాటి గౌరవం ఉందో ఈ దేశ ప్రజలకు అర్థం అవుతుందని, సనాతన ధర్మం అంటే దాడులు చేయడమా అన్నారు. వందేండ్ల ఆర్ఎస్ఎస్ సంఘపరివార శక్తులు నేర్పుతున్నది ఇదేనా అన్నారు ధర్మ పీఠంపై దురాక్రమణ దాడి జాతి విచ్చిన్నానికి నిదర్శనం అన్నారు. సనాతన ధర్మం పేరుతో మను ధర్మాన్ని ప్రతిష్ఠంచదలుచుకొని ఈ దాడులకు తెగబడుతున్నారన్నారు. అంబేద్కర్ వ్రాసిన రాజ్యంగ ధర్మం కంటే ఈ భారత దేశంలో మరేధర్మం గొప్పది కాదన్నారు. రాజ్యాంగ వ్యవస్థను ఉంచదల్చుకోలేకనే ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారు. షెడ్యూల్ క్యాస్ట్ కు చెందిన మేధావి ఆ వ్యవస్థ మీద కూర్చోవడం బిజెపి జీదించుకోలేకపోతుందన్నారు. భారతదేశాన్ని ఆదునికరించింది. రాజ్యాంగ ధర్మం అన్నసంగతి యాది మరువొద్దు అన్నారు.లౌకిక, ప్రజాస్వామిక, రాజ్యాంగ ధర్మాన్ని కాపాడుకోవాలన్నారు. రాజ్యాంగ వ్యవస్థల పట్ల విలువలు ఉన్నవాల్లు ఒక దగ్గరకు రావాలన్నారు. ఈ చర్యను భారత సమాజం ముక్తకంఠతో ఖండించాలన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి రాజ్యాంగంపైన దాడి జరిగినట్లే

హుస్నాబాద్ అక్టోబర్ 7 తెలంగాణ పత్రిక



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాసంఘాలు మరియు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై మతవాద న్యాయవాది రాకేష్ కిషోర్ తన కాలి బూటుతో చేసిన దాడిపై నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఒక వ్యాజ్యం నడుస్తుండగా నిండు కోర్టులో మానవీయ ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపైకి తన కాలి బూటు విసరడం అనేది భారత రాజ్యాంగానికి తీరని మచ్చ అని ఇది ప్రపంచ దేశాల ముందు భారతదేశానికి తలవంపులు తెచ్చిన సంఘటనగా పేర్కొన్నారు. ఇది మతవాదులు చేసిన దుర్మార్గమైన కుట్ర అని, అణగారిన వర్గానికి సంబంధించిన వ్యక్తి ప్రధాన న్యాయమూర్తి కావడం జీర్ణించుకోలేక చేసిన దాడి దుర్మార్గమైన చర్యగా దీనిని ప్రజలందరూ గమనించాలని మతవాదులను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.ఓయూ జేఏసీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు గంపల శ్రీనివాస్ మాట్లాడుతూభారత దేశ చరిత్రలో నిన్నటి రోజును చీకటి రోజు అని సనాతన ధర్మం అనేది ఊహాజనితమైనదని యువకులు ప్రజలు వాస్తవిక వాదం వైపు నడవాలని చట్టాలను గౌరవించలేని వాడు భారత న్యాయ స్థానంను గౌరవించడని అన్నారు. అటువంటి వారికి కఠినమైన శిక్ష విధించాలని కోరారు. బిసి ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి,కాంగ్రెస్ నాయకులు మార్క అనిల్ గౌడ్, మాట్లాడుతూ భారత న్యాయమూర్తి పై జరిగిన దాడి భారత రాజ్యాంగం పైన జరిగిన దాడిగా పేర్కొన్నారు అదేవిధంగా భారతదేశంలో మతవాదులు బిజెపి ఆర్ఎస్ఎస్ కుట్రపన్ని మత కల్లోలాలు సృష్టించడానికి చేసిన చర్యని ప్రజలందరూ గమనించి మతవాదులను మన దేశం నుండి తరిమికొట్టాలని రాబోయే ఎన్నికలలో బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, పచ్చిమట్ల రాధ, మడప యాదవ రెడ్డి,జక్కుల రమేష్, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, బైకని వెంకటేష్,పత్తిపాక త్రిమూర్తి,బుర్ర రమేష్, గట్టు రాములు, చింతల యాదగిరి,తిరుపతి గౌడ్,బందారం శ్రీనివాస్, బండి కుమార్, గుడాల నాగయ్య, ప్రజాసంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.